# అగ్నిగోళాలు

## (ఫేస్ బుక్ రచనలు)

వేల్పూరి కామేశ్వరరావు

శ్రామిక ప్రచురణ

# అగ్నిగోళాలు

**(ఫేస్ బుక్ రచనలు)**

**వేల్పూరి కామేశ్వరరావు**

**ప్రథమ ముద్రణ**

**సెప్టెంబర్ 2019**

**DTP & Design by:**
S.M. Umar
BHEL, R.C.Puram,
Sangareddy, T.S.
umarism4711@gmail.com

**Printed by:**
Chary Printers
Chandanagar, Hyderabad.


**For Copies:**
V. Kameswera Rao
Editor Railshakti,
H.No. 73, Railvihar,
Lingampally,
Hyderabad 500019
Mobile.9849008986.
Email: velpurik@gmail.com

**మూల్యం. రు. 100/-**

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1 | అంకితం | 5 |
| 2 | ముందు మాట | 7 |
| 3 | ప్రజాస్వామ్యం రాజకీయ పార్టీల కర్తవ్యం | 8 |
| 4 | సంపూర్ణ అక్షరాస్యత మన లక్ష్యం | 11 |
| 5 | స్కూలు కోసం ఆందోళన | 13 |
| 6 | మా అమ్మ కోసం | 15 |
| 7 | స్వాతంత్ర్య దినోత్సవం | 17 |
| 8 | మా పిల్లల్ని ఎండల్లో నిలబెట్టకండి | 18 |
| 9 | రోహిత్ కోసం | 19 |
| 10 | తల్లితో బిడ్డ | 20 |
| 11 | శ్రీశ్రీ బాధపడిన సందర్భం | 22 |
| 12 | ఉగాది శుభాకాంక్షలు చెప్పలేను | 24 |
| 13 | విద్యాహక్కు చట్టం | 25 |
| 14 | దేశం కోసం ప్రేమలత పోరాటం | 26 |
| 15 | కాంగ్రెస్ ఎందుకు ప్రజలకు దూరమవుతోంది | 28 |
| 16 | ఉపాధ్యాయ సంఘాల ధర్నా వారి డిమాండు | 30 |
| 17 | అసంఘటిత రంగాల కార్మికుల కోసం | 31 |
| 18 | ప్రజాస్వామ్యం కోసం భరతమాత తపన | 33 |
| 19 | అపహాస్యం పాలవుతున్న ప్రజాస్వామ్యం | 35 |
| 20 | ప్రజలే పార్లమెంటు పార్లమెంటే ప్రజలు | 36 |
| 21 | మా దుద్దుకూరు స్కూలు | 38 |
| 22 | వల్లభాయి పటేల్ జీవితంలో | 39 |
| 23 | సినీ క్రిమినల్స్ | 41 |
| 24 | భారతరత్న ఇవ్వాలి | 42 |
| 25 | వివేక్‌కు సంతాపం | 45 |
| 26 | రమాబాయి సంస్మరణ | 47 |
| 27 | కాంగ్రెస్ పార్టీని వాడుకొని వదిలేశారు | 48 |
| 28 | మా టీచర్స్‌కు నమస్సులు | 50 |
| 29 | మద్యం బందు కావాలి | 51 |
| 30 | బ్యాంకులకు అప్పులు | 52 |
| 31 | కరెంటు కష్టాలు | 53 |
| 32 | విద్యావైద్యం ప్రభుత్వాలే నిర్వహించాలి | 54 |
| 33 | పోలీసుల బాధ్యత | 55 |
| 34 | ఎందుకీ పాదయాత్రలు | 56 |
| 35 | చెట్లు ఎందుకు బలికావాలి | 57 |

| | | |
|---|---|---|
| 36 | దేశం కోసం సినిమాలు | 58 |
| 37 | ఆలూరి భుజంగరావు గారి మృతికి సంతాపం | 59 |
| 38 | చావద్దు బతకాలి | 61 |
| 39 | ఘర్షణలు | 63 |
| 40 | ఎవరి ఆత్మగౌరవ సమస్య | 64 |
| 41 | ఎ.క్.ఖాన్ గారికి అభినందనలు | 65 |
| 42 | తెలుగువాళ్ళకు విముక్తి | 66 |
| 43 | ఇండియన్ లేబర్ పార్టీ తీర్మానాలు | 67 |
| 44 | పోలీసులు ఉద్యోగులు | 69 |
| 45 | మేధావులు ఐక్యతతో కృషి చేయాలి | 70 |
| 46 | ఆత్మహత్యలు వద్దు | 71 |
| 47 | బహుజనులు బానిసలుగా మారకండి | 72 |
| 48 | మార్పు కోసం తలారులు | 73 |
| 49 | భూమాత ఆవేదన | 75 |
| 50 | 1957లో కేరళ ప్రభుత్వం రద్దు | 76 |
| 51 | 1978 ఆలహాబాద్ హైకోర్టు తీర్పు | 78 |
| 52 | ఐలయ్య గారికి సంఘీభావంగా | 80 |
| 53 | ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడాలి | 83 |
| 54 | చైతన్య మూర్తి | 85 |
| 55 | మానవాభ్యుదయ రచనా శిల్పి వేల్పూరి | 87 |
| 56 | భారం మోయాల్సిందే | 90 |
| 57 | సారా వ్యతిరేక ఉద్యమ కారిణి–దూబగుంట రోశమ్మ | 91 |
| 59 | రిజర్వేషన్లు ఎందుకు | 92 |
| 60 | అమరవీరుల ఆశయాన్ని | 95 |
| 61 | అమరవీరుల స్ఫూర్తితో ముందుకు నడవాలి | 96 |
| 62 | అప్రజాస్వామిక శక్తులను వ్యతిరేకించండి | 97 |
| 63 | ప్రశ్ననే చంపుతున్నప్పుడు ..... | 98 |
| 64 | ఎన్నికల కమీషన్ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి | 99 |
| 65 | ప్రపంచ శ్రామికుల ఆశాజ్యోతి ఫిడెల్ క్యాస్ట్రో | 100 |
| 66 | ప్రముఖ ప్రజాతంత్రవాది బొజ్జాతారకం | 101 |
| 67 | అమలుకు నోచుకోని భారత రాజ్యాంగం | 102 |



# అంకితం

ఈ ప్రపంచంలో సమత

మమత

ప్రగతి

శాంతి

న్యాయం

కావాలని కాంక్షిస్తూ,

కృషి చేస్తూ

అమరులైనవారికి,

కృషి కొనసాగిస్తున్న

శ్రామిక వర్గానికి

నా ఈ అగ్నిగోళాలు

(ఫేస్‌బుక్ రచనలు)

కామేశ్వరరావు

# ముందు మాట

నేను జూన్ 2011 నుండి ఫేస్‌బుక్ లో రాస్తూ ఉన్నాను. రాష్ట్రంలో, దేశంలో, ప్రపంచంలో జరుగుతున్న సంఘటనలపై స్పందిస్తూ రాయడం జరిగింది, జరుగుతూవుంది. నా స్పందనలు, వాక్యాలుగ, కవితలుగా, వివరణాత్మకంగా రాయడం జరిగింది. సహజంగా ఫేస్‌బుక్‌లో స్పందనలు తీవ్రంగానే వుంటాయి. స్వేచ్ఛ వుంటుంది. చెడుమాటలు వాక్యాలు రాకుండాను రాయడం జరిగింది. మన అభిప్రాయాలను ఎవరు ఎడిట్ చేయరు. మన అభిప్రాయాలను మనమే ఎడిట్ చేసుకోవాలి. అవసరమయినపుడు ఎడిట్ చేసుకోవాల్సి వస్తుంది. తప్పులేదు. నేను అవసరం కొద్ది కొన్ని గ్రూపులు చేయడం జరిగింది. అవి గుడ్ పొలిటిషియన్స్, ఎ.పి లెఫ్ట్ వింగ్, ఫోరమ్ ఫర్ లెఫ్ట్ డెమొక్రటిక్ ఫోర్స్, పోరం ఫర్ యాంటి కాన్‌స్టిట్యూషనల్ ఫోర్సెస్, ఇండియన్ లేబర్ పార్టీ, ఫోరమ్ ఫర్ లిటరసీ మూవ్‌మెంట్, మద్యం వ్యతిరేక పోరాట వేదిక, ప్రత్యేక హెూదా సాధన వేదిక, మ్యూజిక్ ఫర్ రివల్యూషన్, కాము రీడింగ్స్, వ్యూస్ అండ్ కామెంట్స్. వీటిలో రాసిన విషయాలను సెలెక్ట్ చేసి ఒకబుక్‌గా తీసుకు రావాలని కోరిక కలిగింది. నా స్పందనలు విషయాలు, ఆనాటి పరిస్థితులనుబట్టి వుంటాయి. తరువాత భిన్నంగా కూడా జరిగి వుండవచ్చు. కాని ఆ అభిప్రాయాలు, ఆయా పరిస్థితులను బట్టి ఆయా సమయాలను బట్టి విషయములపైనే వచ్చినవిగానే చూడాలి.

నేను నా జిజ్ఞాస తరంగాలు పుస్తకంలో చెప్పినట్లు నేను రచయితను కాదు. వ్రాయకపోతే కడుపు మండుతుంది, మెదడు చిట్లుతుందనిపిస్తోంది. అందుకని రాయడం జరుగుతుంది. నా ఫేస్‌బుక్‌లో గ్రూపులలో రాసినవి కూడా అలా వచ్చినవే.

ఇవన్నీ ఫేస్‌బుక్‌లో వున్న మిత్రులు, విమర్శకులు చదివారు. వారు స్పందించారు. వాటిలో కొన్నిటిని సెలక్ట్ చేసి పుస్తకంగా తీసుకువచ్చాను. చదవండి, చదివి అభిప్రాయాలు తెలియచేయండి. ఇవి నా ఫేస్‌బుక్‌లో నా జిజ్ఞాస తరంగాలు. అవే ఈ అగ్నిగోళాలు. ఈ పుస్తక ముద్రణకు డిటిపి వర్క్‌చేసి ప్రింటు చేసిన ఉమర్‌కు కృతజ్ఞతలు.

వేల్పూరి కామేశ్వరరావు,

# ప్రజాస్వామ్యం కోసం రాజకీయ పార్టీల కర్తవ్యం

మనది ప్రజాస్వామ్య దేశమని ప్రకటించుకున్నాం. ఇంకా రాజ్యాంగ పీఠికలో సార్వభౌమ, సమ సమాజ లౌకిక ప్రజాస్వామ్య రిపబ్లిక్ అని ప్రకటించుకున్నాం. అందరికి ఓటు హక్కురాజ్యాంగ నిర్మాతలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వాలు ఎన్నికల ప్రక్రియ ద్వారా ఏర్పడుతున్నాయి. కానీ మన రాజకీయ పార్టీలు ఎన్నికలను, ఎన్నికల సంఘాన్ని, రాజ్యాంగాన్నీ గౌరవిస్తున్నాయా అనే ప్రశ్న, దేశ భక్తులకు ప్రజాతంత్ర వాదులకు వస్తోంది.

ఎన్నికల సంఘం, పోలీసులు, ఎన్నికల్లో చేయవలసిన పని ఉన్నది. కాని, మరి రాజకీయ పార్టీలు ఏమి చేస్తున్నాయి. డబ్బు, బహుమతులు, మందు పంచుతూ, గుండాగిరి చేస్తూ ప్రజాస్వామ్య ప్రక్రియను అపహాస్యం చేస్తున్నాయి. చివరికి రాజకీయాలంటే ఇవే అని అనుకునే స్థాయికి తీసుకు వచ్చాయి. ప్రజలను విజ్ఞానవంతులుగా చేయకుండా ఈ పనులు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాయి. నేషనల్ ఎలక్షన్ వాచ్, అసోసియేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫామ్స్ అనే స్వచ్ఛంద సంస్థల అధ్యయనం మేరకు 31 శాతం ఎం.పీ, ఎమ్మెల్యేలపై పోలీసుల రికార్డుల్లో క్రిమినల్ కేసులు పెండింగ్ ఉన్నాయని తెలుస్తోంది. 4807 మంది ఎంపీలు, ఎమ్మెల్యేలలో 1460 మంది క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్నారని స్వచ్ఛంద సంస్థలు తెలియచేస్తున్నాయి.

ఇలాంటి రాజకీయ నాయకుల కోసమేనా, రాజకీయాల కోసమేనా భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్ ఉరికంబానికి ఎక్కింది. అల్లూరి ఆత్మార్పణ చేసింది. ఇంకా ఎంతోమంది త్యాగం చేసింది. వీళ్ల కోసమేనా బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రాసింది. తలచుకుంటేనే విచారం వస్తుంది.

మాజీ ఎన్నికల కమీషనర్ జె.ఎం.లింగ్డో దేశంలోని రాజకీయ నాయకులు క్యాన్సర్లు అన్నారు. ఈ క్యాన్సర్లను తొలగించి దేశాన్ని కాపాడాలి. మాజీ హైకోర్టు జడ్జి జస్టిస్ చంద్రకుమార్‌గారు ఆవేదనతో

గాంధీ మళ్లీ పుడితే గాడ్సేలతో పని లేదు.

భగత్‌సింగ్ మళ్లీ వస్తే బ్రిటిష్‌వారికి భారం లేదు.

అల్లూరి మళ్లీ జన్మిస్తే ఆంగ్లేయులకు ఆందోళన లేదు.

అవినీతి అక్రమాల అత్యాచారాల

ఇనుప బూట్ల క్రింద నలిగే భరతమాత బాధ చూసి గుండె పగిలి చస్తారు.

లేదా

తుపాకి గుండులై అవినీతిపై దూసుకుపోతారు.

డైనమేట్లై అవినీతి పుట్టను పేల్చివేస్తారు.

మరి బ్రతికి మనం ఏమి చేయలేమా అనే ప్రశ్న వస్తుంది. చేయాల్సిన అవసరం ఎంతయినా వుంది. తిట్టుకుంటూ కూర్చోవడం కాదు చేయాల్సింది చేయాలి. ఇవన్నీ మారాలని ఇండియన్ లేబర్పార్టీ(అంబేద్కర్పూలె) కోరుకుంటుంది. ఆశయం కూడా అదే. అదే విధంగా, లోక్సత్తా, ఆమ్ ఆద్మీ, కమ్యూనిస్టు పార్టీలు, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా, బిఎస్పి కోరుకుంటున్నాయి. తమ శక్తి కొలది కృషి చేస్తున్నాయి.

మన భారత రాజ్యాంగం రాసేటపుడు, బాబా సాహెబ్ అంబేద్కర్, మన రాజ్యాంగ నిర్మాతలు, రాజకీయ ప్రముఖులు నెహ్రూ, సర్దార్ వల్లభాయి పటేల్, రాజగోపాలాచారి, రామమనోహర్ లోహియా మొదలైన వారు రాజకీయ నాయకులు డబ్బు, మందు, బహుమతులు పంచుతారని ఊహించలేదు. ముందు తరం వాళ్లు తమకన్నా ప్రజాస్వామ్యం కోసం, సోషలిజం కోసం, లౌకికతత్వం కోసం, సార్వభౌమత్వం కోసం పని చేస్తారని ఆశించారు. కాని వారి ఆశయాలను తుంగలో తొక్కి, ఓట్లకోసం ఫోటోలకు దండలు వేయడం చేస్తూ ప్రజాస్వామ్యాన్ని మంటగలుపుతున్నారు.

మార్పు కోసం ఒక చట్టం తీసుకురావాలి. ఎన్నికల ప్రక్రియలో రాజకీయ పార్టీలు ముఖ్యపాత్ర వహిస్తాయి. కావున వాళ్లే బాధ్యత తీసుకోవాలి. అదే సరిఅయినది. రాజకీయ పార్టీల అధ్యక్షులను, ప్రధాన కార్యదర్శులను బాధ్యులుగా చేయాలి. దీనికి రాజకీయ పార్టీలను బాధ్యత చేయాలని లేబర్ పార్టీ డిమాండు చేస్తోంది. ఎన్నికల్లో నిలబడే అభ్యర్థులు తాము ఎన్నికల్లో డబ్బులు, మందు, బహుమతులు పంచమని ఎన్నికల్లో ప్రలోభాలకు ఎవరయినా తమ కార్యకర్తలు గురిచేస్తే తనను అరెస్టు చేయవచ్చునని, ఎన్నికల్లో నిలబడనీయకుండా వుండే విధంగా ఆర్డర్స్ ఇవ్వవచ్చుననీ, వ్యక్తిగత డిక్లరేషన్ తీసుకోవాలి. అంతేకాకుండా బి.ఫారం ఇచ్చే పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు కూడా తమ పార్టీ అభ్యర్థులు మరియు ఎవరయినా తమ కార్యకర్తలు చట్ట వ్యతిరేక, రాజ్యాంగ వ్యతిరేక చర్యలు చేయరని, అలా వాళ్లు చేస్తే తమను జైల్లో పెట్టవచ్చునని, పార్టి రిజిస్ట్రేషను రద్దుచేయవచ్చునని డిక్లరేషన్ తీసుకోవాలి. అంటే బిజెపి, అమిత్షా, కాంగ్రెస్ సోనియాగాంధి, టిడిపి చంద్రబాబు నాయుడు లాగ పార్టీ నాయకులను బాధ్యులు చేయాలని లేబర్ పార్టీ డిమాండ్ చేస్తోంది. ఆ విధంగా

ఎన్నికలలో మార్పు తీసుకు వచ్చి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని లేబర్ పార్టీ కోరుతుంది. ఇలాగ చేయాలని కొంతమంది దీనికొరకు కృషి చేయడం జరిగింది ఇంకా జరగాల్సి వుంది. అవసరమయితే ఒక చట్టం, రాజ్యాంగ సవరణ తీసుకురావాలి. ఆ విధంగా చేయడం వలన ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుంది. ఆర్థిక, సామాజిక సమస్యలు అన్ని పరిష్కరించబడతాయి.

ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి. దళిత, సామాజిక, శ్రామిక, బహుజన, ప్రజాతంత్ర, వామపక్ష శక్తులకు రాజ్యాధికారం కావాలి.

సామాజిక ఆర్థిక అసమానతలు తొలగాలి.

సంపూర్ణ అక్షరాస్యత కావాలి. మద్యాన్ని నిషేధించాలి.

బిసిలకు, మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలి. మూత పడిన పరిశ్రమలు వెంటనే తెరవడానికి కృషి చేయాలి. ప్రైవేటు సంస్థలలో ఎస్సీ, ఎస్టీ, బిసి లకు రిజర్వేషన్లు కల్పించాలి.

ఎన్నికలలో రాజకీయపార్టీలు, డబ్బు, మందు, బహుమతులు పంచకూడదు. డబ్బు, మద్యం బహుమతులు పంచే వారు ఎన్నికల నిబంధనావళి ప్రకారం, రాజ్యాంగం ప్రకారం నేరస్తులు. వారిని కఠినంగా శిక్షించాలి. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి. భారత రాజ్యాంగం వర్ధిల్లాలి.

తేది. 06. 11. 2016

Kamu's readings, views and comments

# సంపూర్ణ అక్షరాస్యత మన లక్ష్యం

ఏప్రిల్1, 2010న కేంద్ర ప్రభుత్వం 6-14 ఏళ్ల వయస్సులోని పిల్లలందరికీ ప్రాథమిక విద్యను ప్రాథమిక హక్కుగా గుర్తించిన చట్టం అమలులోకి తెచ్చి దేశాన్ని ఒక ముందడుగు వేయించింది. మన దేశంలో కేరళ రాష్ట్రం తప్ప పూర్తి అక్షరాస్యత సాధించిన రాష్ట్రాలు లేవు. దాదాపు 30 ఏళ్లు వామపక్ష పరిపాలనలో ఉన్న పశ్చిమ బెంగాల్ కూడా పూర్తి అక్షరాస్యత సాధించలేదు. దీనికి ఆ రాష్ట్ర వామపక్ష మేధావులు ఏమి కారణాలు చెబుతారో తెలియదు. అసలు అంబేద్కర్ అలోచనలను, సామాజిక విప్లవకారుల ఆలోచనలను, ఆచరణను వామపక్ష పార్టీలు పరిగణనలోనికి తీసుకోకపోవడమే 30 సంవత్సరాలు పాలించిన వామపక్ష ప్రభుత్వం కూడా పూర్తి అక్షరాస్యత సాధించలేకపోవడానికి ముఖ్య కారణం. ప్రభుత్వ గణాంకాల ప్రకారం 34 శాతం మంది ప్రజలు ఇంగా నిరక్షరాస్యులుగానే ఉన్నారు. నిజానికి ఇంకా ఎక్కువ శాతం మందే ఉంటారు. ఈ చట్టం ప్రకారం 1 లక్షా 71 కోట్లు ఖర్చు పెట్టాల్సి ఉంటుందని కేంద్రం ప్రకటించింది. తక్షణమే 40 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయాలని నిర్ణయించింది. ఈ విద్యాహక్కు చట్టం ప్రకారం 6 ఏళ్ల నుంచి 14 ఏళ్ల మధ్య పిల్లలందరిని సమీప స్కూళ్ల లోనే చేర్పించి విద్యాబోధన చేయవలసిన బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుంది. ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం సీట్లను పేద విద్యార్థులకు కేటాయించి విధిగా ఉచితంగా చదువు చెప్పవలసి ఉంటుంది. అందుకై ఖర్చు ప్రభుత్వ పాఠశాలలో ఒక్కొక్క విద్యార్థికయ్యే ఖర్చు ప్రాతిపదికగా లెక్కకట్టి ప్రభుత్వం అయా ప్రైవేటు పాఠశాలలకు చెల్లిస్తోంది. ఈ విధంగా 25 శాతం పిల్లలకు ప్రభుత్వం చెల్లిస్తుందని నిర్దేశించడం ఒక కొత్త రకమైన దోపిడీకి తలుపులు తెరిచినట్లే. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 1948 డిసెంబర్ 10న మానవ హక్కుల తీర్మానం చేయడం జరిగింది. అందులో ప్రధానంగా ప్రతి వారికి చదువుకునే హక్కు పిన్న వయస్సులో ఉచిత విద్య నిర్బంధంగా నేర్పించాలి. ఈ స్ఫూర్తితో భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం లో 39వ ఆర్టికల్‌లోపొందుపరచారు. ఆ అర్టికల్ ప్రకారం పిల్లల ఆరోగ్యాన్ని సంరక్షించాలి. పిల్లలు అభివృద్ధి పొందే విధంగా సదుపాయాలు, అవకాశాలు కల్పించాలి. ఈ నాటికి రాజ్యాంగ స్ఫూర్తి కొనసాగింపుగా విద్యాహక్కు చట్టాన్ని ఏప్రిల్ 1, 2010న కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. దీనిని అందరూ ఆహ్వానించాలి. పూర్తి అక్షరాస్యతకు అందరూ నడుం బిగించి దేశ ప్రజలకు ప్రశ్నించే ధైర్యం అందించాలి. 120 సంవత్సరాల క్రితమే మహాత్మా జ్యోతిరావు పూలే, వారి సతీమణి సావిత్రీ బాయి పూలే దళితులు కూడా చదువుకోవాలని, ఎన్నో కష్టాలకు ఓర్చి పాఠశాలలు నెలకొల్పి విద్య చెప్పారు. విద్య విప్లవానికి అవసరం. ఈ దేశంలో 75 శాతం మంది ప్రజలు కొన్ని శతాబ్దాలు

విద్యకు దూరంగా ఉంచబడ్డారు. అనేక పోరాటాల ఫలితంగా కొంత అక్షరాస్యత సాధించడం జరిగింది. పూర్తి అక్షరాస్యత సాధించలేకపోవడానికి కారణం ఈ దేశంలో కొనసాగుతున్న మనువాద సాంప్రదాయాలు. అందుకే చిన్నారుల చేతుల్లో పలకలు, ఆట వస్తువులు ఉండాల్సిన వయస్సులో రెంచిలు, సైకిల్ పంపులు, అగ్గిపుల్లల మందులు, కొబ్బరి పీచులు, రాళ్లు, సుత్తులు, చేతి కర్రలు, బర్రెలు, గొర్రెలు మొదలగు వాటితో వారు అవమానాలతో జీవితాలు గడుపుతున్నారు. ఎక్కువ శాతం మంది పిల్లలు శూద్రులు, దళితులు, మైనారిటీ పిల్లలే ఉన్నారు. ఇలా పిల్లలు పని చేస్తూ తల్లిదండ్రులకు సాయం చేస్తుంటారు. గ్రామాల్లో అగ్రకుల భూస్వాములు, పెత్తందార్ల పీడనకు అవమానాలకు గురవుతుంటారు. పట్నాలలో హోటల్ యజమానులు, ఇతర పరిశ్రమల యజమానుల చేతుల్లో దోపిడీకి, అవమానాలకు గురవుతుంటారు. చదువు కోలేకపోతున్నామని బాధపడుతుంటారు. విచారించాల్సిన విషయం ఈ దేశ మంత్రులు, రాష్ట్రమంత్రులు, పార్లమెంట్ అసెంబ్లీ సభ్యుల గ్రామాల్లో, పట్టణాలైతే వారి వార్డుల్లో కూడా పూర్తి అక్షరాస్యత లేదు. ఒక్క కేరళ మినహా అన్ని రాష్ట్రాల్లో ఈ పరిస్థితి ఉంది. ముందుగా ప్రజాప్రతినిధులు వారు పుట్టిన ప్రాంతాల్లో, గ్రామాల్లో పూర్తి అక్షరాస్యత సాధించి ఆదర్శవంతమైన గ్రామాలు, ప్రాంతాలుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉంది. అందుకు ఈ విద్యాహక్కు చట్టం నిధులు కూడా కేటాయించింది.

ఓట్లకు డబ్బులిచ్చి, మందుపోయించి, ప్రజలను ప్రలోభ పెట్టే ప్రతినిధులు ఈ కర్తవ్యాన్ని భుజాన వేసుకోగలరా? సాంఘిక విప్లవానికి నాంది పలకగలరా అనే అనుమానం సమత, మమత, ప్రగతి కోరుకునే శక్తులకు రాక మానదు. ఆ శక్తులే విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయడానికి కంకణం కట్టుకుని ఈ దేశం పూర్తి అక్షరాస్యత దేశంగా మార్చడానికి కృషి చేయాల్సి ఉంది. 18.08.2015 అలహాబాద్ హైకోర్టు తీర్పు ప్రకారం ఎంపీ, ఎమ్మెల్యేలు, న్యాయమూర్తుల, ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలందరూ ప్రభుత్వ స్కూళ్ళలోనే చదువుకోవాలి. ఇదొక చారిత్రాత్మకమైన తీర్పు. మన తెలుగు రాష్ట్రాల్లో కూడా అలహాబాద్ హైకోర్టు తీర్పు స్ఫూర్తితో ఎంపీ, ఎమ్మెల్యే ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకునేటట్టు చట్టం చేయాలి. సంపూర్ణ అక్షరాస్యతను సాధించాలి. కార్పొరేట్ స్కూల్స్ విద్యలో జరుగుతున్న దోపిడీని అరికట్టాలి. ఉపాధ్యాయ సంఘాలు, విదార్థి సంఘాలు ఈ ప్రభుత్వాలపై పోరాడి విజయం సాధించాలి.

తేది. 12.12.2016

Kamu's readings, views and comments

# స్కూల్ కోసం ఆందోళన

80వ దశకం లో రైల్వే వాగెన్ వర్క్‌షాపు గుంటుపల్లి, విజయవాడ రైల్వే స్కూల్ లో సీటు దొరకాలంటే ఎంతో కష్ట పడాల్సి వచ్చేది. పిల్లలకు సీట్లు లేకపోవడం వలన వర్క్ షాపులో సెక్షన్లు పెంపు కొరకు ఒక కార్మిక ఉద్యమం జరిగింది.

రైల్వే హై స్కూల్ లో సీటు రావాలంటే ఎంతో కష్ట పడాల్సి వచ్చేది. తల్లి దండ్రుల మీద ఎంతో వత్తిడి ఉండేది. ఉదాహరణకు 5 సంవత్సరాలు పిల్లల చేత పరీక్షలు రాయించడానికి 6+3-5=? ఇలాంటి లెక్కలు చేయించాల్సి వచ్చేది. రైల్వే శాఖామంత్రి, ఉప రాష్ట్రపతి ఎవరు. ఇలాంటి ప్రశ్నలు ప్రవేశ పరీక్షల లో ఉండేవి. ఎందుకంటే అక్కడ ఉన్న సీట్లు తక్కువ. ఆ రోజులలో కొత్త గా వర్క్ షాపులో కార్మికులను వందల మందిని తీసుకోవడం జరిగింది. అది వర్క్ షాపు అభివృద్ధిలో భాగంగా జరిగింది. పిల్లలకు తగిన విధంగా స్కూల్ లో సీట్లు లేకపోవడం, స్కూల్ 10 కిలోమీటర్లు వెళ్ళాల్సిన పరిస్థితి. భయం. అందువలన స్కూల్ లో సెక్షన్ల పెంపు కొరకు ఒక ఉద్యమం జరిగింది.

కార్మికులు ఉద్యమం చేయాల్సిన పరిస్థితి. అపుడు కార్మికులు ఆనాటి రైల్వే శాఖామంత్రి మాధవరావు సింధియా గారికి పోస్ట్ కార్డ్ కాంపైన్ చేయడం జరిగింది. తల్లులు తండ్రులు వర్క్ షాపులో ఊరేగింపులు చేయడం జరిగింది.

నేను విజయవాడ ఏలూరు రోడ్ లో ఉన్న ఎపిటిఎఫ్ ఉపాధ్యాయ ఆఫీసులో ఉన్న ప్రింటింగ్ ప్రెస్ వారి సహాయంతో కార్డ్స్ ప్రింట్ చేసి తీసుకు వచ్చి కార్మికులకు అందేటట్లు చేయడం జరిగింది. సంతకాలు పెట్టించి రోజుకు వంద పోస్ట్ కార్డులు పోస్ట్ చేయడం జరిగింది. ఆ ఉద్యమం జరుగుతున్న క్రమం లో అధికారులతో మాట్లాడే క్రమంలో నేను సస్పెన్షన్ కు గురి అవడం జరిగింది. ఒక వారం రోజులు సస్పెన్షన్ లో ఉండాల్సి వచ్చింది.

ఈ ఉద్యమంలో నాతొ పాటు కామ్రేడ్లు సుభాని, వీరాస్వామి, శరత్ బాబు, సాయిబాబా, ఆవులయ్య, మల్లెశ్వరయ్య, నాగేంద్ర రెడ్డి, కోటి రెడ్డి, బాలకృష్ణ రెడ్డి, సుధాకరుడు, వీరారెడ్డి, తదితరులు కీలక భూమిక పోషించారు. క్రియాశీలకంగా పని చేసారు. SCREU,SCRWU,SCRMU, SCRES, AIRMSA, AIRSC&ST EA, AIREC ఆ ఉద్యమానికి సహకరించాయి. ఆ ఉద్యమం జరుగుతున్న క్రమంలో అధికారులు ఆనాటి విజయవాడ ఎం.పి వడ్డే శోభనాద్రీశ్వర రావు గారి సహకారం తీసుకుంటూ కార్మిక ఉద్యమాన్ని ఉ దాహరిస్తూ చేసిన ఫలితంగా కేంద్రీయ విద్యాలయం 1987 లో ఏర్పాటు చేయడం

జరిగింది. మొదట్లో ఒక బిల్డింగ్ లో జాక్ అండ్ జిల్ స్కూల్ , కేంద్రీయ విద్యాలయ ఉండేవి. తరువాత  బిల్డింగ్ కట్టుకోవడం జరిగింది.

నా జీవితం లో నేను చేసిన ఈ కృషిని మరచి పోలేను. ఎంతో మంది కార్మికులు, ఉద్యోగులు, మాకు సహకారం ప్రోత్సాహం అందించారు. గొప్ప ఆనందం.

మా పాప సృజన రైల్వే స్కూల్ లోను, మా బాబు రాహుల్ ఈ కేంద్రీయ విద్యాలయం లో చదువుకున్నారు. ఎంతో మంది రైల్వే కార్మికుల , ఉద్యోగుల, అధికారుల పిల్లలు చదువు కున్నారు. చదువు కుంటున్నారు. ఎంతో మంది డాక్టర్లు, ఇంజనీర్లు గా అనేక రంగాలలో పనిచేస్తూ సేవ చేస్తున్నారు.

ఇది కార్మిక ఉద్యమ ఫలితంగా ఏర్పడిందని చెప్పడం మా బాధ్యతగా మీ ముందు పెట్టడం జరిగింది. కార్మిక పోరాటాలను మరువ కూడదు. చెప్పాలి.

కామేశ్వరరావు

ఎడిటర్ రైల్ శక్తి

3.9.2017

# మా అమ్మ కోసం

ఈ రోజు అమ్మ చనిపోయిన రోజు.

1955 సంవత్సరం లో(తెలుగు సంవత్సరం ప్రకారం) ఈ రోజు మా అమ్మ చనిపోయిన రోజు.

నేను ఎపుడు వ్యక్తిగత విషయాలు నా బ్లాగ్‌లో కాని, పేస్ బుక్ లో కాని రాయను..

కాని ఎందుకో అమ్మ గురించి తలచుకుంటూ వ్రాయ లేకుండా పోతున్నాను.

నాకు మా అమ్మ ఫోటో కూడా లేదు. నాకు అపుడు రెండున్నర సంవత్సరాలు

మా అమ్మ టిబి తో చనిపొయింది. ఆ రోజుల్లో మందులు లేవు.

చీరాల బేర్ హాస్పిటల్ లో వైద్యం చేయించారు మా నాన్న. ప్రయత్నం చేసారు.

మా అమ్మది పావులూరు. అక్కడ ఆంజనేయస్వామి దేవాలయం ఉంది. అది పెద్ద దేవాలయం. ఆ దేవాలయం చుట్టు ప్రదక్షిణలు చేసేది అని చెప్తారు మా చుట్టాలు . అలాగే మా ఊ రు దుద్దుకూరు. అక్కడ బ్రహ్మం గారి గుడి ఉంది. దాని చుట్టు ప్రదక్షనలు చేసేది అని చెప్తారు మా చుట్టాలు..

మన పిల్లలు ఎమన్నా బాధ పడితే ఎంత బాధ పడతాము. నేను మా పిల్లలు బాధ పడితే ఏంతో బాధ పదతాను. సహజం .

మా అమ్మ చనిపోయేటప్పుడు వీడు (అంటే నేను) ఏమవుతాడు అని ఎంత బాధ పడి ఉంటుంది. తన మెదడు నరాలు చిట్లి పోయి ఉంటాయి అని పిస్తుంది. తను ఆంజనేయస్వామి భక్తురాలు. బ్రహ్మం గారి భక్తురాలు. తను చనిపోతానని తెల్సి నాకోసం ప్రార్ధిస్తూ చని పోవడంజరుగుతుంది(మా అమ్మ ముస్లింగా పుట్టిఉంటే అల్లాని ప్రార్ధించేది. క్రిస్టియన్ గా పుట్టిఉంటే జీసస్ని ప్రార్ధించేది. బుద్ధిష్టు ఉంటే బుద్ధుడిని ప్రార్ధించేది. అలా ... )

ఎవరన్న నన్ను కామేశ్వరరావు అంటే ఊరుకొనేది కాదంట. తను నాకు పెట్టిన పేరుతో జ్యోతి కామేశ్వర రావు అని పిలవాల్సిందే అని అనేది అని, మా చుట్టాలు చెబుతారు.

అప్పటి మా అమ్మ పరిస్థితి ఊహిస్తుంటే నాకు ఏడుపు వస్తుంది. మౌనం అయి పోతున్నాను.

నాకు మా అమ్మ పాదాలకు నమస్కారం చేయాలని, మా అమ్మవొడిలో పడుకోవాలని ఉంటుంది. అది అసాధ్యం బహుశా నేను చనిపోయిన తర్వాత సాధ్య మవుతుందా? తెలియదు.

నాకు అని పిస్తుంది. నేను కష్టాలు పడ్డాను. సమస్యలు ఎదుర్కొన్నాను. బహుశ మా అమ్మ తను చని పోయిన, నా చుట్టూ ఎల్లప్పుడు ఉంటూ కాపాడుతుందని అనిపిస్తోంది. లేకపోతె నేను ఏమిటి , ఇన్ని పనులు చేయడమేంటి. నాకే ఆశ్చర్యం వేస్తుంది. నేను ఎదుర్కొన్న సమస్యలకు చుట్టాలు, స్నేహితులు, కామ్రేడ్స్ ఎంతోమంది సహకారం ఇచ్చారు. మా అమ్మ కూడ ఎపుడు నా చుట్టూ ఉండి ఉంటుంది.

మా చుట్టాలు మా పాప సృజన, మా అమ్మలాగ ఉంటుంది అంటారు. బహుశా మా అమ్మ నా భార్య కడుపులోకి వచ్చిందేమో అనిపిస్తుంది. ఆ విధంగా నాకు ఆనందాన్ని ఇచ్చి ఉంటుంది. చెప్పానుగా మా అమ్మ ఎల్లప్పుడు నాచుట్టు ఉండి కాపాడుతూ ఉంటుందని. లేకపోతె నేనేమిటి ఇన్ని పనులు చేయడమేంటి. చేయగలగడమేమిటి.

మా అమ్మకు కాళ్ళకు నమస్కారం చేయాలని ఎపుడూ ఉంటుంది. ఇదొక చిన్న కోరిక. నా కది తీరదు. తీరదు. తీరదు. అందరి తల్లులకు నా నమస్సులు.

మా అమ్మను స్మరించుకుంటూ.. .... కళ్ళల్లో నీళ్ళు తిరుగుతున్నాయి.

నాకు నమ్మకం లేకపోయిన, ఈ రోజు మా అమ్మ నమ్మి నిరంతరం ప్రార్ధించే ఆంజనేయ స్వామికి, బ్రహ్మం గారికి టెంకాయలు కొట్టి మా అమ్మను స్మరించుకోవడం జరిగింది.

మా అమ్మకు నమస్సులు...

చూడలేని మా అమ్మ పాదాలకు నమస్సులు...

సెప్టెంబరు 19, 2015

Kamu's readings, views and comments

# స్వాతంత్ర దినోత్సవం కోసం

మనం ఈనాడు స్వాతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నాము. మన స్వాతంత్రం ఎంతోమంది త్యాగ ఫలితం. భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ ఉరి కంబాలను ముద్దుపెట్టుకున్నారు. అల్లూరి సీతారామరాజు తుపాకీ గుండ్లకు బలి అయినారు. ఇంకా ఎంతో మంది ప్రాణత్యాగాలు పోరాటంలో చేసారు. జైల్లో మగ్గారు. లాటీ దెబ్బలు తిన్నారు. మన స్వతంత్ర పోరాటంలో గాంధీ, నెహ్రు, సర్దార్ వల్లభాయి పటేల్, లాల్ బహదూర్ శాస్త్రి, టంగుటూరి ప్రకాశం పంతులు, ఎంతోమంది జైలు జీవితం గడిపారు. వారి అందరి కృషి ఫలితమే స్వతంత్రం. మరి వారి పోరాటాల ఫలితంగా వచ్చిన స్వతంత్ర భారతావనిలో ఏమి జరుగుతుంది. వ్యవసాయిక రంగంలో, పారిశ్రామిక రంగంలో, విద్య, వైజ్ఞానిక, అనేక రంగాలలో కొంత అభివృద్ధి జరిగింది. కాని జరగాల్సినదంతా జరిగిందా అంటే జరగలేదు అని చెప్పాల్సిందే. అవినీతి, రాజకీయాలలో అవినీతి నిరుద్యోగం, ఇంకా నిరక్షరాస్యత, మతోన్మాదం దేశాన్ని పట్టి పీడిస్తున్నాయి. మన ప్రధమ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రు అవినీతి పరులను ఎలక్ట్రిక్ స్తంభాలకు కట్టి ఉరి వేయాలన్నారు. కాని మనం ఆ స్థాయికి ఎదిగామా అని ప్రశ్నించు కోవాలి. ఇంకా బానిసత్వాన్ని, సమర్ధించే నాయకులు వారి వంది మాగధులు ఉన్నారు. అలాంటి వారు స్వాతంత్రం కోసం తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టిన వాళ్ళకు మనం ఏమి నివాళి అర్పిస్తారు. దండలు వేసి, జనగణమన పాడేసి, జండా అవిష్కరించేసి అయిపోయింది అంటున్నారు. ఈనాటి కొంతమంది నాయకులకు మన స్వతంత్ర జెండాను ఆవిష్కరించే అర్హత కూడ లేదు. అయినా మన దేశంలో, సమత కోసం, మమత కోసం, ప్రగతికోసం కృషి చేస్తూ ఉన్నారు. ఆ కృషిలో ప్రాణాలను సైతం త్యాగం చేస్తున్నారు. వారికి మన నివాళి. స్వాతంత్ర సంగ్రామంలో ప్రాణాలు కోల్పోయిన వారికి, ఇంక సమత కోసం, మమత కోసం, ప్రగతికోసం కృషి చేస్తూ ప్రాణాలు కోల్పోయిన వారికి జోహార్లు చెబుతూ, వారి బాటలో నడవడమే మన కర్తవ్యం.

-----

# మా పిల్లల్ని ఎండల్లో నిలబెట్టకండి

ఎండలు తీవ్రంగా ఉన్నాయి.

మా పిల్లలను ఎండలలో నిలబెట్టి చంపవద్దు.

చనిపోయిన తరవాత ఒక లక్ష , కోటి రూపాయలో ప్రకటించక్కరలేదు.

మీకు ఏమి పని లేకపోతె మీ మంత్రుల పిల్లలను, ఎం.ఎల్.ఎల, ఎం.పి. లను మీ పార్టీ నాయకుల పిల్లలను ఎండల్లో నిలబట్టి చేసుకోండి, చంపుకోండి, చనిపోయిన తరవాత 100 కోట్లు ప్రకటించుకొని ఇచ్చుకోండి.

మా పిల్లలను చంపకండి. మా పిల్లలను బెగ్గర్స్‌గా మార్చకండి.

మా పిల్లలు, మేధావులుగా, టీచర్లుగా, లెక్చరర్లుగా, ఇంజనీర్లుగా, డాక్టర్లుగా, సోషల్ వర్కర్లుగా, హెల్త్ వర్కర్లుగా, విప్లవకారులు కావాలి.

బెగ్గర్స్ కాకూడదు.

**దేశభక్తులు, ప్రజాతంత్ర వాదులు  మా పిల్లలను ఎండలో నిలబెట్టే వైఖరిని ఖండించండి.**

అసలు నవనిర్మాణ దీక్ష ఎందుకు. విడిపోవడం బాధాకరంగానే ఉంది. విడిపోవడం అయిపోయింది.

విచారంగా ఉంది. విడిపోవడంలో ఆనందం లేదు. కాని చంద్రబాబు నాయుడు టి.డి.పి వాళ్ళలాగా చెప్పడం లేదు కాని, కొంత విచారంగా ఉంది.

ఇంకా జూన్ 2 కాకుండా, పొట్టి శ్రీరాములు గారి ఆమరణ నిరాహారదీక్షలో చని పోయిన తర్వాత 1.10.1953 ఆంధ్ర రాష్ట్రం కర్నూల్ రాజధానిగా ఏర్పాటు జరిగింది. అక్టోబర్ 1, ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సంవంగా చేసుకొని జరుపుకుంటే బాగుంటుంది.

వర్కర్స్ పొలిటికల్ వింగ్.

Workers Party-For Change May 24,2015

---

# రోహిత్ కోసం

రోహిత్ నిన్ను ఈ దేశం,

ఈ దుర్మార్గపు పార్లమెంటు,

చంపి, కాల్చివేసినా

నీవు కాలిపోయిన బూడిదవుకావు.

ఇపుడు నీవు ఈ మట్టిలోకలిసి.

అణువులుగా మారిన

అణుబాంబువు.

అమానుష మనువాదానికి

భగవద్గీత, రామాయణ, మహా భారత

ఆరాధకులకు

నీ రేణువులు, అణువులు,

అణుబాంబులు.

నీ అణువులు

అణుబాంబులుగా మారి,

మానవత్వానికి సమాధి కడుతున్న వారిని,

శవాలుగా మార్చి

నూతన మానవత్వపు శిశువు ఆవిర్భావానికి

పురుడు పోస్తాయీ

నూతన శిశు జన్మానికి

పురిటినొప్పులు తప్పవుకదా.

జోహార్ రోహిత్

Kamu's readings, views and comments, January 23, Hyderabad

# తల్లితో బిడ్డ

ఒక ఫోటో చూసిన తర్వాత నాకు వచ్చిన స్పందన. చదవండి.

చంటి బిడ్డను కట్టుకొని ఇటుకలు మోస్తున్న తల్లిని చూసి

అమ్మా జాగ్రత్త!

అలాగే బిడ్డా!

ఎందుకమ్మా ఇంత పనిచేస్తున్నావు.

తప్పదు బిడ్డ. మీ అయ్య, చంద్రబాబునాయుడు, కెసిఆర్ అమ్ముతున్న మద్యం షాపులకు తాగడానికి వెళ్ళాడుబిడ్డ.

చంద్రబాబునాయుడు, కెసిఆర్ , వాళ్ళేమి ముఖ్య మంత్రులమ్మా. మద్యం అమ్ముకొనేవాళ్ళు. అయ్యకు కూడా బుద్ధి వుండాలి కదా.. మద్యం షాపును తగుల పెట్టవద్దా?. బీహార్ చూడమ్మా అక్కడ మద్యం అమ్మరు. ఏమయ్యారమ్మ ఉద్యమ కారులు?

అయ్యను వదిలేయమ్మ. అయ్య వద్దు అమ్మ. నిన్ను ఇంత కష్టపెడుతున్నడు.

అమ్మ ఈ ముఖ్యమంత్రులకు, మంత్రులకు, ఎం.పి. లకు, ఎం.ఎల్.ఎ. లకు మద్యం అమ్ముకోవాడానికే జీతాలు. నీ కేమిటమ్మ ఇంత కష్టం.

ఏమి చేద్దాం బిడ్డ తప్పదు.

నాకు ఏడుపొస్తుందమ్మ.

ఎందుకమ్మా పి.ఎం.కు, సి.ఎం.లకు, ఎం.పి.లకు, ఎం.ఎల్.ఎ. లకు జీతాలు దండగ. వాళ్ళు వుంటే ఎంత పోతే ఎంతా. నన్నుకట్టుకొని ఇంత పని చేస్తున్నావు.

ఏందీ బిడ్డ పెద్ద మాటలు చెబుతున్నావు. నిద్ర పో.

ఎలా వస్తుందమ్మా నిద్ర. జోల పాట ఏది. నిన్ను చూస్తుంటే నిద్రఎలా వస్తుందమ్మా. ఏడుపు వస్తుందమ్మా.

ఇది మారాలి అమ్మ.

నేను చంద్రబాబు నాయుడు మీద, కెసిఆర్ మీద మోడీ మీద పోటి చేస్తాను అమ్మ.

ఓరీ ఏందిరో మాట్లాడుతున్నావు. నీకు అసలు ఓటే లేదురా. పెద్ద ఆయిన తర్వాత చూద్దువు గానిలే.

అయితే వాళ్ళ మీద నీవే పోటి చేయమ్మా.

పోరా ఏమిటిరా చెబుతున్నావు.

ముందు ఇటుకలు క్రింద పెట్టి నాకు ముద్దు పెట్టు. చాలు. తర్వాత వాళ్ళమీద పోటి చేద్దాం..

మనమే మార్చాలి అమ్మ. వెధవలు మార్చరమ్మ.

సరేలేరా, ఈ ఇటుకలు మేస్త్రీకి ఇచ్చి ముద్దు పెడతాను.

సరే పద. అమ్మ.

Workers Party - For Change, May 16 at 9.19 pm.



# శ్రీశ్రీ బాధపడిన సందర్భం

"కవిత్వానికి బాధే పర్యాయ పదం" అన్నారు మహా కవి శ్రీశ్రీ.

" కష్టజీవికి అటు ఇటూ ఉండే వాడే కవి" అని స్పష్టంగా చెప్పారు శ్రీశ్రీ.

మానవ సమాజం పై ఎంతో గౌరవం.

వారి సామజిక స్పృహ ఆకాశం అంత ఎత్తు. కాశీపతి గారి పుస్తకం చదివిన దగ్గరనుంచి రాయాలని ఉంది. ఈ రోజు రాస్తున్నాను.

ఈ విషయాన్ని, కాశీపతి గారి మధ్యతరగతి మందహాసం అనే పుస్తకంలో చదివాను. నాకెందుకో పుస్తకం పేరు బాగాలేదు. కానీ చదవాల్సిన పుస్తకం.

1980 లో నిర్మాత దర్శకులు యు. విశ్వేశ్వర రావు తాను తీయబోతున్న సినిమాకు పాట రాయాలని ఆ రోజు హైదరబాద్ లో ఉన్న శ్రీ. శ్రీ గారి వద్దకు వచ్చి కోరారు. శ్రీ శ్రీ గారు ఆ రోజు అన్నపూర్ణ హెూటల్ లో కాశీపతి గారితో ఉన్నారు. షూటింగ్ వలన పాట ఆ రోజు పూర్తి కావాలని చెప్పారు. రాత్రి 8 గంటలకు చెప్పారు.

అందరికి తెలుసు శ్రీ శ్రీ తాగుతారని. తాగి పాటలు రాస్తారని.

శ్రీ శ్రీ గారు రాసారు. పల్లవి ఏమని రాసారు చూడండి.

కులం లేదు.. మతం లేదు.
దరిద్రానికి...
నరం లేదు. జవం లేదు
సమాజానికి. –అనేది పల్లవి.

విశ్వేశ్వరరావు గారు చెప్పినట్లు రాత్రి మూడు గంటలకు ఇచ్చారు. విశ్వేశ్వరరావు గారు ఫ్లైట్ టైంకి అందించారు. విశ్వేశ్వర రావు గారు విమానాశ్రయానికి వెళ్లిపోయారు.

శ్రీ శ్రీ గారు అలసి నిద్ర పోయారు. కాని అకస్మాత్తుగా శ్రీ శ్రీ గారు లేచి తప్పని పరిస్తితులలో, నిద్ర పోతున్న కాశిపతి గారిని లేపి అర్జెంటుగా ఎయిర్‌పోర్ట్‌కు వెళ్ళాలని లేపారు. పాటలో తప్పు జరిగి పోయింది. అని బాధతో లేపారు.

ఏర్ పోర్ట్ లో ఫ్లైట్ టేకాఫ్ కు రెడీగా ఉంది. శ్రీ శ్రీ గారు, విశ్వేశ్వరరావు గారిని ఎయిర్ లైన్స్ కార్యాలయం వద్ద కలవాలని ప్రకటన చేయించారు.

నేను ఇక్కడ పుస్తకం లోని విషయాలు మొత్తం రాయలేను. ముఖ్యమయిన పేజీ స్కాన్ చేసాను.

శ్రీ శ్రీ గారిని ఎన్నో మాటలు. విశ్వేశ్వరరావు గారు అన్నారు. అవన్నీ నేను రాయలేను.

కానీ శ్రీ శ్రీ గారి బాధ తను రాసిన

నరం లేదు. జవం లేదు

సమాజానికి. –దానిపైన తన అభ్యంతరం.

దానికి వివరణ ఏమన్నారంటే. – మనం సమాజానికి నరమూ లేదు జవమూ లేదంటున్నాము. ఇది చాల అభ్యంతరకరం. ..... సమాజం లోని లోపాలను సమస్యలను, సంక్షోభాలను మరే పరిస్థితులనైనా ఆ సమాజమే పరిష్కరిస్తుంది. అదే సామాజిక చైతన్యం. ...... ఆ సామజిక చైతన్యాన్ని మనం ప్రశ్నిస్తున్నాము. సమాజపు ఉనికినే సందేహిస్తున్నాము. ఇది హిమాలయం అంత తప్పు. అని వివరించారు.

శ్రీ శ్రీ గారి అభిప్రాయంతో ఏకీభవించిన విశ్వేశ్వర రావు గారు. రాసిన ఆ పాటను చించి వేసారు.

చూడండి. శ్రీ శ్రీ గారు తాగినా పాట రాసారు, ఇచ్చారు. నిద్ర పోయారు కొంచెంసేపు. కాని నిద్ర పోకుండా మేల్కొని జరిగిన తప్పు తెలుసు కొని, దానిని చించి వేయడానికి ఆయన పడ్డ తపన, వేదన. అందరికి ఉండాలి. విశ్వేశ్వర రావు గారు ఎమన్నా భరాయించి, తను రాసిన పాటను చింపేటట్లు చేయడం మామూలు విషయం కాదు. సమాజాన్ని, గౌరవించే వాళ్ళే చేయగలరు.

రచయితలు శ్రీ శ్రీని గౌరవించడం తో సరిపోదు. సమాజం కోసం, సామాజిక మార్పుకోసం వారు పడిన తపన, కృషిని మనం పొందాలి. ఆ విధంగా కృషి చేయడమే శ్రీ. శ్రీ కి మనమిచ్చే నివాళి.

ఇది రాయాలనే ఈ పుస్తకం చదివిన నాటినుంచి అనుకుంటున్నాను.నా మెదడు ప్రతి రోజు నన్ను తిడుతుంది. ఎక్కువయిన నా బరువు దించు కోవడానికి చేసిన ప్రయత్నమే ఇది. మీకు తెలియడానికి ఆ పుస్తకం లోని పేజీ నీ స్కాన్ చేసి పెట్టాను.(అది మొత్తం 6 పేజీలు).

చదవండి. శ్రీ శ్రీ గారికి సమాజం పట్ల ఎంత గౌరవం.

Kamu's readings, views and comments, November 17, 2014.

# ఉగాది శుభాకాంక్షలు చెప్పలేను

నేను శుభాకాంక్షలు చెప్పలేను. క్షమించండి
ఏమిటో ఉగాది వస్తుంది. అందరు కవితలు రాసారు.
నాకు రాయాలని ఉండదు.
ప్రయత్నిస్తుంటే
నాముందుకు ఆత్మహత్య ఘోషలు.
హంతకుల హత్యలు.
అరాచక వాదుల, అవినీతిపరుల హత్యలు దురాగతాలు.
మార్పు కోసం ప్రయత్నిస్తున్న
కామ్రేడ్స్, దేశభక్తుల, ప్రజాతంత్ర వాదుల మరణాలు
నిజాయతిపరుల మరణాలు
నిరాశతో ఆత్మహత్యలు
రోహిత్ వేముల మరణం
నాముందుకు వచ్చి మాగురించి ఏమిటి అని
నా తలకాయ మీద కొడుతున్నాయి.
ప్రజాస్వామ్యాన్ని హత్య చేస్తున్న హంతకులు.
మన ప్రియమయిన రాజ్యంగాన్నీ తగల బెడుతున్న దుర్మార్గులు,
కళ్ళముందు కనిపిస్తుంటే
ఏమి శుభాకాంక్షలు తెలిపేది.
అంత హిపోక్రసీ నావల్ల కావడం లేదు.
ఏమి చెప్పమంటారు.
శుభాకాంక్షలు.
బహుశా నా శవం కూడా చెప్పలేదేమో. శుభాకాంక్షలు.
ఏమో ఎదురు చూడండి
నా శవం చెబుతుందేమో.
నాకు తెలియదు నా శవం ఏమి చేస్తుందో.
నా శవం కూడా శుభాకాంక్షలు
చెప్పనంటుంది..

Kamu’s readings, views and comments,8 April

# విద్యా హక్కు చట్టం

కేంద్ర ప్రభుత్వం RTE చట్టం అనే ఒక ఉన్నతమయిన చట్టం తీసుకువచ్చింది. ఆరు సంవత్సారాలు గడచి పోయాయి. ఏప్రియల్ 1, 2010 న తేబడిన విద్యా హక్కు చట్టం పిల్లలకు చదువు ఒక హక్కుగా చేస్తూ తీసుకువచ్చింది.

కాని మన తెలుగురాష్ట్రాలలో అమలుకు ఒక్క అడుగుకూడ వేయలేదు. ఢిల్లీ ఈచట్టం అమలులో అన్నిరాష్ట్రాలకంటే ముందు వుందని తెలుస్తుంది. కేరళ పూర్తి అక్ష్యరాస్యత సాధించగలిగింది.

నేను 2016 లోగా మన దేశం పూర్తి అక్షరాస్యత సాధిస్తుందని 2010 లో ఆశించాను. అలాగే రాసాను. నన్ను నేను ఏమనుకోవాలి. ఇపుడు నా కనిపిస్తోంది నేను ఒక పిచ్చి భ్రమలోఉన్నానని.

ఫ్యూడల్ ప్రభువులు వారి బానిసలు అధికారంలోను, ప్రతిపక్షంలోను, ఉద్యమాలను కూడా నాయకత్వంలో వుంటే సాద్యమవుతుందా.

రాష్ట్ర పతి, పూర్వ రాష్ట్రపతులు, ప్రధానమంత్రి, పూర్వ ప్రధానమంత్రులు , ముఖ్యమంత్రులు, మంత్రులు, ఎం.పి.ల, ఎం.ఎల్.ఎ.ల గ్రామాలే విద్యావంతం కాలేదు.

పార్లమెంటు, ఆసెంబ్లీలు సిగ్గుపడాలి. వాళ్ళకు సిగ్గులేదు. కోట్లు తగలవేస్తున్నారు. ముఖ్యమంత్రుల, మంత్రుల, ఎం.పి, ఎం.ఎల్.ఏ ల అస్తులు పెరుగుతాయి ఇది వాళ్ళు సాధించిన ప్రగతి. పూర్తి అక్ష్యరాస్యత వారి లక్ష్యం కాదు.

ఎందుకంటే తాము చేసే తప్పులను ప్రశ్నిస్తారు. అందుకు చదువు చెప్పరు

అగ్ర కులస్తులే చదువుకోవాలి. వాళ్ళు వాళ్ళ బానిసలు అధికార పక్షం, ప్రతిపక్షం, ఉద్యమాల నాయకత్వం అగ్రకులస్తులే. అందుకే ఆంధ్రప్రదేశ్ లోను, తెలంగాణలోను RTE అసలు అమలుకు నోచుకోలేదు.

RTE అమలుకు ఒక ప్రత్యేక మంత్రిత్వశాఖను, రెండు రాష్ట్రాలలో ఏర్పాటుచేయాలనీ, కేంద్రంలో కూడా ఏర్పాటుచేయాలనీ వర్కర్స్ పార్టీ డిమాండ్ చేస్తుంది.

దేశ భక్తులు, ప్రజాతంత్రవాదులు, విద్యావేత్తలు, మీలోని ఫ్యూడల్ భావాలను, అహంకార ధోరణులను వదలిపెట్టి, పాతిపెట్టి, విద్యాహక్కుచట్టం అమలుకు ఉ ద్యమించాల్సింది గా వర్కర్స్ పార్టీ విజ్ఞప్తి చేస్తుంది.
ఏదో ఎత్తుగడగానో, వ్యూహాత్మకంగానో కాకుండా నిజాయతీగా చేయవలసినదిగా విజ్ఞప్తి. చేస్తారని ఆశిస్తూ. అమలు కాలేదని విచారంతో
వర్కర్స్ పార్టీ

Workers Party-For Change April 1

# దేశం కోసం ప్రేమలత పోరాటం

ఇది అసలు పోరాటం.

ప్రేమలత పోరాటం నిజమయిన పోరాటం.

అందరూ ఇలా చేయాలి.

రైల్వేసిబ్బంది (నేను టి.సిగా వున్నా ఆ పనిచేయాల్సిందే) టికెట్ తీసుకోలేదని 260 రూపాయలు ఫైన్ వేసారు. నేను కట్టను మాల్యాను తీసుకురండి ఆయనపై చర్యతీసుకోండి. కడతాను అని చెప్పింది. అరెస్ట్ చేసినా కట్టలేదు. కోర్టు 7 రోజులు జైలు శిక్షవేసింది. అయిన జైలుకు వెళ్ళింది.

దేశభక్తులు , ప్రజాతంత్ర వాదులు, ప్రజాస్వామిక వాదులు, కార్మికులు అభినందనలు తెలియ చేయాలి. ఈ పోరాటం అవసరం. ప్రజలు ఇలా చేసి ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలి.

ఇలాంటి పోరాటాలు చేయాలి.

తప్పులు చేసినవారిని జైలుకు పంపాలి.

తప్పులు చేసిన బడాబాబులను ముందు శిక్షించాలి. అపుడే మమ్మల్ని శిక్షించాలి అని కోర్టులలో నినదించాలి. ఈ రాజకీయ నాయకులు మారరు చేయాల్సిన పనులు చేయరు.. దుర్మార్గులు రాబందులు. దేశాన్నీ పీక్కుతింటున్నా దుర్మార్గులకు రక్షణ కల్పించే నేరగాళ్ళు. వీళ్ళకు శిక్షలు పడాలి.

నన్ను అరెస్టు చేస్తే

ఓటుకు నోటు కేసులో ఉన్న చంద్రబాబు నాయుడును జైల్లో పెట్టాలని , తండ్రి ముఖ్యమంత్రి పదవి అడ్డు పెట్టుకొని సంపాదన పరుడు జగన్ మోహన్ రెడ్డిని జైల్లో పెట్టాలని, నల్ల డబ్బు తీసుకు వస్తానని ప్రజలను మోసం చేసిన మోడిని జైల్లో పెట్టాలని, ఎన్నికల కమిషన్ రూల్సును, ఎన్నికల నిబంధనలు పాటించకుండా డబ్బు మందు బహుమతులు పంచి, రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడిన ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులను, ఎం.పి.లను, ఎం.ఎల్.ఎ. లను అరెస్టు చేసి జైల్లో పెడితే, బ్యాంకు అప్పులు ఎగగొట్టిన వాళ్ళను జైల్లో తోస్తే, అపుడే ఫైన్ కడతానని చెబుతాను.

అలా చేసి దేశాన్ని రక్షించు కోవాలి.

ప్రేమలతకు నమస్సులు. వారు చేసిన పోరాటానికి దేశభక్తులు, ప్రజాతంత్ర వాదులు, ప్రజస్వామిక వాదులు, కార్మికులు, ప్రజలు అభినందనలు తెలియ చేయాలి. ఈ పోరాటం అవసరం. ప్రజలు ఇలా చేసి ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలి.

విప్లవం వర్ధిల్లాలి.

అవినీతిపరులు నశించాలి. దేశాన్ని రక్షించాలి.

ప్రచురించిన నవ తెలంగాణా కు అభినందనలు. కృతజ్ఞతలు .

–వర్కర్స్ పార్టీ.

దీనిని ఇంగ్లిష్ , హిందీలోకి ఇంకా అన్ని బాషలలోకి ట్రాన్స్‌లేట్ చేస్తే చాలా బాగుంటుంది. చేయగలరని ఆశిస్తున్నాను. ఇదే దేశంకోసం చేసే నిజమయిన పోరాటం.

ప్రేమలత కావాలనే దేశంకోసం పోరాటంచేసారు. కట్టగలరు. కావాలనే జైలుకు వెళ్ళారు.

అవినీతి పై అసమర్దుల రాజకీయ వ్యవస్థ పై జరిపిన మరో స్వాతంత్ర్య పోరాటం.

Workers Parry - For Change March 24

---

# కాంగ్రెస్ ఎందుకు ప్రజలకు దూరం అవుతోంది

కాంగ్రెస్ ఎందుకు ప్రజలకు దూరమవుతోంది. అనే ప్రశ్న నిజాయతీగా కాంగ్రెస్ వేసు కోవాలి.

మొదటగా నేను కాంగ్రెస్ వాదిని కాదు. నేను డబ్బు మందు బహుమతులు పంచే పార్టీలకు నాయకులుగా చెలామణి అయ్యేవాళ్ళకు వ్యతిరేకం.

కాని కాంగ్రెస్‌కు చరిత్ర ఉంది. నెహ్రూ, అంబేద్కర్ విధానాల వలన నాలాంటి పేద వాళ్ళు చదువుకోగాలిగారు. అనేక రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో డబ్బు, మందు, బహుమతులు పంచదు. నిజాయితీగానే పోటీ చేస్తుంది మన తెలుగు రాష్ట్రాల దౌర్భాగ్యం. దీనిని మార్చాలి.

సరే అసలువిషయానికి వద్దాం.

శంకరమ్మ గారు శ్రీకాంతాచారి తల్లి.

శ్రీకాంతాచారి బలిదానం తెలంగాణా ఉద్యమానికి ఒక ఆయువుగా మారింది. తెలంగాణా సాధన ఉద్యమానికి ఆయువు అయింది. (నేనుపూర్తిగా ఆత్మహత్యలకు వ్యతిరేకం). అయినా జరిగినాయి. చరిత్రలో భాగమైనాయి.

శంకరమ్మ గారిని టిఆర్‌ఎస్ పార్టీ, కెసిఆర్, ఎం.ఎల్.ఎ గా హుజూర్‌నగర్ లో నిలబెట్టడం జరిగింది. అదివ్యూహమా, ఏమయినా కానీ. వారు ఆపని చేసారు.

కాని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కేంద్ర నాయకులు రాహుల్ గాంధి, సోనియా గాంధి. శంకరమ్మగారిని గెలిపించండి. అని ఒక ప్రకటన ఇస్తే ఎంతో బాగుండేది.

ఉత్తమ కుమార్ రెడ్డి శ్రీమతి ఎం.ఎల్.ఎ. ఉత్తమకుమార్ రెడ్డి పార్టీ అభివృద్ధికి కృషి చేయవచ్చు కదా. అంతగా కోరిక ఉంటే ఉత్తమ కుమార్ రెడ్డి కెసిఆర్ మీద పోటీ చేయాల్సింది. ఆమ్ ఆద్మీపార్టీ నాయకులు కేజ్రివాల్ ఆ పని చేస్తారు. ఆ విధంగా చేయడం వలన తమపార్టీ స్టాండ్ బలంగా చెప్పడానికి ఎన్నికలను వాడుకోవడం జరుగుతుంది.

ఉత్తమకుమార్ రెడ్డి, శంకరమ్మ గారి మీద పోటి చేయడం కాంగ్రెస్ పార్టీ చేసిన పెద్ద తప్పు. నాకు ఒక అనుమానం ఉంది. కాని రుజువులు చూపలేను కావున నా అనుమానాన్ని రాయలేక పోతున్నాను.

కాంగ్రెస్ పార్టీ ఈ తప్పు చేయకుండా శంకరమ్మ గారి గెలుపుకు సహకరించి ఉంటే కాంగ్రెస్ పార్టీకి ఎంతో బాగుండేది.

కాంగ్రెస్ పార్టీ కేంద్రకమిటీ నాయకులు, రాహుల్ గాంది, సోనియాగాంధీ, దిగ్విజయసింగ్ తప్పు చేసారు. ఉత్తమకుమార్ రెడ్డికి వార్నింగ్ ఇవ్వలేకపోయారు. తెలుగు రాష్ట్రాలలో ఎవరు ఎపుడు ఏ పార్టీలోఉంటారో తెలియదు. ఇదొక దౌర్భాగ్యం. అందరు సిగ్గుపడాలి. చివరికి ఒకప్పటి కాంగ్రెస్పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డి. శ్రీనివాస్, కేశవరావు వెళ్లిపోయారు. రేపు ఉత్తమకుమార్ రెడ్డి ఉంటారని ఏమి గ్యారంటీ.

ఏమయినా కాంగ్రెస్ పార్టీ తప్పుచేసింది.

దాని ఫలితమే కాంగ్రెస్ ఓడిపోతూ వుంది.

దీనికి పరిష్కారం ప్రజలలో స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో కాంగ్రెస్ నిజాయతీగా పనిచేయడమే.

చేయలేకపొతే మహాత్మాగాంధి చెప్పినట్లు కాంగ్రెస్ పార్టీని రద్దుచేసుకోవడమే సరిఅయినది. ప్రజలు దెబ్బలుతింటూ పాఠాలు నేర్చుకుంటారు.

Kameswara Rao Velpuri Added 3 new Photos. February 18

---

# ఉపాధ్యాయ సంఘాల ధర్నా

విద్యా రంగం పూర్తిగా ప్రైవేటుపరం అవుతుంది. దాని గురించి ఈ ఉపాధ్యాయ సంఘాలు వాటిని సమర్ధిస్తున్న కమ్యూనిష్టు పార్టీలు ఏమి మాట్లాడరు. ఎందుకంటే వాళ్ళ పిల్లలే ప్రైవేట్ స్కూల్స్ లో చదువుకుంటారు. ప్రభుత్వ స్కూల్స్ మూసివేసిన పర్వాలేదు. వీళ్ళకు మటుకు ప్రమోషన్లు , ఇంక్రిమెంట్లు, ఎపుడుబడితే అపుడు వచ్చినా ఆడగ కూడదు. కార్మిక సంఘాలను ఈ స్తితికి దిగజార్చారు.

మా డిమాండ్లు

1. మంత్రుల, ఎం.పి, ఎం.ఎల్.ఎ.ల పిల్లలు, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయ పిల్లలు, ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు ప్రభుత్వ స్కూల్స్, కాలేజిలలో చదువుకోవాలి.

2 . అలా చేయకపోతే వాళ్ళను పదవులనుండి తొలగించాలి.

3. విద్యా హక్కు చట్టాన్నీ ఆమలుచేయని స్కూల్స్ ను ప్రభుత్వం స్వాధీనంచేసుకోవాలి.

4 అలహాబాద్ హైకోర్టు తీర్పు స్ఫూర్తితో అన్ని రాష్ట్రాలు పనిచేయాలి.

వర్కర్స్ పార్టీ

Workers Party- For Change. January 29, Hyderabad

---

# అసంఘటిత రంగాల కార్మికుల కోసం

కేంద్ర ప్రభుత్వం 2008 సంవత్సరంలో అసంఘటిత రంగ కార్మికుల సామాజిక భద్రత –2008 ఒక ఉన్నతమయిన మానవీయ చట్టాన్నీ తీసుకు రావడం జరిగింది. ఈ చట్టం ప్రకారం ప్రతి రాష్ట్రం అసంఘటిత రంగ కార్మికుల సాంఘిక భద్రత బోర్డ్ ను (State social security board for un organised workers) ఏర్పాటుచేసి, సంక్షేమ పధకాలను రూపొందించుకొని అమలు చేయాల్సి ఉంది. ఆ సంక్షేమ పధకాలు ప్రావిడెంట్ ఫండు ఏర్పాటు, గాయపడిన కార్మికులకు సహాయం, గృహవసతి, కార్మికుల పిల్లలకు విద్య, కార్మికులకు నైపుణ్యం పెంపు, దహన సంస్కారాలకు సహాయం, వృద్ధులకు ఆశ్రమాలు, ఏర్పాటు చేయాలి.

ఈ చట్టం ప్రకారం, కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పధకాలు రూపొందిచాలి, ఆరోగ్య మరియు గర్భవతుల కోసం సంక్షేమం, వృద్ధాప్యంలో రక్షణ, ఇంకా ఏమయినా కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పధకాలు రూపొందించ వచ్చు.

అలాగే రాష్ట్ర ప్రభుత్వాలు అసంఘటిత రంగ కార్మికుల కోసం, 1) ప్రావిడెంట్ ఫండ్ , 2) పని లో జరిగిన ప్రమాదాలకు సహాయం, 3) ఇంటి వసతి, 4) పిల్లల విద్య కొరకు స్కీములు, 5) కార్మికులకు పని లో ప్రమాణాలు పెంచుకోడానికి శిక్షణ, 6) అంత్యక్రియలకు సహాయం, 7) వృద్దాశ్రమాల నిర్వహణ.

కేంద్ర ప్రభుత్వం, 36 మంది తో కేంద్ర కార్మిక శాఖ మంత్రి అధ్యక్షతతో కార్మిక శాఖ ముఖ్య కార్య దర్శి మెంబర్ సెక్రటరీగా అసంఘటిత కార్మికుల సాంఘిక భద్రత బోర్డు ను ఒక నేషనల్ బోర్డు ఏర్పాటు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి అధ్యక్షతతో  కార్మిక శాఖ ముఖ్య కార్య దర్శి మెంబర్ సెక్రటరీ గా 30 మంది తో ప్రతిరాష్ట్ర ప్రభుత్వం అసంఘటిత కార్మికుల సాంఘిక భద్రత బోర్డు ను ఏర్పాటు చేయాలి. ఈ బోర్డులు అసంఘటిత కార్మికుల సంక్షేమాలని చూడాలి..

ఇంకా రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సహాయక కేంద్రాలు ఏర్పాటు చేయాలి. కార్మికుల కోసం ఇవి అన్ని జిల్లాల పంచాయతీ లలో ఏర్పాటు చేసి కార్మికులకు సహాయ పడాలి. సంఘటిత రంగంలో కాకుండా 14 సంవత్సరాల దాటి పని చేసే ప్రతి ఒక్కరు అసంఘటిత రంగ కార్మికుడే. వ్యక్తిగత ఉద్యోగాలు చేసేవారు, కూలి పని చేసే వారు. వర్క్ మెన్స్ కాంపెన్సేషన్ ఆక్ట్ 1923, పారిశ్రామిక వివాదాల చట్టం 1947, ఇ.ఎస్.ఐ చట్టం, 1948 ప్రావిడెంట్ ఫండ్ చట్టం 1952 మాతృత్వ సహాయక చట్టం

1962, గ్రాట్యుటి చట్టం 1972, చట్టాల పరిధి లోనికి రానివారు అందరు అసంఘటిత రంగ కార్మికులే.

అసంఘటిత రంగ కార్మికులు రిజిస్టర్ చేసు కోవాలి. వారికి ఒక నంబరుతో ఒక కార్డ్ ఇస్తారు.. రిజిస్ట్రేషన్ చాల సులభం. తను చేస్తున్న పనితో ఒక వ్యక్తిగత ప్రకటన ఇవ్వాలి. రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి ఒక్కరు ఈ చట్ట పరిధి లో ఉన్న సంక్షేమ ఫలాల కు అర్హులు..

నాలుగు సంవత్సరాల తర్వాత 2012 లో ఈ చట్ట ప్రకారం ప్రభుత్వం ఒక బోర్డ్ ను ఏర్పాటు చేయడం జరిగింది. కాని అమలు కోసం తీవ్రంగా కృషి జరగలేదు. ముఖ్యం గా పేద కార్మికులకు ఉపయోగపడే ఇంత ఉన్నతమయిన చట్టాన్ని ఆ స్ఫూర్తి తో అమలు చేయక పోవడం విచారకరం. రెండు రాష్ట్రాలుగా ఏర్పడిన తర్వాత తిరిగి రెండు బోర్డులను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.

కాని ఇంత ఉపయోగ పడే చట్టానికి ప్రచారం లేదు. ఈ చట్టం క్రింద ఏర్పాటు చేయాల్సిన బోర్డులు కూడా ఏర్పాటు చేయలేక పోయాయి. ఇదొక విచారకర విషయం. చట్టాలు చేస్తారు. అమలుకు నోచు కోవు. అమలు కోసం ప్రభుత్వాలు అధికార యంత్రాంగం కృషి చేయాలి..

Kamu’s readings, views and comments. December 28,2014.

---

# ప్రజాస్వామ్యం కోసం భరతమాత తపన

దేశ భక్తులారా, ప్రజాతంత్రవాదులారా, విప్లవ యోధులార, నిజమయిన కమ్యునిస్టులారా, నిజమయిన అంబేద్కరిష్టులారా, చైతన్య కార్మికులారా, చైతన్య మహిళలారా, చైతన్య విద్యార్థి, యువకులారా, ప్రజల కోసం రాస్తున్న రచయితలారా, ప్రజల కోసం పాడుతున్న కళాకారులారా,

మీ తల్లిని భారత మాతను, రక్షించండని వేడుకొంటున్నాను.

నన్ను కొన్ని పార్టీలు మినహా, చాల పార్టీలు, వాటి నాయకులు, వాటి అధ్యక్షులు, అందరు నాకు డబ్బు మందు, బహుమతులు ఇచ్చి రేప్ చేస్తున్నారు. (ప్రజా కవి చెరబండరాజు తన వందే మాతరంలో దుండగుల పక్క మీద కులుకుతున్న శీలం నీది. – సంపన్నుల చేతిలో మైమరచి నిద్రిస్తున్న యవ్వనం నీది అంటారు)

కాని నేను అంటాను నన్ను చాల పార్టీలు వాటి నాయకులు,వాటి అధ్యక్షులు, అందరు నాకు డబ్బు, మందు, బహుమతులు ఇచ్చి రేప్ చేస్తున్నారు.

ఎలక్షన్ కమిషన్, డబ్బు, మందు, బహుమతులు ఇచ్చి రేప్ చేస్తున్న పార్టీ అధ్యక్షులను, పోటి చేస్తున్న అభ్యర్థులను, నాయకులుగా చెలామణి అవుతున్న వాళ్ళను ఏమి చేయ లేక పోతుంది.

నన్ను ఈ దుర్మార్గుల రేపిస్టుల నుండి కాపాడండి. నేను మీ అమ్మను. వేడుకొంటున్నాను.

నేను మీ అమ్మను. వేడుకొంటున్నాను.

భగత్ సింగ్, రాజగురు సుఖ దేవ్, నా కోసం ఉరి కంబానికి ఎక్కారు. వీళ్ళ చేత నేను రేప్ చేయించు కోడానికా.

బాబా సాహెబ్ అంబేద్కర్ ఎందుకయ్యా నీ ఆరోగ్యం లెక్క చేయకుండా ఒక గొప్ప రాజ్యాంగాన్ని రాసి ఇచ్చావు. వీళ్ళను ఏమి చేయాలి. నన్ను రేప్ చేస్తున్నారు.

మహాత్మా గాంధి ఎందుకయ్యా స్వతంత్రం కోసం పోరాడింది. నన్ను రేప్ చేస్తున్న వారి కోసమా.. నిన్నే చంపేసారు. అపుడు నాకు ఏడుపు ఆగలేదు. ఎందుకయ్యా నాకీ స్వాతంత్రం. వీళ్ళ చేత రేప్ చేయించు కోడానికా?

నేతాజీ, స్వాతంత్ర సమర యోధులార, ఎందుకు మీరు జైళ్లకు వెళ్ళింది. ప్రాణ త్యాగం చేసిందీ. ఈ దుర్మార్గుల కోసమా. వీళ్ళ చేత రేప్ చేయించుకోడానికా

మరల మీరే ఈ ప్రజల్లోకి వచ్చి నన్ను ఈ రేపిస్టుల నుండి కాపాడి నాకు మంచి జీవితాన్ని, స్వేచ్ఛ, సమానత్వం, మమత, ప్రగతి, శాంతిని, ఇవ్వవలసిందిగా వేడుకొంటున్నాను.

సమత, మమత, ప్రగతి, శాంతి కావాలి. రావాలి. వర్ధిల్లాలి.

విప్లవం వర్ధిల్లాలి.

ఇంక్విలాబ్–జిందాబాద్.

Kamu’s readings, views and comments added 2 new photos. December 27, 2014.

```
```

# అపహాస్యం పాలవుతున్న ప్రజాస్వామ్యం

ప్రజలకు డబ్బు మందు బహుమతులు ఓట్లకోసం పంచి, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న బి. జె.పి., టి.డి.పి, వై. ఎస్.ఆర్. సి. పి, టి.ఆర్.ఎస్. కాంగ్రెస్, మరి ఇతర అనేక పార్టీల వైఖరికి వ్యతిరేకంగా పోరాడకపోతే వారు కమ్యూనిస్ట్‌లు కాదు. అంబేద్కరిస్టులు కాదు. దుర్మార్గులు. ప్రజాస్వామ్యాన్ని హత్య చేస్తున్న వారితో కలసి పోయి దోపిడీకి వంత పాడే వాళ్ళే. వారు కమ్యూనిస్ట్‌లు కాదు. అంబేద్కరిస్టులు కాదు.

మన దేశం లో ప్రజా స్వామ్యాన్ని పూర్తిగా అన్ని పార్టీలు నాశనం చేస్తున్నాయి. కమ్యూనిస్టు పార్టీలు ఏమైనా నిలబెట్టగలవని ప్రజలకు ఆశ.

ప్రజలకు డబ్బు,మందు, బహుమతులు ఓట్లకోసం పంచి, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న బి. జె.పి., టి.డి.పి, వై. ఎస్.ఆర్ సి. పి, టి. ఆర్. ఎస్. కాంగ్రెస్స్, మరి ఇతర అనేక పార్టీల వైఖరికి వ్యతిరేకంగా పోరాడక పోవడం నేరం.

ప్రజా స్వామ్యాన్ని, దేశాన్ని, ప్రజలకు డబ్బు, మందు, బహుమతులు ఓట్ల కోసం పంచి, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న వారి నుండి కాపాడటానికి దేశభక్తులు, నిజమయిన కమ్యూనిస్ట్‌లు, అంబేద్కరిస్టులు, ప్రజాస్వామ్యవాదులు, నిజమయిన జర్నలిస్టులు, మేధావులు కృషి చేయాలి. ప్రజలకు డబ్బు,మందు, బహుమతులు ఓట్లకోసం పంచి, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న బి. జె.పి., టి.డి.పి, వై. ఎస్.ఆర్ సి. పి, టి. ఆర్. ఎస్. కాంగ్రెస్స్, మరి ఇతర అనేక పార్టీల వైఖరికి వ్యతిరేకంగా పోరాడాక పోవడం నేరం.

నేరస్తులే రాజ్యమేలుతుంటే చూస్తున్న ప్రతి ఒక్కరు నేరస్తుడే.

ప్రజా స్వామ్యా న్ని, దేశాన్ని, ప్రజలకు డబ్బు మందు బహుమతులు ఓట్లకోసం పంచి, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న నేరస్తుల నుండి కా పాడ టానికి దేశభక్తులు, నిజమయిన కమ్యూనిస్ట్ లు, అంబేద్కరిస్టులు ప్రజాస్వామ్యవాదులు, నిజమయిన జర్నలిస్టులు. మేధావులు కృషి చేయాలి.

Kamu's readings, views and comments added 3 new photos. December 27, 2014.

---

# ప్రజలే పార్లమెంటు, పార్లమెంటే ప్రజలు

ఈ నాడు చాల మంది బి.జే.పి. నాయకులు వారితోటి కలసి ఉన్న పార్టీల నాయకులు, వారిని సమర్ధిస్తున్న నాయకులు 60 సంవత్సరాల పరిపాలన వలన ఏర్పడిన అవినీతి, అవకతవకలు, మార్చడానికి చాలా కాలం పడుతుంది అంటున్నారు.

అసలు అర్ధం కాని విషయం బి.జే.పి నాయకులు ఇతర పార్టీల నాయకులు లోక్ సభలో, రాజ్యసభ లో ఉండి అవినీతి పై, ప్రజా సమస్యల పై మాట్లాడి ఉంటారు. ప్రశ్నించే ఉంటారు. చర్చించే ఉంటారు.

అక్కడ కాకపోతే ఆందోళనలు చేయవచ్చు. ధర్నాలు చేయవచ్చు. ఊరేగింపులు చేయవచ్చు. నిరాహార దీక్షలు చేయవచ్చు. సంపూర్ణ విప్లవం చేయవచ్చు (లోక్ నాయక్ జయ ప్రకాష్ నారాయణ్ నిర్వహించిన విధంగా). కమ్యూనిస్ట్ పార్టీలు చేస్తున్న విధంగా ఆందోళనలు చేయవచ్చు. విప్లవపార్టీలు చేస్తున్నట్లు ప్రజా ఆందోళనలు చేయవచ్చు.

కాని 60 సవత్సరాల పరిపాలన వలన ఏర్పడిన అవినీతి, అవకతవకలు, చాలా కాలం పడుతుందని అనడం సరి అయినది కాదు. ప్రజలను, ప్రజా ఉద్యమాలను అవమానించినట్లే.

అధికారం లేకుండా కూడా పాలకుల చేత ప్రజలకోసం పని చేయించిన ఘనత ప్రజా ఉద్యమాలకు ఉంది.

బి.జే.పి పార్టీ నాయకులకు వారిని సమర్ధిస్తున్న వారికి తెలియక పోతే వారి అవగాహన రాహిత్యం. ఈ దేశంలో అధికారంలో లేకపోయినా కమ్యూనిస్టు పార్టీలు, ప్రజా ఉద్యమాలు, సాయుధ పోరాటాలు ప్రజల కోసం ప్రజా సమస్యలపై కృషి చేసాయి, చేస్తున్నాయి.

అంతే కాదు కాంగ్రెస్ పార్టీ కూడా మంచి పనులు చేసింది. చేయాల్సిన పనులు చాల ఉన్నాయి. అవినీతికి అడ్డుకట్ట వేయలేక పోయింది. నూతన ఆర్ధిక విధానాలు అవినీతికి ద్వారాలు తెరిచినాయి. వాటికి అడ్డుకట్ట వేయడానికి మార్గాలు చూపించడం లో విఫలమయింది.

బి. జె. పి పార్టీ నాయకులు వారి మద్దతు దారులు 67 సంవత్సరాల పరి పాలన వలన ఏర్పడిన అవినీతి, అవకతవకలు, చాలా కాలం పడుతుందని అనడం సరి అయినది కాదు. మరి ఈ నాయకులు 67 సంవత్సరాల నుండి బతికే ఉన్నారు. ప్రజా సమస్యలపై, అందోళనలు చేయవచ్చు. పోరాటాలు చేయవచ్చు. అధికారం లేక

పోతే ఏమి చేయలేము అని అర్థంలో మాట్లాడడం, ఈ దేశంలో జరిగిన ప్రజా ఉద్యమాలను, జరుగుతున్న ప్రజాఉద్యమాలను అవమానించినట్లే.

ప్రజలకు ఈ రాజ్యాంగంపై, ప్రజా స్వామ్యంపై, ప్రజా ఉద్యమాలపై తప్పుడు ఆలోచనలు కలిగించ కూడదు.

ప్రజలకు స్విస్ బ్యాంకులలో దాచి పెట్టబడిన నల్లధనాన్ని 100 రోజుల్లో వెనక్కి తీసుకొస్తామని, అవినీతిని లేకుండా చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి చేయలేక ఇలా మాట్లాడటం తప్పు. ప్రజలకు ఏమి చెప్పామో అది చేయాలి. ప్రజలు వేరు పార్లమెంటు వేరు కాదు.

ప్రజలే పార్లమెంటు. పార్లమెంటే ప్రజలు.

Kamu's readings, views and comments December 26,2014.

```
```

# మా దుద్దుకూరు స్కూలు

1946 లో మా దుద్దుకూరు గ్రామంలో, ఆచార్య రంగా జిల్లా పరిషత్ హైస్కూల్ స్థాపించ బడింది.

మా పెద్దలు చెబుతారు, దానికి ప్రేరణ ఎన్.జి. రంగా గారు అని అది స్వాతంత్రోద్యమ స్పూర్తి. స్వాతంత్రం రాకముందే మా గ్రామంలో స్కూల్ ఏర్పడింది. దానికి కారణం. ఆచార్య ఎన్ . జి.రంగా గారు. ఆ నాటి స్వాతంత్రోద్యమ స్పూర్తి, నెహ్రూ, కాంగ్రెస్ పార్టీ ఆలోచన విధానాలు.

మా నాన్న ఇతరులతో కలిసి ఆ స్కూల్ కు ఆస్బెస్టాస్ రేకులు, తలుపులు, కిటికీలు వడ్రంగం పనులు అన్ని ఇతరుల సహాయంతో చేసానని చెప్పేవాడు. అదొక ఉత్సాహం. అపుడు వారికి 15 సంవత్సరాలు.

ఆ స్కూల్ కు భూమిని సహాయం చేసిన వారి పేరు రాయలేక పోతున్నాను. తెలుసుకొని రాస్తాను. ఆ స్కూల్ నిర్మాణంలో, ఎంతోమంది మట్టి పని వాళ్లు, మేస్త్రీలు పాల్గొని నిర్మించారు.

తరువాత 2006 లో, 60 సంవత్సరాల వార్షికోత్సవంలో ఓల్డ్ స్టూడెంట్స్ కలసి స్కూల్ ను కొంత అభివృద్ధికి కృషి చేయడం జరిగింది. నాలాంటి వారికి సంత ృప్తి. మా గ్రామం 90 శాతం అక్షరాస్యత సాధించింది. స్కూల్ 1946 లో స్థాపించబడిన మా గ్రామం పూర్తి అక్షరాస్యత సాధించ లేదు. ఇక్కడే అంబేద్కర్ అవసరం. అది లోపించడమే పూర్తి గా అక్షారాస్యత సాధించలేక పోవాడానికి కారణమనిపిస్తోంది.

ఈ రోజు ఆంధ్రజ్యోతిలో రంగాగారి గురించి ఈశ్వర రెడ్డి గారి ఆర్టికల్ చదివిన తర్వాత మా స్కూల్ గుర్తొచ్చింది. ఆ స్పందన నుండి వచ్చినవే ఈ భావనలు.

నేను పూర్తిగా రంగా గారి ఆర్థిక విధానాలతో ఏకీభవించలేను. కాని వారి ప్రజాస్వామిక స్పూర్తిని అందరు ఆచరిస్తే ప్రజాస్వామ్యం తిరిగి బ్రతుకుతుంది.

ఆంధ్ర ప్రదేశ్ లో ప్రజాస్వామిక స్పూర్తి లేదు.

అంతా డబ్బు. డబ్బు. డబ్బు. ఈ డబ్బు గబ్బు నుంచి బయట పడటానికి ఎన్ జి రంగా గారి ఆలోచనా విధానాలు తీసుకొని పని చేస్తే. ఆంధ్ర ప్రదేశ్ కూడా ఒక ప్రజాస్వామిక రాష్ట్రంగా చూడవచ్చు.

Kamu's readings, views and comments added 3 new photos. December 7, 2014.

# వల్లభాయి పటేల్ జీవితంలో...

సర్దార్ వల్లబాయి పటేల్ జీవితం చదువుతుంటే నాకు తెలియని చరిత్ర ఏంటోతెలుస్తుంది.

టంకశాల అశోక్ గారు రాజమోహన్ గాంధీ గారు రాసిన పుస్తకాన్నీ అనువదించారు.

ఈ రోజు సర్దార్ వల్లబాయ్ పటేల్ పుట్టిన రోజు. ఈ సందర్భంగా పుస్తకంలోనివి కొన్ని ముఖ్య విషయాలు:

పేజి 654- మహాత్మ గాంధి హత్య తర్వాత తనపై, వచ్చిన విమర్శలపై చెబుతూ. సోషలిస్టులు నేను మహాత్ముడిని కాపాడటంలో విఫలమయ్యానని అంటున్నారు. ఈ ఆరోపణను నేను తిరస్కరిస్తున్నాను. బాంబు ఘటన తర్వాత దాదాపు ప్రతిగదిలోఒక పోలీసు అధికారిని నియమించాము. అది మహత్మాగాంధికి నచ్చలేదు. దానిపై మా మధ్య చాలా వాదాలు జరిగాయి...

ప్రార్ధన కోసం వచ్చే వారిని ఎట్టి పరిస్థితిలోను తనిఖి చేయ రాదనీ ఆయన గట్టిగా చెప్పారు. హంతకుడు మహాత్మాగాంధి, ఎదుట మోకరిల్లి పైకి లేస్తూ, పిస్తోలు తీసి కాల్పులు జరిపాడు. ఇది దురదృష్ట ఘటన.

పేజి 655-గాంధి హత్యకు కొద్దిసేపు ముందు హిందూ మహాసభలోని ఒకడు ప్రసంగిస్తూ "పటేల్, నెహ్రు, అజాద్ లను ఉరి తీయాలన్నాడు."

చూడండి హిందూ మహాసభకు గాంధి, పటేల్, నెహ్రు, ఆజాద్ అంటే ఎంత ద్వేషమో.

పేజి 690- పాక్ ప్రధాని లియాకత్ ఒక వారం రోజుల పాటు ఢిల్లీలో ఉన్నారు. లియాకత్‌తో పటేల్, "ముస్లింల హక్కుల కోసం జవహర్ లాల్ రాత్రిం బవళ్ళు శ్రమిస్తున్నారు. గాంధిజీకి జరిగిందే ఆయనకు కూడా జరుగుతుందేమోనని నేను రాత్రిళ్లు మేలుకొనే ఉంటున్నాను."

చూడండి ఎంత బాధ్యత తీసుకుంటున్నారో.

పేజి 698 అంబేద్కర్ ఎస్.సి. లకు రిజర్వేషన్లు పెట్టిన తీర్మానాన్ని వ్యతిరేకిస్తున్న వారిని ఉద్దేశించి, ... "మీలో ఎవరయినా ఒక పాకి మనిషి ఇంటికి వెళ్లి అక్కడ గంట సేపయిన ఉన్నారా." అని ప్రశ్నించి అంబేద్కర్ ఆలోచనలను తీర్మానాన్నీ బలపర్చి

ఆమోదించేటట్లు చేసారు. ..... తరువాత నెహ్రూ , సర్దార్, అంబేద్కర్ కలసి ఒకే మారు వేదిక నుంచి దిగారు.

అయనను నేను విప్లవకారుడినని అనడం లేదు. కాంగ్రెస్ పార్టీలో మహానుభావులు పని చేసారు. వారి ఆలోచనలు, దృక్పధాల మధ్య విభేదాలు ఉన్నా దేశం కోసం పని చేసారు. ఈ నాటి రాజకీయ నాయకుల్లాగా డబ్బు, మందు, బహుమతులు పంచి ఎన్నికల్లో గెల్చి, డబ్బు సంపాదన, కోసం జీవించలేదు.

మన ఆలోచనలు, మనం చదివిన, నేర్చుకున్న, ఆచరించిన వాటినుంచి ఏర్పడతాయి. అవి వ్యక్తిగత స్వార్ధానికి అయితే వ్యతిరేకించాలి.

ఈ పుస్తకాన్ని చదవండి. మనం అర్ధం చేసుకోని విషయాలు అనేకం ఉన్నాయి.

నాకు “అభిప్రాయ భేదాలు” ఉన్న పుస్తకం చదివిన తర్వాత వారు దేశం కోసం ఎంత మధన పడ్డారో అర్ధం అవుతుంది.

Kamu’s readings, views and comments. October 31,2015.

---

# సిని క్రిమినల్స్

సిని క్రిమినల్స్ నుండి మా బిడ్డలను రక్షించండి.

మా కష్టార్జితాన్ని తీసుకొని, స్కూళ్ళకు కాలేజీలకు వెళ్లారనుకుంటున్న మా బిడ్డలు –

సినిమా హాల్సు నుండి బయటకు వస్తుంటే

కళ్ళవెంట నీళ్లు తిరుగుతున్నాయి

కోపంతోపాటు భయంవేస్తుంది

వాళ్ళ మొఖాలను కళ్ళను చూస్తుంటే

కాళ్ళు చేతులు ఊగడం చూస్తుంటె

నోటిలోనుంచి వస్తున్న చెత్త డైలాగులు వింటుంటే

భయంవేస్తుంది

ఎవరిని హత్యలు చేస్తారోనని

ఎవరిమీద ఏసిడ్ పోస్తారోనని

ఆత్మహత్యలు చేసుకుంటారేమోనని

ఏ పోలిసు స్టేషనులో ఉంటారేమోనని

భయంవేస్తుంది

మా బిడ్డలను హంతకులుగా పనికిరానివాళ్లుగా మారుస్తున్న

ఈ బాధ్యతలేని డబ్బుకోసం గడ్డితినే

రచయితల దర్శకుల, కెమేరామేన్ల

మ్యూజిక్ దర్శకులనుంచి

చెత్త నటీనటులనుంచి,

సెన్సార్ బోర్డు, ఉద్యమసంస్థలు కోర్టులు , పోలీసులు

మా బిడ్డలను రక్షించండి.

అమ్మ నాన్న టీచర్లు.

(కళ కళ కోసం కాదు కళ ప్రజలకోసం)

Kamu’s readings, views and comments. October 31,2015.

# భారత రత్నలు ఇవ్వాలి

నాకు వేలాది భారత రత్నలు ఇవ్వాలి.
మన ప్రియమయిన
భారత దేశంలో
మన ప్రియమయిన
ప్రజాస్వామ్యాన్నీ రాజ్యాంగాన్నీ
కాపాడటానికి,
డబ్బు, మందు, బహుమతులు
పంచేటట్లు చేసి, పంచి,
ప్రధానమంత్రి , ముఖ్యమంత్రులు. మంత్రులు,
పార్లమెంట్, అసెంబ్లీ సభ్యులను
అయిన వాళ్ళను,
నశించాలి అంటున్న నాకు
భారత రత్న ఇవ్వాలి.
అని రికమెండ్ చేయాలి.
రాజకీయ నాయకులే
ఈ దేశానికి కేన్సర్లన్న
మాజీ ఎన్నికల ప్రధాన అధికారి.
జే.ఎం.లింగ్డో గారు,
ఎన్నికల్లో డబ్బు, మందు, బహుమతులు
ఉండ గూడదు, పంచ కూడదు అంటూ
పోరాడుతున్న
పార్టీలు, నాయకులు, ప్రజలు,
దళితులు , బి.సిలు
రచయితలూ కళాకారులు, జర్నలిస్టులు,
వ్యక్తులు, సంస్థలు,
నాకు ఉరి శిక్ష కాదు
వేయాల్సింది.
భారత రత్న ఇవ్వాలి
అని రికమెండ్ చేయాలి.
బ్రతికున్న,

పద్మశ్రీలు, పద్మ విభూషన్లు , భారత రత్నలు,
నాకు ఉరి శిక్ష కాదు
వేయాల్సింది.
భారత రత్న ఇవ్వాలి
అని రికమెండ్ చేయాలి.
నాకు భారత రత్న ఎవార్డ్ ఇవ్వడానికి
రాష్ట్రపతి అర్హుడు కాదు.
ఎందుకంటే వారిని కూడా
డబ్బు, మందు , బహుమతులు
పంచిన వాళ్ళే ఎన్నుకున్నారు.
కాబట్టి మీరే ......
మన ప్రియమయిన
ప్రజా స్వామ్యం కోసం, రాజ్యాంగం కోసం
తపన పడుతున్న మీరు
భారత ఎన్నికల ప్రధాన అధికారి,
రాజకీయ నాయకులే
ఈ దేశానికి కేన్సర్లన్న
మాజీ ఎన్నికల ప్రధాన అధికారి.
జే.ఎం.లింగ్డో గారు,
ఎన్నికల్లో డబ్బు మందు బహుమతులు
ఉండ గూడదు, పంచ కూడదు అంటూ
పోరాడుతున్న
పార్టీలు, నాయకులు, ప్రజలు,
రచయితలూ కళాకారులు, జర్నలిస్టులు,
వ్యక్తులు, సంస్థలు,
భారత్‌రత్న ను ఇవ్వాలి నాకు
స్వాతంత్ర్య కోసం అమరులయిన
భగత్ సింగ్, రాజగురు సుఖదేవ్, అల్లూరి
భారత దేశానికి ఒక గొప్ప రాజ్యంగాన్నీ ఇచ్చిన
ఒక సామాజిక, సమత మమత ప్రగతి, శాంతి
కోరుకున్న
బాబాసాహెబ్ అంబేద్కర్,

స్వాతంత్ర ఉద్యమానికి నాయకత్వం వహించి
మతోన్మాదుల చేతిలో చనిపోయిన
మహాత్మాగాంధీ
సమ సమాజం కోసం
అసువులు బాసిన,
నాయకులు, అమరవీరులు
ఆనంద పడతారు.
సమ సమాజం ఆశించిన
గౌతమ బుద్ధుడు,
చార్వాకులు, లోకాయతులు
పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామీ,
మహాత్మా జ్యోతిరావు పూలే
పెరియారు, నారాయణ గురు
ఆనంద పడతారు..
–కాము.
09.08.2015
నా ఈ కవిత
అణుబాంబుల వలన
హిరోషిమా నాగసాకిలో
చనిపోయిన ప్రజలకు అంకితం.
Kamu's readings, views and comments added 2 new photos. August 9,2015.

---

# వివేక్‌కు సంతాపం

వివేక్ నీ మరణం
మా కన్నీటిని ప్రశ్నిస్తున్నాయి.
కన్నీళ్లు వద్దు,
మీరు ఏమి చేస్తున్నారు
మమ్మల్ని చంపేస్తుంటే,
అవును వివేక్ నీకు కావలసింది
మా కన్నీరు కాదు,
మా కవితలు కాదు,
మా పాటలు కాదు,
మా సుదీర్ఘ ఉపన్యాసాలు కాదు,
మా పెద్ద ఆర్టికల్స్ కాదు,
కరపత్రాలు, వాల్ పోస్టర్లు కాదు,
మీటింగులు కాదు.
ఊరేగింపులు కాదు
మా ఆచరణ.
మీ అమ్మ కన్నీటి ప్రశ్న
ఇంతమంది పెద్ద వాళ్ళు ఉన్నారు వీడే దొరికాడ పంపడానికి
అనే ప్రశ్నకు ఉద్యమం సమధానం చెప్పాలి.
మీ అమ్మ కాదు ఎంతోమంది తల్లులు వేస్తున్న ప్రశ్న
మనువాదం విజయవంతం మవుతుంది.
గతి తార్కిక భౌతికవాదం ఈ దేశం లో
ఎన్ని త్యాగాలు చేసినా ఓడిపోతుంది.
ఎందుకంటే ఇక్కడ ఉన్నది
మనువాదం తో కలసిన గతితార్కిక భౌతిక వాదం.
గతి తార్కిక భౌతిక వాదం మను వాదాన్నీ చంపలేక పోయింది.

మను వాదమే గతి తార్కిక భౌతిక వాదాన్నీ మింగేసింది.
అని అనుకుంటున్నాను.
అందుకే త్యాగాలు తప్ప విజయాలు
కనబడవు.
త్యాగాలే చరిత్ర.
విజయాలు లేని చరిత్ర. వర్తమానం.
అదే విషాదం.
అదే మా విషాదం.
శ్రీ శ్రీ ప్రశ్నిస్తున్నట్లు
నిజంగానే
నిఖిలలోకం
నిండు హర్షం
వహిస్తుందా.
ఇలా జరగకుండా చూడాలి.
కారణాలు తెలియాలి.
ఎవరు చేస్తారు.
ఎక్కడ వైఫల్యం.
విజయం అవడం
కష్టం అని తెలియదా
ఎన్ని త్యాగాలు వివేక్
జోహార్ వివేక్
మీ ఆశయాలు విజయవంతం
కావాలని ఆకాంక్షిస్తూ
Kamu's readings, views and comments. July 13,2014.

---

# రమాబాయికి సంస్మరణ

ఈ రోజు నవ తెలంగాణకు కృతజ్ఞతలు.

రమాబాయి జీవితాన్నీ వారి త్యాగాన్నీ గుర్తు చేసినందుకు కృతజ్ఞతలు.

అంబేద్కర్ కృషికి ఎంతో దోహద పడిన రమాబాయి గారికి జోహర్లు.

పిల్లలు చని పోతున్న విచార వదనంతో ఈ దేశ ప్రజలకోసం, ముఖ్యంగా దళితులకోసం కృషి చేస్తున్న అంబేద్కర్ తోడ్పాటు నందించిన మహామనిషి రమాబాయి గారికి, కృషి చేసిన అంబేద్కర్ గారికి ఈ దేశ ప్రజలు ఎంతో చేయాల్సి ఉంది. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనం చేయాల్సిన పని. విగ్రహాలు ముఖ్యం కాదు.

సోషలిజం స్తాపించడానికి కృషి చేయడమే మనం వారికిచ్చే నివాళి. అందుకు ప్రధానంగా విద్యాలయాలు కట్టించడం ముఖ్యం.

నిజమయిన హీరోయిన్ , మహా మనిషి రమాబాయి గురించి చెప్పిన సలీమకు, ప్రచురించిన నవ తెలంగాణకు కృతజ్ఞతలు.

కారల్ మార్క్స కు జెన్ని మార్క్స ఎంత చేసారో రమాబాయి అంత చేసారు. జెన్ని మార్క్స కూడా పిల్లలు చనిపోతున్న ప్రపంచ శ్రమ జీవుల కోసం, కారల్ మార్క్స పడుతున్న శ్రమకు తోడుగా అంతులేని విచారాన్నీ దిగమింగి జెన్ని మార్క్స కారల్ మార్క్స కు చేదోడుగా నిలిచారు.

వారి పాదాలకు వందనాలు.

నిజమయిన హీరోయిన్లు, వారు మహా మనుషులు. జెన్నీ మార్క్స , రమాబాయి, పాదాలకు నమస్సులు.

వారికి మా జోహార్లు.

వారి ఆశయ సాధనే మన లక్ష్యం కావాలి.

Kamu's readings, views and comments. May 27,2015.

---

# కాంగ్రెస్ పార్టీని వాడుకొని వదిలేశారు

చాలా పార్టీలకు నాయకులకు కాంగ్రెస్ పార్టీ తప్పుచేసింది. చేయలేదా అని ప్రశ్నలు టి.వి. చర్చల్లో వినిపిస్తారు. చర్చలు నిర్వహించే వాళ్ళు కూడా కాంగ్రెస్ పార్టీ తప్పు చేస్తే మీరు చేయాలా అని ప్రశ్నించరు.

విమర్శించే వారి దృక్పథం ప్రకారం నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరా గాంధి రాజీవ్ గాంధి, నరసింహారావు మన్మోహన్ సింగ్ వరకు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలు విద్యా రంగంలో, వ్యయసాయ రంగంలో, పారిశ్రామిక రంగంలో, సామాజిక రంగంలో, రాజకీయ రంగంలో అన్ని రంగాలలో తప్పులు చేసాయి.

ఆంధ్రప్రదేశ్‌లో నీలం సంజీవ రెడ్డి నుండి రాజశేఖర రెడ్డి వరకు ఆ విధంగా తప్పులు చేసారు.

మరి కేంద్రం లో మోడికి, ఏ.పి. లో చంద్రబాబు నాయుడుకు, తెలంగాణా లో కెసిఆర్‌కు సంపూర్ణ మెజారిటీ ఉంది కదా. వాళ్ళు ఆ పార్టీ నాయకులు మరి కాంగ్రెస్స్ పార్టీ వాళ్ళపై విమర్శించే బదులు, వారి పై చర్యలు తీసుకొని మంచి పనులు చేయవచ్చు కదా. సోనియా గాంధి మీద, రాహుల్ గాంధి మీద, రాబర్ట్ వాద్ర మీద, ప్రియాంక గాంధి మీద, మన్మోహన్ సింగ్ మీద ఇక్కడ రఘువీర రెడ్డి మీద, బొత్స సత్యనారాయణ మీద జగన్ మోహన్ రెడ్డి మీద (వై ఎస్ అర్ కుమారుడు) మీద, పొన్నాల లక్ష్మయ్య మీద, మీ మీ పార్టీలలో చేరని వారి మీద చర్యలు తీసుకొని ఒక మంచి భారత దేశాన్ని నిర్మించవచ్చు గదా ఆ పనులు చేయకుండా. కాంగ్రెస్ పార్టీ చేసింది అంటూ మాటలాడటం పరిపాటి అయింది.

ఈ దేశానికి ఈ తెలుగు రాష్ట్రాలకు ఏమయినా చేయగలిగితే మంచి చేయండి. అనవసరంగా కాంగ్రెస్స్ వాళ్ళను ఆ పార్టీని ఏమి అనకండి. ఎందు కంటే కాంగ్రెస్ పార్టీ వాళ్ళ పైన చర్యలు తీసుకొనే దమ్ము, ధైర్యం లేదు. ఎందుకంటే కొంతమంది కాంగ్రెస్ వారి కన్న వీరే దుర్మార్గులు. స్వార్ధ పరులు

ఏమయినా కొంచెం మంచి చేసిందంటే, కాంగ్రేసే ఈ దేశానికీ అన్ని రంగాలలో కొంచెం మంచి చేసింది.

ఉదాహరణకు నేను చదువు కున్నానంటే నాలాగే అనేక పేద పిల్లలు చదువుకున్నారంటే కాంగ్రెస్సి నెహ్రూ ఆర్థిక, సామాజిక, సోషలిస్టు విధానాలు. బహుశా అపుడే చంద్రబాబు నాయుడు ఉండి ఉంటే ప్రభుత్వ పాఠశాలలు ఉండేవి కావు.

చదువుకుండే వాళ్లమే కాదు. ఇంకా చెప్పాలంటే చంద్రబాబు నాయుడు మోడీ కూడా చదువుకునే వాళ్ళు కాదు. పేద పిల్లలకు చదువు వచ్చింది అంటే అవి నెహ్రూ ఆర్థిక విధానాల ఫలితమే. కాంగ్రెస్ ఆర్థిక విధానాల ఫలితమే. కాంగ్రెస్ పార్టీ తప్పు చేస్తే సరిదిద్ది మంచి చేయండి. మీకు కేంద్రం లోను రాష్ట్రాలలోను పూర్తి మెజారిటీ ఉంది.

కాని మీరు ఏమి చేయలేరు. ఎందుకంటే మీరు స్వార్ధపరులు కనుక. కాంగ్రెస్ పార్టీని వాడుకొని కోట్లు సంపాదించుకున్న వాళ్ళందరూ మీ మీ పార్టీలకు వచ్చారు. వేరే పార్టీలు పెట్టుకున్నారు మీరు స్వార్ధ పరులు కాబట్టే వాళ్ళను మీరు తీసుకోగలిగారు.

కాని ప్రజలు దేశాన్ని నడిపిస్తారు. తాత్కలికంగా ప్రజలు ఓడి పోయారు. దానికి ఈనాటి కాంగ్రెస్ పార్టీ నాయకత్వం కూడ ఒక కారణం. కమ్యూనిస్టు పార్టీలు కూడా కారణం

Kamu's readings, views and comments. May 22,2015.

---

# మా టీచర్సుకు నమస్సులు

నా **జిజ్ఞాస తరంగాలు** రెండవ ముద్రణ పుస్తకాన్నీ మా దుద్దుకూరు ఆచార్య రంగా జిల్లా పరిషత్ హెడ్ మాస్టర్ గారికి ఇవ్వడం జరిగింది. అదొక ఆనందం. నా జీవితంలో ఒక మర్చిపోలేని ఘట్టం.

తలచుకుంటే, నిజంగా నాకే ఆశ్చర్యం. ఒక సామన్య బాలుడు చదువుకోవడం, పుస్తకం రాయడం, ఎవరి సహాయం లేకుండా ప్రచురించు కోవడం. మా స్కూల్ హెడ్‌మాస్టర్‌కు ఇవ్వడం అదొక అనిర్వచనీయమైన ఆనందం. రాయడానికి మాటలు రావడం లేదు. భాషకు అందడం లేదు. హృదయానికి భాష ఉండదు. మెదడుకే ఏదోక భాష. నా కన్నా కష్టపడిన వారు ఉన్నారు. నా కన్నా ఉన్నతంగా రాసిన వారు కూడ ఉండవచ్చు. నాకు ఆనందం ఇచ్చిన సందర్భం, మా స్కూల్ లో, మా స్కూల్ హెడ్ మాస్టర్ కు నా పుస్తకం ఇచ్చిన రోజు నా జీవితంలో ఒక గొప్ప రోజు.

నా జిజ్ఞాస తరంగాలు రెండవ ముద్రణ పుస్తకాన్నీ సాహిత్య బ్రహ్మ కీర్తి శేషులు వి.వి.ఎల్. నరసింహ రావు గారు. హైదరాబాద్ సిటీ సెంట్రల్ లైబ్రరీలో 23.01.2011న ఆవిష్కరించారు. ప్రఖ్యాత విప్లవ రచయిత నగ్నముని గారు, నా పుస్తకానికి ముందు మాట రాసిన సెంట్రల్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ దార్ల వెంకటేశ్వర రావు గారు, సీనియర్ పాత్రికేయులు ఇంద్రవెల్లి రమేష్ గారు, ఓ.పి.డి.ఆర్ ఆర్గనైజింగ్ కార్యదర్శి నారాయణ రెడ్డి గారు, ప్రముఖ రచయిత్రి జ్వలిత గారు, అరుణోదయ నాయకులు రచయిత బైరాగి గారు, తెలంగాణ రచయితల వేదిక అధ్యకులు జూలూరి గౌరిశంకర్ గారు నా పుస్తక ఆవిష్కరణ సభలో ఉపన్యసించారు. నమస్తే తెలంగాణ రిపోర్టర్, రుంజ విశ్వకర్మ రచయితల కళకారుల వేదిక అధ్యక్షులు, కనకా చారి గారు అధ్యక్షత వహించారు. మా రైల్వే ఉద్యోగులు, అభిమానులు, శ్రేయోభి లాషులు, సాహిత్యాభి లాషులు, మంచిని ప్రేమించే వారు. హాజరయ్యారు. రుంజ విశ్వ కర్మ రచయితల కళకారుల వేదిక అధ్వర్యంలో జరిగింది. అదొక ఆనందదాయక ఘట్టం. మరచి పోలేని రోజు. అయినా ఎందుకో అంతకన్నా మా స్కూల్ హెడ్ మాస్టర్ కు నా పుస్తకాన్ని ఇస్తున్నప్పుడు కలిగిన ఆనందం మర్చి పోలేను. భాషకు అందదు. కళ్ళలో నీళ్ళు తిరుగుతాయి.

నా పుస్తకం ప్రజలకోసం. నా రచన శ్రమ జీవుల కోసం. నేను శ్రమ జీవినే. శ్రమజీవుల రాజ్యం రావాలనే కోరుకొనే శ్రమజీవి రాసిన పుస్తకమే **జిజ్ఞాస తరంగాలు.**

మా టీచర్స్ కు నమస్సులతో.

Kamu's readings, views and comments. November 29,2014.

# మద్యం బందు కావాలి - బతుకమ్మ పాట

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో
బహుజన బతుకమ్మ ఉయ్యాలో
మద్యం షాపులు ఉయ్యాలో
మూతబడి పోవాలి ఉయ్యాలో
తగలబడి పోవాలి ఉయ్యాలో
మా వాళ్ళు అందరు ఉయ్యాలో
ఆరోగ్యంగా ఉండాలి ఉయ్యాలో
మా పిల్లలందరూ ఉయ్యాలో
బడులకు వెళ్ళీ ఉయ్యాలో
బాగా చదవాలమ్మా ఉయ్యాలో
మద్యం షాపులన్నీ ఉయ్యాలో
మూతబడి పోవాలమ్మా ఉయ్యాలో
బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో
బహుజన బతుకమ్మ ఉయ్యాలో
నల్లధనం అంతా ఉయ్యాలో
బైటికి రావాలి ఉయ్యాలో
మూతపడిన కంపనీలన్నీ ఉయ్యాలో
తెరవబడాలమ్మ ఉయ్యాలో
మా పిల్లలందరికీ ఉయ్యాలో
ఉద్యోగాలు రావాలమ్మ ఉయ్యాలో
బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో
బహుజన బతుకమ్మ ఉయ్యాలో

Kamu’s readings, views and comments.

---

# బ్యాంకులకు అప్పులు

19.7.2014 న విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేసి బెఫీ ప్రధాన కార్య దర్శి, వెంకట్రామయ్య రిజర్వు బ్యాంకు ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యదర్శి జి. క్రాంతి, తదితరులు బ్యాంకుల కు అప్పులు ఎగ్గొట్టినవారి పేర్లు బయట పెట్టారు. అంతేకాదు వారిపై క్రిమినల్ చర్యలు తీసు కుండే విధంగా చర్యలు తీసుకోవాలి అని కోరారు. అందులో సుజన చౌదరి పేరు కూడా వుంది. ఈ ప్రకటన ప్రజాశక్తితో పాటు అనేక పత్రికలో వచ్చింది. నేను దానిని తీసుకొని రైల్‌శక్తిలో ఒక సామాజిక బాధ్యతలో బాగంగా ప్రకటించాను.

ఇపుడు ఆ సుజనా చౌదరి కేంద్ర మంత్రి వర్గంలో మంత్రి అయ్యారు. ఇపుడు బెఫీ ఏమి చేస్తుంది. దేశభక్తులు, ప్రజాతంత్ర వాదులు చేయాల్సిన కర్తవ్యం ఉంది. సుజన చౌదరే కాదు, ఇంకా చాలమంది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బ్యాంకులకు అప్పులు తీసుకొని ఎగగొట్టిన వారు మంత్రి వర్గంలో ఉన్నారు.

వీళ్ళు దేశానికి, ప్రజలకు, ఏమి చేస్తారు. ఏమి నేర్పుతారు. అప్పు తీసుకొని ఎలా ఎగగొట్టాలో నేర్పుతారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మంత్రి వర్గంలో ఉన్న మంత్రులపై ఆరోపణలు ఉన్నప్పుడు వారిని మంత్రి వర్గంలో తీసుకోకూడదు. అలాంటి వారిని తొలగించి దేశాన్ని ప్రజలను కాపాడాలి.

బ్యాంకు ఆప్పులు ఎగగొట్టిన వారు దేశ భక్తులు కాదు. వారు టెర్రరిస్ట్ లకన్నా ప్రమాదకారులు. నా అభిప్రాయం ప్రకారం, బ్యాంకులో అప్పులు తీసుకొని ఎగగొట్టి, ఆ డబ్బులను టెర్రరిస్ట్ లకు వారి కార్య కలాపాలకు డబ్బులు ఇవ్వరని గ్యారంటి ఏమిటి.

వారిని తొలగించడం సరిఅయినది. దేశాన్ని కాపాడ వలసినదిగ కోరుతున్నాను.

దేశ భక్తులు, ప్రజాతంత్ర వాదులు, ప్రజల కోసం పనిచేస్తున్నవారు, ప్రజలకోసం పనిచేస్తున్నామని నాయకులుగా చెలామణి అవుతున్నవారు, ఉద్యమించవలసినదిగా కోరుతున్నాను

Kamu's readings, views and comments. November 11, 2014.

---

# కరెంటు కష్టాలు

మూడేళ్ళ దాక కరెంటు కష్టాలు తప్పవు. – ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు. –9.11.14 ప్రజా శక్తి లో చదివాను. అన్ని పేపర్లో వచ్చి ఉంటుంది.

ఒక రాష్ట్రానికి ఉన్న ముఖ్యమంత్రి ఈ విధంగా మాట్లాడవచ్చా అనే ప్రశ్న వస్తుంది. తెలంగాణ ఒక రాష్ట్రం. భారత దేశంలో ఒక అంతర్భాగం. రాజకీయ పార్టీల మధ్య వైరుధ్యాలు ఉంటాయి. అది ప్రజల కోసం కాదు. వాళ్ల అధికారం కోసం. తరువాత డబ్బులు, కాంట్రాక్టర్ల, వ్యాపారాలకోసం.( అన్ని పార్టీలు కాకపోవచ్చు)

ఎన్ని వైరుధ్యాలు వున్నా పాలనలోకి వచ్చిన తర్వాత అందరితోటి మాట్లాడక తప్పదు. మనకు నచ్చిన నచ్చక పోయిన.

తెలంగాణ రాష్ట్రానికి కరెంటు కష్టాలు మూడేళ్ళ దాక తప్పవు అని ఒక ముఖ్యమంత్రి గా చెప్పడం సరి అయినది కాదు. ప్రభుత్వాలు చేస్తుంది వ్యాపారాలే కదా. మాట్లాడాలి తప్పదు. ప్రక్క రాష్ట్రాలతో మాట్లాడాలి. కేంద్రంతో మాట్లాడాలి. తీవ్రంగా ప్రయత్నించాలి. అవసరమయితే పోరాడాలి. తెలంగాణ ప్రజలకు పోరాటాలు ఎవరు చెప్పనవసరం లేదు. తెలియంది వ్యాపారం మాత్రమే. తప్పదు నేర్చుకోవాలి. తెలంగాణలో సోషలిస్ట్ ప్రభుత్వమేమి కాదు. దేశాలే మాట్లాడుకుంటున్నాయి. మాట్లాడు కోవాలి. ఎవరి కోసం ప్రజల కోసం. ఇది పేరుకే ఒక ప్రజాస్వామ్యదేశం. ఇష్టం ఉన్నా లేకపోయినా అనేక పార్టీలు ఉంటాయి. అందరిని కూర్చోబెట్టి ప్రయత్నించాలి. తప్పదు. ప్రజలకోసం తప్పదు.

ఆ విధంగా ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి ఆలోచించాలి. మార్గాలు చూడాలి. పోరాటాలే కాదు మాట్లాడటం కూడా చేయాలి. తప్పదు. అది ప్రజల కోసమే. కరెంటు కోసం ప్రయత్నాలు చేయాలి. మార్గాలు అన్వేషించాలి. తెలంగాణలో మేధావులు తక్కువ కాదు. నిజాయితిపరులు తక్కువ కాదు.

ప్రజలకు పోరాటాలే తెలుసు. అవే నేర్పారు. కాబట్టి ప్రభుత్వంలో ఎవరన్నా పోరాటం చేస్తారు. కె. సి ఆర్ ముఖ్యమంత్రి ఉన్నారని పోరాటాలు తెలంగాణ ప్రజలు మానరు. ఎందుకంటే వారికి తెలిసింది పోరాటాలే. కాని పోరాటాల ఫలితాలు వారికి రాకపోయినా పోరాటాలు చేస్తారు.

కరెంటు కోసం ప్రయత్నాలు చేయాలి. మార్గాలు అన్వేషించాలీ. కష్టం కాదు.

Kamu's readings, views and comments. November 9, 2014.

# విద్య వైద్యం ప్రభుత్వమే నిర్వహించాలి

**–అమర్త్యసేన్.**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలుతీసుకోవాలి. విద్య, వైద్యం వ్యాపారస్తుల చేతులలోపెట్టడం దుర్మార్గం. కేరళ ను అందరు ఆదర్శంగా తీసుకోవాలి. కేరళలో ఆత్మహత్యలు చాలాతక్కువ. అప్పులు చేసి తీర్చలేక చచ్చి పోతున్నారు. అనే వార్తలు కనిపించవు.

రైతు ఆత్మహత్యలు ఆగాలనుకొనేవారు, పోరాటాలు చేసేవారు విద్య , వైద్యం ప్రైవేటు పరం చేయడాన్నీ ఆపాలి. మొత్తం ప్రైవేటు, విద్యా, వైద్య సంస్తలను మూసివేస్తె 80 శాతం ఆత్మహత్యలు తగ్గి పోతాయి.

ప్రభుత్వాలు ప్రైవేటు విద్యాసంస్తలను మూసివేయాలి. ఆత్మహత్యలు ఆపాలి.

మంత్రులు, ఎం.పి లు, ఎం.ఎల్.ఎ లు, ప్రభుత్వ ఉద్యోగులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలి. చదివించక పోతే రాజీనామాచేసి వెళ్లి పోవాలి.

మంత్రులు, ఎం.పి లు, ఎం.ఎల్.ఎ లు, ప్రభుత్వ ఉద్యోగులు వారికుటుంబ సభ్యులు ప్రభుత్వ హాస్పిటల్స్ లోవైద్యం చేయించుకోవాలి. లేకపోతే రిజైన్ చేసి పోవాలి.

మన దేశం బాగు పడాలి.

– వర్కర్స్ పార్టీ

Workers Party - For change. January4, Hyderabad.

```
```

# పోలీసుల బాధ్యత

పోలీసులు కొట్టాల్సింది పేదవాళ్ళను, డిమాండ్స్ సాధనకోసం ఆందోళనలు చేసే వాళ్ళను కాదు..

డబ్బు మందు, బహుమతులు పంచుతూ ప్రజాస్వామ్యన్నీ, రాజ్యాంగాన్ని అవమాన పరుస్తున్న ప్రధానమంత్రిని, ముఖ్యమంత్రులను, మంత్రులను, ఎం.పి లను, ఎం.ఎల్.ఎ లను కొట్టాలి జైల్లోపెట్టాలి.. దేశాన్నీ కాపాడాలి. ప్రజాస్వామ్యాన్నీ, రాజ్యంగాన్నీ కాపాడాలి.

పోలీసులు పేదవాళ్ళను డిమాండ్స్ సాధనకోసం ఆందోళనలు చేసే వాళ్ళను కొట్టడం దుర్మార్గం..

ముందు డబ్బు, మందు, బహుమతులు పంచుతూ ప్రజాస్వామ్యాన్నీ, రాజ్యాంగాన్ని అవమాన పరుస్తున్న ప్రధానమంత్రిని, ముఖ్య మంత్రులను, మంత్రులను, ఎం.పి లను, ఎం.ఎల్.ఎ లను వాళ్ళను కొట్టి జైల్లోతోసి తరువాత పేదవాళ్ళు డిమాండ్స్ సాధన కోసం ఆందోళనలు చేసే వాళ్ళు తప్పుచేస్తే కోర్టులోహాజరు పరచండి. శిక్షలు వేయించండి.

–వర్కర్స్ పార్టీ.

Workers Party- For change. January 2, Hyderabad.

---

# ఎందుకు ఈ పాదయాత్రలు

ఎందుకు ఈ పాదయాత్రలు. నన్ను ముఖ్యమంత్రిని చేయండి మీకు కష్టాలు తీరుస్తాను. అనడం ఎంతవరకు సరైనది. మీరంతా మామీద ఆధార పడాలి. మాకు బానిసలుగా ఉండాలి అని చెప్పడమే ఈ పాదయాత్రల పని. ఇవే శ్రీ చంద్రబాబు నాయుడు గారు చేసిన, రేపు శ్రీమతి షర్మిల గారు చేసిన, ఇంతకు ముందు శ్రీ జగన్ మోహన్ రెడ్డి గారు చేసిన ఓదార్పు యాత్ర చేసిన ప్రజలకు వీరు చెప్పింది ఏమిటి మాకు ఓటు వేయండి మాకు అధికారం అప్పగించండి.

ప్రజలకు మీరు సమస్యల సాధనకోసం అధికారులతో, ప్రభుత్వానితో, ఘర్షణ పడి, సాధించుకోవాలి అని చెప్పరు. అలా చెప్పడం లేదంటే మీరు మాకు బానిసలుగా ఉండండి అని, మామీద ఎపుడు ఆధార పడి ఉండాలి అని చెప్పడమే. మన రాష్ట్రాన్ని బానిసలుగా మార్చాలనే ఈ ప్రయత్నం. వారు, వారికుటుంబ సభ్యులు, బంధువులు, కోట్లు తమ అధికారంతో దోచుకుంటుంటే ప్రజలు అడగకుండా చేయగూడదనే ఈ పాదయాత్రల ఉద్దేశం.

అత్యంత విషాదకరం వామ పక్ష పార్టీలు ప్రజలను చైతన్యవంతులుగా మార్చకుండా జరుగుతున్న ఈ పాదయాత్రల గురించి ఏమి మాట్లాడకపోవడం, అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమాలు తీవ్రంగా జరపక పోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. ఎంతోమంది త్యాగాల ఫలితంగా నిర్మించబడిన పార్టీలు మౌనంగా ఈ విషయం పై ఉండడం అత్యంత శోచనీయం.

అవినీతిని ప్రశ్నించకపోతే, నష్టపోయేది మనమే. తర్వాత తరంకూడా నష్ట పోతుంది.

Kamu's readings, views and comments. October 8,2012.

# చెట్లు ఎందుకు బలి కావాలి?

నేను చేస్తున్న పనులకు చెట్లు ఆనందంతో పులకించి పోతున్నాయి.

వాటిని కొట్టివేస్తున్న నాకోసం ఆనందంగా తలలు వంచుకుంటున్నాయి.

ఎందుకంటే నా రచనలు ఉపయోగ పడతాయి.

ఉపయోగ పడకపోతే నేను వ్రాయను కనుక.

అందుకు వాటిని కొట్టివేస్తున్నా బాధ పడటం లేదు.

ఆనందంగా తలలు వంచుకుంటున్నాయి..

మన అడ్డమయిన అర్ధంకాని

పిల్లలను చెడగొట్టే అందర్నీ నాశనం చేసే రాతలకు

చెట్లు ఎందుకు బలి కావాలి.

ఆ పని నేను చచ్చినా చేయను.

Kamu’s readings, views and comments. October 28,2013. Hyderabad

---

# దేశం కోసం సినిమాలు

మన సినిమాలు, సినిమా హాల్స్

పావన నవజీవన నిర్మాతలను

హంతకులుగా మారుస్తున్నాయి.

మన టివిలు, వాటిని చూపిస్తు,

మానవత్వం లేని

మనుషులను

తయారు చేస్తున్నాయి.

మన దేశం కోసం

సినిమా వాళ్ళను మార్చడమే

మన కర్తవ్యంగా అనిపిస్తోంది.

Kamu’s readings, views and comments. September 13,2013.

# ఆలూరి భుజంగరావు గారి మృతికి సంతాపం

హిందీ అనువాదకుడిగా సుప్రసిద్ధులు

హోటల్ కార్మికుడిగా వృత్తి జీవితం

ఈ క్రమంలో రావూరి భరద్వాజతో సాన్నిహిత్యం

భగత్సింగ్ సహచరుల జీవితాలు తెలుగులోకి....

షహీద్ భగత్‌సింగ్, తదితరులను తెలుగు సాహిత్యానికి సుపరిచితం చేసిన ప్రముఖ అనువాదకుడు, విరసం నేత ఆలూరి భుజంగరావు (84) 26.6.2013 తెల్లవారుజామున రెండు గంటల ప్రాంతంలో కన్నుమూశారు. ఇటీవలే జ్ఞానపీఠ అవార్డుకు ఎంపికైన ప్రముఖ రచయిత రావూరి భరద్వాజకు ఆయన అత్యంత సన్నిహితుడు. ఆయనకు భార్య లలిత, నలుగురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. చాలాకాలం బెంగళూరులోని కుమారుడి వద్ద ఉన్న భుజంగరావు దంపతులు కొద్దికాలంగా గుంటూరులో నివాసం ఉంటున్నారు. తెనాలిలో హోటల్ కార్మికుడిగా జీవితం ప్రారంభించి.. శారద అనే తమిళ యువ రచయిత, రావూరి భరద్వాజల స్నేహంతో భుజంగరావు రచనలు చేశారు. కష్టపడి హిందీ భాషను అభ్యసించి.. ఎంతో విలువైన సాహిత్యాన్ని హిందీ నుంచి తెలుగులోకి, తెలుగు నుంచి హిందీలోకి అనువదించారు. ఈ క్రమంలో కమ్యూనిస్టు ఉద్యమాలకు దగ్గరై విప్లవ రచయితల సంఘం (విరసం)లో చేరి, చివరివరకూ కొనసాగారు. ఆయన మృతి పట్ల తెలుగు సాహితీ ప్రముఖులు పలువురు సంతాపం ప్రకటించారు.

రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన రచయితలు, సన్నిహిత మిత్రుల నివాళుల మధ్య గుంటూరు శ్మశానవాటికలో ఆయన అంత్యక్రియలు పూర్తయ్యాయి. జీవితమంతా విప్లవోద్యమ ప్రచారానికి రచనలు చేసిన భుజంగరావు స్వస్థలం గుంటూరు జిల్లా పొన్నూరు ప్రాంతం కొండముది. బ్రాహ్మణ కుటుంబంలో 1928లో వెంకటప్పయ్య, సీతారామమ్మల దంపతులకు ఆయన జన్మించారు. ఆయన బాల్యం, యవ్వనం తెనాలిలో దుర్భర దారిద్ర్యంలో గడిచాయి. హోటల్ కార్మికునిగా ఉండగా అక్కడే పనిచేస్తున్న శారద (నటరాజన్)తో ఏర్పడిన సాన్నిహిత్యం, రావూరి స్నేహం, ధనికొండ హనుమంతరావు లాంటి దాతల చేయూతతో ఆయన సృజనకు దగ్గరయ్యారు. దుర్భర జీవితం గడుపుతూనే.. కష్టపడి చదివి కృష్ణా జిల్లా గుడివాడలో హిందీ ఉపాధ్యాయుడిగా జీవనం సాగించారు. అయినా శారదను మరవకుండా.. స్మృతి శకలాలు పేరుతో 'సాహిత్య బాటసారి శారద' పుస్తకాన్ని రచించారు.

ఈ క్రమంలో నక్సల్బరి రాజకీయాల వైపు ఆకర్షితులై సహచరి లలితతో సహా విరసంలో సభ్యులయ్యారు. అప్పటినుంచి చివరిశ్వాస వరకు విప్లవ భావప్రచారానికి కలాన్ని పట్టారు. ప్రముఖ బౌద్ధ తాత్వికుడు రాహుల్ సాంకృత్యాయన్ రచనలు జయమేజయుడు, యాత్రికుడు, దివోదాసు– లోకసంచారి, దర్శన్ దిగ్దర్శన్, వైజ్ఞానిక తార్కిక భౌతికవాదం తదితర రచనలను తెలుగులోకి అనువదించారు. జాతీయోద్యమ కాలంలో ఒక పాయగా కొనసాగిన భగత్సింగ్ తదితరుల విప్లవ పోరాటానికి సంబంధించి.. తెలుగు ప్రజలకు అంతగా తెలియని కొత్త సంగతులతో నిండిన యస్పాల్ 'సింహావలోకనం' ఆత్మకథను అందించారు. జనార్దన్, చక్రధర్, పెద్దన్న, పారదర్శి పేర్లతో రచనలు చేశారు. వీరి భౌతికకాయానికి విప్లవ రచయిత వరవరరావు నివాళు లు అర్పిస్తూ. తన కుటుంబాన్ని విప్లవ కుటుంబంగా మలిచిన ఏకైక వ్యక్తి అని కొనియాడారు. ప్రజాపక్షం వహించిన విశిష్ట రచయితగా విరసం కార్యదర్శి వరలక్ష్మి నివాళి అర్పించారు. ఏపీసీఎల్సీ నేత చిలకా చంద్రశేఖర్, అరసం నాయకుడు పెనుగొండ, ప్రగతిశీల కార్మిక సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి కొండారెడ్డి, పీడీఎమ్ నాయకులు వెంకటేశ్వరరావు, నల్లపాటి రామారావు, కుల నిర్మూలనా పోరాట సమితి నాయకులు విజయభాస్కర్ తదితరులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

Kamu's readings, views and comments. June 21, 2013.

# చావొద్దు- బ్రతకాలి

చావను బ్రతుకుతాను.

నేను బ్రతుకుతాను.

నేను మీ ఇంట్లో అంట్లు తోముతూ బ్రతుకుతాను.

మీ ఇంట్లో పాకి పని చేసి బ్రతుకుతాను.

వీధులు చిమ్ముతూ బ్రతుకుతాను,

నాగళ్ళు చేస్తూ బ్రతుకుతాను,

శిల్పాలు చెక్కుతూ బ్రతుకుతాను,

కంచాలు మంచాలు చేస్తూ బ్రతుకుతాను,

పొలాలు దున్నుతూ బ్రతుకుతాను.

పేపర్లు వేస్తూ బ్రతుకుతాను.

పాఠాలు చెబుతూ బ్రతుకుతాను.

రచనలు చేస్తూ నాటకాలు వేస్తూ బ్రతుకుతాను.

ఉద్యమాలు చేస్తూ బ్రతుకుతాను.

తుపాకులు తీసుకొని బ్రతుకుతాను.

చేగువేరలాగా విప్లవకారుల్లాగా బ్రతుకుతాను.

భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ లాగ ఉరితాళ్లను ముద్దుపెట్టుకుంటాను.

బ్రతుకుతాను బ్రతుకుతాను బ్రతుకుతాను

నీవు నాతొ ఉన్నా లేకపోయినా బ్రతుకుతాను

చంపితే చస్తాను. లేకపోతే చావను.

సమత కోసం

మమత కోసం

ప్రగతి కోసం

బ్రతుకుతాను .

చావాల్సివస్తే చస్తాను..

ఎవర్ని నాతో చావమని అడగను

బ్రతకండి బ్రతకండి బ్రతకండి

సమత కోసం

మమత కోసం

ప్రగతి కోసం

అందరు బ్రతకండి.

పోరాటమే బ్రతుకు.

శివసాగర్ చెప్పినట్లు

అమ్మ నన్ను కన్నందుకు విప్లవాభినందనాలు.

ఇది కవితని చెప్పను. ఎందుకంటే

టీ అమ్మేవాళ్లకు పేపర్ అమ్మేవాళ్లకు

అందరికి అర్థం అవుతుంది.

కామేశ్వర రావు.

Kamu’s readings, views and comments. August 4, 2012.

---

# ఘర్షణలు

ఘర్షణలే అభివృద్ధికి మూలం.

ఇదే చరిత్ర.. వర్తమానం.. భవిషత్తు.

ఎవరు కాదనుకున్న ఇదే వాస్తవం.

ఘర్షణలు ఉన్నాయి అని భాద పడకండి.

అశాంతిగా ఉందని చింతించకండి.తప్పదు.

శాంతి కావాలంటే అంతరాలు తొలగాలి..

అందుకే ఘర్షణలు. ఆందోళనలు. ఉద్యమాలు.

సమత కోసం, మమత కోసం, ప్రగతి కోసం.

జరుగుతాయి ఘర్షణలు. ఆందోళనలు. ఉద్యమాలు.

వాటిని ఆహ్వానించండి. పాల్గొనండి. ప్రేమించండి.

Kamu's readings, views and comments. July 10,2012.

---

# ఎవరి ఆత్మగౌరవ సమస్య

చంద్రబాబు నాయుడు తప్పు చేసి దొరికితే 5 కోట్ల ప్రజలు అత్మ గౌరవ సమస్య అంటాడేమిటి. ముఖ్యమంత్రిగా పని చేస్తానని ఒక ప్రణాళిక ప్రజల్లో ప్రవేశ పెట్టి, ప్రజలకు డబ్బు, మందు, బహుమతులు పంచి , గెలిచి అధికారంలోకి వచ్చింది ఓటుకు నోట్లు ఇవ్వడానికా.

చంద్రబాబు నాయుడు అవినీతి పరుడయితే 5 కోట్ల ప్రజలు అవినీతి పరులు కాదు. అవమానం చంద్రబాబు నాయుడుకు.. ఇంకా కొంత మంది కమ్మ వాళ్లకు. ఇంకా అవినీతి పరులకు. కాని 5 కోట్ల ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు కాదు.

ఆంధ్రప్రదేశ్‌లో నిజాయతీ పరులయిన రాజకీయ నాయకులు ఉన్నారు. ప్రజలు ఉన్నారు. ఇపుడు వాళ్ళు పోరాటంలోకి రాలేక పోతున్నారు అదే వారి తప్పు.

అవినీతికి వ్యతిరేకంగా పోరాటం చేయగలరని ఆశిస్తున్నాం.

చంద్రబాబు నాయుడు చేసినపనికి ఆయన సిగ్గు పడాలి సిగ్గు ఉంటే.

ఇంకొకరు అయితే ఆత్మహత్య చేసుకునే వాళ్ళు. హిట్లర్ ఆత్మ హత్య చేసుకునే చని పోయాడు.

కెసిఆర్ తప్పులు చేస్తే అందుకు ప్రజా ఉద్యమాలు చేయాలి. రాజ్యాంగ వ్యతిరేక చర్యలు చేయకూడదు.

అవినీతిని ద్వేషించండి – నిజాయతీని ప్రేమించండి – దేశాన్ని కాపాడండి.

Kamu's readings, views and comments. July 10,2012.

# ఎ. కె. ఖాన్ గారికి అభినందలు

ఎ. కె. ఖాన్ గారికి అభినందలు. మీరు చేసిన గొప్ప కృషి రేవంత్ రెడ్డి అరెస్ట్‌కు చేసిన కృషి ఈ రాష్ట్రం, ఈ దేశం రాజ్యాంగం, ప్రజా స్వామ్యం, విలువలపై , కనీసం చర్చిస్తుంది ఆనందంగావుంది.

దేశం లో ప్రతి ఒక్కరు టీ బాయ్ నుండి. రాష్ట్రపతి వరకు చర్చించే పరిస్థితికి తీసుకు వచ్చారు. మీకు మీ సిబ్బందికి అభినందనలు. నమస్సులు.

మీరు మన రాష్ట్రానికి మరొక శంకరన్ సర్.

మరో జే.డి. లక్ష్మీనారాయణ

మీలాంటి వాళ్ళు అందరు కలసి ఒక సంఘంగా ఏర్పడి, ఈ దేశంలో ప్రజాస్వామ్యాన్నీ, రాజ్యంగాన్నీ కాపాడటానికి కృషి చేయాలని చేతులెత్తి నమస్కరిస్తున్నాము.

చేయగలరని ఆశిస్తున్నాము.

మరొక సారి ఎ.కే. ఖాన్ కు వారి సిబ్బందికి అభినందనలు. కృతజ్ఞతలు. నమస్సులు.

నా ఒక్కడి వల్ల దేశం మారి పోతుందా అనుకునే

ఏ ఒక్కడి వల్ల దేశానికి ప్రయోజనం లేదు. ఫిడెల్ కాస్ట్రో

to Workers Party-For Change June 8,2015

---

# తెలుగువాళ్లకు విముక్తి

విభజనకు సోనియా డబ్బు వ్యామోహమే కారణం– చంద్ర బాబు నాయుడు.

మరి రోశయ్య ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చంద్ర బాబు నాయుడు అశోక గజపతి రాజు ముఖ్యమంత్రి రోశయ్య గారిని విభజన బిల్లు మీరు పెడుతారా లేక మమ్మల్నిపెట్టమంటారా అని అసెంబ్లీని ఛాలెంజ్ చేసిన మీ కోరిక ఏమిటి. విభజన కాదా. అటు తెలంగాణా ప్రజలను, ఆంధ్ర ప్రజలను మోసం చేయడం కాదా.

కాంగ్రెస్ పార్టీ తప్పులు చేసి ఉండవచ్చు కాని కాంగ్రెస్ పార్టీ మోసం చేయలేదు. కాంగ్రెస్ పార్టీ మోసం చేయదు. తప్పులు చేయవచ్చు. చేసింది. దానికి కారణం ఇతర పార్టీలే.

దాని వలనే కదా హోంమంత్రి చిదంబరం పార్లమెంట్‌లో ప్రకటన చేయడానికి ధైర్యాన్నీ ఇచ్చింది. ఈ చరిత్రను మరచి పొమ్మంటారా. చరిత్ర తప్పకుండా మీ వెంట పడుతుంది.

పార్లమెంట్‌లో ప్రకటనకు చంద్రబాబు, అశోక్ గజపతిరాజు కారణం. ప్రకటన తరువాత మాట మార్చడం వలన తెలంగాణలో పిల్లల ఆత్మహత్యలు. ఆంధ్రప్రదేశ్ ఇలా తయారవడానికి కారణం దొర కే.సి ఆర్, రెడ్డి జగన్ మోహన్ రెడ్డి, కమ్మ చంద్ర బాబు..

వీళ్లనుంచి ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ విముక్తి అవడానికి ఇంకా కొంత కాలం పడుతుంది.. ప్రజలు తప్పకుండా విముక్తి చేస్తారు.

Workers Party-For Change June 3,2015

---

# ఇండియన్ లేబర్ పార్టీ తీర్మానాలు

1 . ఎన్నికల్లో అవినీతికి రాజకీయ పార్టీలే బాధ్యత వహించాలి.

ఎన్నికల నిర్వహణలో ఎన్నికల సంఘం, పోలీసులు చేయాల్సిన కృషి చాలా వుంది. కాని ప్రజలను పరిపాలించాల్సిన రాజకీయ పార్టీలకు బాధ్యత లేదా? డబ్బులు, మందు, బహుమతులు పంచడం గుండాగిరి చేయడం. రిగ్గింగ్ చేయడమేనా వారి పని. బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యంగాన్ని ఇచ్చింది ఇందుకేనా. ఇవన్నీ చూసీ, మాజీ ఎన్నికల కమీషనర్ జే.ఎం. లింగ్డో గారు రాజకీయ నాయకులే ఈ దేశానికీ పట్టిన కాన్సర్లు అని అన్నారు . మాజీ సుప్రీంకోర్టు జడ్జి, కట్జు గారు రాజకీయ నాయకులు గుండాలని, అవినీతి పరులని, ఇంకా పరిష్కారం విప్లవమే కనిపిస్తోందని అన్నారు. మాజీ హైకోర్టు జడ్జీ, చంద్ర కుమార్ గారు, పనికి రాని వాళ్ళు రాజకీయ నాయకులవుతున్నారని అన్నారు. పార్ల మెంట్ వ్యవస్థ గుండా రాజకీయాలకు బలై పోయాయని వెలిబుచ్చారు. వీటన్నిటికి కారణం ఈ రాజకీయ పార్టీల నాయకులు.

ఈ పరిస్థితి మారాలి. దీనికి రాజకీయ పార్టీలను బాధ్యత చేయాలని వర్కర్స్ పార్టీ డిమాండ్ చేస్తుంది. ఎన్నికల్లో నిలబడే అభ్యర్థులు తాము ఎన్నికలలో డబ్బులు మందు, బహుమతులు పంచమని, ఎన్నికల్లో ప్రలోభాలకు, ఎవరయినా తమ కార్యకర్తలు చేస్తే తనను అరెస్టు చేయవచ్చునని, ఎన్నికల్లో నిలబడ నీయకుండా వుండే విధంగా ఆర్డర్స్ ఇవ్వవచ్చునని వ్యక్తిగత డిక్లరేషన్ తీసుకోవాలి. అంతే కాకుండా బి. ఫారం ఇచ్చే పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు కూడా తమ పార్టీ అభ్యర్థి మరియు ఎవరయినా పార్టీ కార్యకర్తలు చట్టవ్యతిరేక, రాజ్యాంగ వ్యతిరేక చర్యలు చేయరని , అలా వాళ్ళు చేస్తే తమను జైల్లో పెట్టవచ్చునని, పార్టీ రిజిస్ట్రేషన్ రద్దుచేయ వచ్చునని డిక్ల రేషన్ తీసుకోవాలి. ఆవిధంగా రాజకీయ పార్టీలను బాధ్యులను చేయాలని వర్కర్స్ పార్టీ డిమాండ్ చేస్తుంది . ఆ విధంగా ఎన్నికలలో మార్పు తీసుకు వచ్చి ప్రజాస్వామ్యాన్నీ కాపాడాలని వర్కర్స్ పార్టీ కోరుతుంది. ప్రజలు, ప్రజాతంత్ర వాదులు, దేశ భక్తులు ఈ విధంగా డిమాండ్ చేయాలని విజ్ఞప్తి చేస్తుంది.

2 ఎస్.సి. ఎస్.టి. బి.సి, మైనార్టీలకే పాలన కావాలి

మన దేశంలో శ్రామికులు అంటే ముఖ్యగా ఎస్.సి., ఎస్.టి, బి.సి, మైనార్టీ లకు చెందిన వారే. అందుకే వారికే పాలనలో బాగస్వామ్యం ఉండాలి. ఇంకా వారే పాలకులు కావాలి. అగ్ర కులస్తులు అన్ని పార్టీలలో నాయకులుగా వున్నారు. కొంతమంది త్యాగం కూడా చేసారు. కాని కనీసం ప్రజాస్వామ్యం కూడా లేకుండా చేసారు. కావున

వర్కర్స్ పార్టీ ఎస్.సి., ఎస్.టి., బి.సి, మైనార్టీలకు చెందిన వారే పాలకులు కావాలని కోరుకుంటుంది. దానికొరకు వర్కర్స్ పార్టీ కృషి చేస్తుంది.

3. విద్య వైద్య రంగాలు ప్రభుత్వమే నడపాలి.

విద్యా వ్యవస్థ, వైద్యం ప్రైవేట్ పరం చేయడం సరి కాదు. ప్రభుత్వమే పాఠశాలలు, వైద్య శాలలను నడపాలి. మంత్రులు, ఎం.పి , ఎం.ఎల్.ఎ. ల పిల్లలు, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు , ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో నే చదివించాలి. అలా చేయక పోతే వారిపై చర్యలు తీసుకొనే విధంగా చర్యలు తీసుకోవాలి.

విద్య హక్కు చట్టాన్ని అమలు చేయని ప్రైవేటు పాఠశాలలు యాజమాన్యం పై చర్యలు తీసుకొని. ప్రభుత్వమే ఆ స్కూల్స్ ను నడపాలి అని వర్కర్స్ పార్టీ డిమాండు చేస్తుంది..

ప్రభుత్వ వైద్య శాలలను పెంచాలి. వైద్యులు, సిబ్బంది సంఖ్యను పెంచాలి.

4. మూత బడిన పరిశ్రమలను తెరిపించాలి.

ఐ.డి.పి.ఎల్, ప్రాగా, రిపబ్లిక్ ఫోర్జ్, ఆల్విన్, షుగర్ మిల్లు, పేపర్ మిల్, మొదలయిన మూతబడిన పరిశ్రమలను తెరిపించడానికి తీవ్రంగా ప్రభుత్వం కృషి చేయలి. ప్రభుత్వ రంగ పరిశ్రమలను అభివృద్ధి చేయాలి. ఆ విధంగా చేయడం వలన నిరుద్యోగ యువతకు పని దొరుకుతుంది. నిరుద్యోగ సమస్య కొంత తీరుతుంది.

5. అసంఘటిత రంగ కార్మికుల సామాజిక భద్రత చట్టం 2008 ను అమలు చేయాలి.

కేంద్ర ప్రభుత్వం 2008 సంవత్సరంలో అసంఘ టిత రంగ కార్మికుల సామాజిక భద్రత – 2008 ఒక ఉన్నతమయిన మానవీయ చట్టాన్నీ తీసుకు రావడం జరిగింది. ఈ చట్టం ప్రకారం ప్రతి రాష్ట్రం అసంఘటిత రంగ కార్మికుల సాంఘిక భద్రత బోర్డ్ ను(స్టేట్ సోషల్ సెక్యూరిటి బోర్డ్ ఫర్ అన్ ఆర్గనైజ్డ్ వర్కర్స్) ఏర్పాటుచేసి, సంక్షేమ పథకాలను రూపొందించుకొని అమలు చేయాల్సి ఉంది. ఆ సం క్షేమ పథకాలు ప్రావిడెంట్ ఫండు ఏర్పాటు, గాయపడిన కార్మికులకు సహాయం, గృహవసతి, కార్మికుల పిల్లలకు విద్య, కార్మికులకు నైపుణ్యం పెంపు, దహన సంస్కారాలకు సహాయం.

Kameswerarao Velpuri. June 6,2015.

---

# పోలీసులు ఉద్యోగులు.

వాళ్లు, ప్రభుత్వ పెద్దలు ఏమి చెబితే అదే చేస్తారు. ప్రభుత్వం, రాజకీయ పార్టీలు రాజ్యాంగాన్నీ, ప్రజాస్వామ్యాన్నీ, ఎన్నికల నిబంధనావళిని గౌరవించని వాళ్లు. పోలీసులకు ఏమి ఆదేశాలు ఇస్తారు. చెడ్డ అదేశాలే ఇస్తారు

ప్రజాస్వామ్యాన్నీ, రాజ్యాంగాన్ని గౌరవించే వాళ్లను చట్ట సభలకు పంపేవిధంగా ప్రజాస్వామిక దేశ భక్తులు, ప్రజా తంత్రవాదులు కృషి చేస్తే పోలీసులు వాళ్లు ఇచ్చే ఆదేశాలు పాటిస్తారు. వాళ్లు ఆదేశాలు పాటించే వాళ్ళే కాని, నిర్ణయాలు చెప్ప గలిగే వాళ్లూ కాదు.

కాబట్టి అప్రజాస్వామిక రాజకీయ పార్టీలు వాటి నాయకులు ప్రజా శత్రువులు. వారిపైన ప్రజలు, ప్రజాతంత్ర వాదులు దేశ భక్తులు, వామ పక్ష వాదులు అంబేద్కరిష్టులు తమ గురిని ఎక్కి పెట్టి ఓడించాలి. దేశాన్ని, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి.

ఈ దేశం లో రాజాకీయ నాయకులు క్యాన్సర్లు అని మాజీ ఎన్నికల కమిషనర్ జె.యం.లింగ్డో అన్నారు.

వాళ్ళను, ఆ రాజకీయలను, మార్చాలి.

అదే మన కర్తవ్యం కావాలి. పోలీసులను తిటుకుంటూ ఉంటే ఏమి ప్రయోజనం. మీరే అధికారంలోకి వచ్చి పోలీసులచేత మంచి పనులు చేయించవచ్చు.

ఆ కృషి చేయాలి.

రాజకీయాలే పరిష్కారాలు.

...

# మేధావులు ఐక్యతతో కృషి చేయాలి

కొంతమంది త్యాగాలు చేసిన మిత్రులు పిలిస్తే జూన్ 22న ఒక పుస్తకావిష్కరణ సభకువెళ్లాను. చూస్తే ఆశ్చర్యం వేసింది. భారత దేశంలోని మేధావులు. ప్రపంచం గుర్తించే మేధావులను ఒక చోట చూసాను.

నాకు ఒక ప్రశ్న వచ్చింది. వీళ్ళందరు కల్సి కొన్నివిషయాల మీద అది సంపూర్ణ అక్షరాస్యతమీద, సంపూర్ణ మద్యపాన నిషేధం మీద, డబ్బు మందు బహుమతులు పంచకుండా ఎలక్షన్లు జరిపించి ప్రజాస్వామ్యాన్ని కాపాడటం కోసం కల్సి పనిచేయవచ్చు.

కల్సి చేస్తే చాలా త్వరగా విజయాలు వస్తాయి.

వాళ్ళకు నష్టాలుకూడా జరగవు. పోలీసులు వీళ్ళమీద చేయి వేస్తే విద్యాలయాలు ఆగి పోతాయి. దేశం వీళ్ళ వెంట ఉంటుంది. ప్రపంచం కూడా కదులుతుంది. ఐక్యరాజ్యసమితి సమితికూడా చర్చిస్తుంది.

ఎందుకు చేయరని అనేది ప్రశ్న. వీళ్ళు ఐక్యంగా ఎందుకు బాధ్యత తీసుకోరు.

ప్రజలపై, విద్యార్థులపై, యువకులపై రైతులపై, కూలీలపై, మహిళలపై ఎందుకు బరువు వేస్తారు. పోలీసులతో లాఠీ దెబ్బలు, జైళ్ళు, కాల్పులు, ఎదురుకాల్పులు. ఇవన్నీ ఎందుకు.

ఆరోజు ఒక పుస్తకవిష్కరణకు కలసిన మేధావులంతా కలసి ప్రజలకోసం కల్సి పని చేస్తే రాజకీయాలు మారి పోతాయీ. ఒక్క ఆరునెలలు చాలు. కలసి పనిచేయాలి. మరల ఒక్కరొక్కరుగా చేస్తే ఏమీ జరగదు. అపుడు వారిచ్చే ఉపన్యాసాలు, వ్యాసాలు, పుస్తకాలు, కవితలు, కథలు మిగులు తాయి.

వీరంతా అంత మేధావులుగా ఎదగడానికి ఈ దేశంలో, ఈ రాష్ట్రాలలో జరిగిన ప్రజా, కార్మిక, మహిళా, శ్రామిక, రైతు, దళిత, బిసి ఉద్యమాలే అని వాళ్లు మరువ కూడదు.

మరి ఎందుకు చేయరు. కారణం ఏమిటి.

ఇది ఎందుకు రాసానంటే నా ఆరోగ్యం కోసం రాసాను. రెండు రోజుల నుంచి నా తలకాయి పగిలి పోతుంది. అందుకే రాసాను.

మార్పుకోసం ఏమయినా చేస్తారని ఆశిద్దాం.

వారు చేసినా, చేయకపోయినా సమాజ చలనం ఆగదు.

Kamu's readings, views and comments June 24th, 2016

---

# ఆత్మహత్యలు వద్దు

మార్క్సిజం ఆధిపత్య కులాల వాళ్ళ బానిసలకు ఒక ఆభరణమైతే, అణచబడ్డ కులాలకు అది ఒక ఆయుధం.

కానీ ఆ ఆయుధాన్ని వారు తీసుకో లేకపోతున్నారు.

కారణాలు చాలా ఉండవచ్చు.

కాని మార్క్సిజం అనే ఆయుధాన్ని అణచబడ్డ కులాలు వాళ్ళు తీసుకోవాలి. మార్పుకొరకు ఉద్యమించాలి.

లేకపోతే జ్ఞానం పొందిన అణచబడ్డ కులాల బిడ్డలు నిరాశలోకి పోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.

మార్క్సిజం వెలుగులో నడవాలి. ఆత్మహత్యలు ఆగి పోవాలి.

ఆత్మహత్యలు చేసుకోకండి.

అమ్మ నాన్నలకు కంటనీరు మిగల్చకండి.

ఆత్మహత్యలు వద్దు.

పోరాటలే ముద్దు.

విప్లవం వర్ధిల్లాలి.

Kamu's readings, views and comments 22. 3. 2017

---

# బహుజనులు బానిసలుగా మారకండి

ఆధిపత్యకులాల వారిలోని తగాదాలు చాలా తాత్కాలికం. మోసం, దుర్మార్గం ఆధిపత్యం శాశ్వతం.

దీనిని గుర్తించి బహుజనులు నడవాలి. బుద్ధుడు మొదలు పెట్టిన ఈ పోరాటం. కొనసాగుతూనే వుంటుంది.

బహుజనులు బానిసలుగా మారకండి. మీరే/మనమే సమసమాజ నిర్మాతలు. ఆలస్యమయిన మీరే/మనమే చేయాలి. వాళ్ళతో కలిసి నడిస్తే మోసం, దుర్మార్గం ఆధిపత్యం బానిసత్వం నేర్చుకుంటాం. అంతే, అదే బ్రతుకు అయిపోతుంది. మార్పు రాదు.

ఆలస్యమయిన మీరే/మనమే చేయాలి.

ఆధిపత్యకులాల వాళ్ళు చేయలేరు నిరూపించబడింది.

మాటలు చెబుతారు. వ్యాసాలు రాస్తారు. ఉపన్యాసాలు ఇస్తారు. రచనలు చేస్తారు. ఉద్యమాలు కూడా చేయిస్తారు. కొంత మంచి చేస్తారు. అంతే . కాని విజయాన్ని అందించలేరు. ఎందుకంటే ఆధిపత్యం సమతను, మమతను, శాంతిని, ప్రగతిని, న్యాయాన్ని పెంచలేదు. అధిపత్యానికి ఆ లక్ష్యం ఉండదు. అది బానిసత్వాన్ని కోరుతుంది.

సత్యాన్ని గ్రహించడంలో ఆలస్యమయింది.
సమత, మమత, శాంతి, ప్రగతి, న్యాయం– వర్ధిల్లాలి.

Kamu's readings, views and comments తేది. 13.3.2017

---

# మార్పుకోసం తలారులు

25 కోట్లమంది తలారులు కావాలి.
రైతులు ఆత్మ హత్యలు చేసుకోవడానికి
ఆర్ధిక విధానాలు అనుసరిస్తున్న పాలకులను
ఉరితీయడానికి,
నాకు 25 కోట్ల ఉరితాళ్ళు కావాలి..
25 కోట్లమంది తలారులు కావాలి.
యువతులను, విద్యార్ధునులను,
ఆత్మ హత్య చేసుకోవాడానికి
కారణమవుతున్న హంతకులను తయారు చేస్తున్న
సినిమా డైరెక్టర్లను, నిర్మాతలను, హీరోలను,
హీరోయిన్లను, మ్యూజిక్ డైరెక్టర్లను,
ఉరితీయడానికి,
దళితులకు, బి.సిలకు,
విద్య లేకుండా చేసి
బానిసలుగ మార్చి
జోగినిలను తయరు చేసిన వాళ్ళకు
ఆత్మ హత్య చేసు కోవడానికి కూడా
ధైర్యాన్నీ, అందించకుండా,
మానసిక వికలాంగులను చేసీ,
డబ్బు, మందు బహుమతులు పంచి
పవిత్రమయిన, పార్లమెంటులను, అసెంబ్లీలను
నాశనం చేస్తున్న
ప్రజాస్వామ్యాన్నీ చంపుతున్న
రాజ్యంగాన్నీ తగల బెడుతున్న
ఆధిపత్య కులస్తులను, వారి బానిసలను
ఉరితీయడానికి
ఇలాంటి వారిని బ్రతకనిస్తున్న
ఆ ముక్కోటి దేవతులను, దేవుళ్ళను
ఉరితీయడానికి,
నాకు 25 కోట్ల ఉరితాళ్ళు కావాలి.

25 కోట్లమంది తలారులు కావాలి.
ఆ 25 కోట్లమంది చస్తే, చంపితే
అపుడే
స్వాతంత్ర్య కోసం అమరులయిన
భగత్ సింగ్, రాజగురు సుఖదేవ్, అల్లూరి
భారత దేశానికి ఒక గొప్ప రాజ్యంగాన్నీ ఇచ్చిన
సామాజిక, సమత మమత ప్రగతి, శాంతి
కోరుకున్న
బాబాసాహెబ్ అంబేద్కర్,
స్వాతంత్ర ఉద్యమానికి నాయకత్వం వహించి
మతోన్మాదుల చేతిలో చని పోయిన
మహాత్మాగాంధీ
సమ సమజం కోసం
అసువులు బాసిన,
నాయకులు, అమరవీరులు
ఆనంద పడతారు .
సమ సమాజం ఆశించిన
గౌతమ బుద్ధుడు,
చార్వాకులు, లోకాయతులు
పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామీ,
మహాత్మా జ్యోతిరావు పూలే
పెరియారు, నారాయణ గురు
ఆనంద పడతారు.
వారి ఆనందాన్నీ చూస్తే
నాకు ఆనందం వేస్తుంది.
సంతోషం వస్తుంది.
అందుకే
నాకు 25 కోట్ల ఉరితాళ్ళు కావాలి.
25 కోట్లమంది తలారులు కావాలి.
Kamu's readings, views and comments 1.8.2015

---

# భూమాత ఆవేదన

నన్ను మీరు కన్నారా సృష్టించారా.
మీరెవరు నన్ను నాశనం చేయడానికి.
నన్ను మీ చెత్త పటాల కాగితాల్లో పెట్టుకొని,
హత్య చేయడానికి మీరెవరు.
నాకు నీళ్ళు పోసి, పెంచి,
మీకు అన్నం పెట్టేటట్లు చేస్తున్న
కూలీలకు, రైతులకు చెందిన దానిని.
మీ చెత్త పట్టాల కాగితాలకు చెందిన దానిని కాను.
మీ దుర్మర్గమయిన వ్యాపార
లావా దేవిలలో నన్ను ఇపుడు బలిచేస్తే,
భవిష్యత్ లో జరిగే నష్టాలకు
మీరే కారకులవుతారు.
భవిష్యత్ తరం మిమ్మల్ని క్షమించదు.
నేను కూడా మిమ్మల్ని నాశనం చేస్తాను.
ఎందుకంటే మీరు నన్ను
మీ చెత్త పట్టాల కాగితాల్లో ఉంచుకొని
నాశనం చేయడానికి ప్రయత్నిస్తున్నారు కనుక.
నా కోసం నిజాయతీగా పోరాటం చేస్తున్న వారందరికి
నమస్సులు.

Kamu's readings, views and comments

---

# 1957లో కేరళ ప్రభుత్వం రద్దు

20.11.2016 నాటి హిందూ లో Feroze biography brings up Indias role in ousting EMS govt. చదివిన తర్వాత అభిప్రాయం రాయలని రాస్తుంటే నాహృదయం లోనించి వచ్చిన వాక్యాలు

ఫిరోజ్ గాంధి ఇందిరాగాంధీ తో Where are the principles of the Congress? Are we going to be dictated by a caste monster we have produced.. అని ఆనాటి కాంగ్రెస్ గురించి అన్నట్లు గానే ఉంది.

నంబు త్రిపాద్ ఎన్నికల ద్వారా వచ్చిన ప్రభుత్వాన్ని నెహ్రూ, ఫిరోజ్ గాంధి పడవేయకూడదు అని చెప్పినా ఇందిరాగాంధీ రద్దు చేయించారు. ఇందిరాగాంధీ మీద కాంగ్రెస్ లోని కుల వాదులు బాగా పని చేసారా. చివరికి తండ్రి, తను ప్రేమించి పెళ్లి చేసుకున్న ఫిరోజ్ గాంధి ప్రజా స్వామిక వాదులు మాట కూడా వినలేదంటే ఏమి జరిగి వుంటుంది. చివరికి ఫిరోజ్ గాంధికి దూరం కూడా అయింది. ఇది 1957 జరిగిన సంఘటన. అపుడు ఇందిరాగాంధీ ప్రధానమంత్రి కావాలనే కోరిక లేదు కదా.

ఆనాటి కేరళ ప్రభుత్వం మహాత్మాగాంధీ బొమ్మలు పాఠశాలలో తీసివేసి మార్క్స , లెనిన్ బొమ్మలు పెట్టడం అది నేరంగా హిందూ సమజం భావించింది. కాంగ్రెస్ పార్టీలోని హిందుత్వ శక్తులు ఇందిరా గాంధిని వాడుకో గలిగాయి. తండ్రి, భర్త దానిని తప్పుగా చూడక పోయిన ఇందిరాగాంధీ చేత ఆ ప్రభుత్వాన్ని కూల గొట్ట గలిగారు.

నా ఇంట్లో ఇప్పటికి మహాత్మాగాంధీ బొమ్మ లేదు. కాని నా లైబ్రరిలో మహాత్మాగాంధీ రాసిన My experiment with truthఉంది

ఆ తరువాత ఇందిరా గాంధీని దేశం కోసం భారత కమ్యునిస్టు పార్టీ ఎమర్జెన్సీ లో మద్దత్తు ఇచ్చి నిలబెట్టడం జరిగింది. ఇతర కమ్యునిష్టు పార్టీలు వ్యతిరేకించినాయి. కాని భారత కమ్యునిష్టు పార్టీ చేసినది. ఈనాటి పరిస్థితులు చూస్తుంటే చంద్ర రాజేశ్వర రావు, డాంగే గార్లు నాయకత్వం లో ఉన్న కమ్యూనిస్టు పార్టీ తీసుకున్న నిర్ణయం  సరి అయినది అనిపిస్తోంది.

ప్రముఖ సోషలిస్ట్ నాయకులు  సురేంద్ర మోహన్ కాంగ్రెస్ పార్టీకి ప్రత్యమ్నాయం ఏర్పడకుండా కాంగ్రెస్స పార్టీ ప్రభుత్వాన్ని పడవేయ కూడదు. పడవేసే పరిస్థితి తీసుకు రాకూడదని అన్నారు. మతోన్మాద భావనలతో నడవలేక 1951

లోనే నెహ్రూ తను ప్రధాన మంత్రిగా ఉండను అని అనేసారు.

నేను కాలేజిలో ఉన్నపుడు చైర్మెన్ మావో మా చైర్మన్ అనే వాడిని. చాలా కాలం మా ఇంట్లో అపుడు భగత్ సింగ్ మార్క్స్, ఎంగెల్స్, లెనిన్, స్టాలిన్, మావో తరిమిల నాగిరేడ్డి, బొమ్మలే ఉన్నాయి. ఇప్పటికీ మహాత్మాగాంధీ బొమ్మ లేదు. పుస్తకాలే వున్నాయి.

కాని ఆనాటి నంబు త్రిపాద్ నాయకత్వంలో ఉన్న ప్రభుత్వం పాఠశాలలో మహాత్మాగాంధీ బొమ్మ తీసి వేయడం, కేరళలో ప్రతి పక్షం లో ఉన్న కాంగ్రెస్ కు ఇబ్బంది ఏర్పడి ఉండవచ్చు. తండ్రి నెహ్రూ, భర్త ఫిరోజ్ గాంధి వ్యతిరేకించ లేదు. ఇందిర గాంధి మహత్మా గాంధి మీద ఉన్న ప్రేమతో కావచ్చు పాఠశాల లో మహత్మా గాంధి బొమ్మ తీసి వేయడం సహించ లేకపోయి ఉండవచ్చు . చివరికి తండ్రి, భర్త వారిస్తున్న కేరళ ప్రభుత్వాన్ని పడ వేయడానికి కారణం అయింది. భర్తకు దూరం అయింది.

చరిత్ర లో ఎన్నో విషాద ఘట్టాలు . విజయాలు కనిపిస్తాయి. ఓటములు కనిపిస్తాయి. గెలుపులు కనిపిస్తాయి మార్పులు కనిపిస్తాయి. ఇదొక నిరంతర సంఘర్షణ. వర్తమానంలో ఆ గుణపాఠాలు తీసుకోవాలి.

ఇపుడు మా ఇంట్లో గౌతమ బుద్ధుడు, భగత్ సింగ్, మహాత్మా జ్యోతి రావు ఫులే అంబేద్కర్, సద్గురు పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామీ ఫోటోలు ఉన్నాయి.

ఇప్పటికీ మా ఇంట్లో మహాత్మాగాంధీ బొమ్మలేదు . అయిన మహాత్మ గాంధీ మహాత్ముడే. వారికి నా నమస్సులు

Kamu’s readings, views and comments

--

# అలహాబాదు హైకోర్టు తీర్పు

ఈనాడు ప్రజల కోసం నిలబడి PIL వేసే బాల గోపాల్ , నారయణ రెడ్డి గారి లాంటి లాయర్లు లేకపోవడం విచార కరం. ఇపుడు ఎంతో అవసరం వుంది. కాని లేక పోవడం కష్టంగా వుంది. మీకేవరయిన తెలిస్తే రాయండి.

బొజ్జా తారకం గారికి ఆరోగ్యం బాగా లేకపోవడం ఏమి చేయాలో తెలియడం లేదు.

అలహాబాద్ హైకోర్టు 18.8.2015న విప్లవాత్మక మయిన తీర్పు నిచ్చింది.

మంత్రులు, శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు సర్పంచ్లు, కౌన్సిలర్లు ఎం.పి.టి.సి, జడ్.పి.టి.సి, ఎం.పి.పి.లు, జడ్.పి.పి. లు, అధికారుల టీచర్లు పిల్లల్ని సర్కారీ స్కూళ్లకే పంపాలని అలహాబాద్ హైకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. ఇది ఒక చారిత్రాత్మకమైనతీర్పు.

ఇలా చేస్తే.. నాయకుల పిల్లలు ఇక్కడ చదువుతుంటే టీచర్లు సక్రమంగా స్కూళ్ళకు వస్తారు. సక్రమంగా చదువులు చెబుతారు. అన్ని సౌకర్యాలు సమకూరుతాయి. ప్రవేట్ స్కూళ్ళు గ్లామర్ ఆటోమాటిక్ గా తగ్గిపోతుంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీ చేసింది. ఇలాగైతే తప్ప వారికి బాధ్యత తెలియదనీ, అప్పుడే పాఠశాలల్లో సౌకర్యాలు పెంచటానికి, వసతులు కల్పించటానికి దృష్టి పెట్టారనేది కోర్టు అభిప్రాయం. ఆరు నెలల్లో ఈ మేరకు చర్యలు తీసుకోవాలనీ, వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇది అమలు కావాలనీ కోర్టు చెప్పింది. ఆరు నెలల తరువాత ఏమేం చర్యలు తీసుకున్నారో కూడా ఒక నివేదిక సమర్పించాలని కూడా ఆదేశించింది. కావున వచ్చే సంవత్సరం నుండి ఉత్తర ప్రదేశ్ గవర్నమెంట్ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు తమ పిల్లల్ని గవర్నమెంట్ స్కూళ్లకే. ఈ విధానం మన తెలుగు తాష్ట్రాలలో, దేశం అంతా అమలు చేస్తే బావుంటుంది కదూ..

ప్రముఖ సోషలిస్టు నాయకులు రామమనోహర్ లోహియా విద్య గురించి చెబుతూ, ప్రధానమంత్రి, ప్రధానమంత్రి అటెండర్ పిల్లలు ఒకే పాఠశాలలో చదువుకొనేటట్లు పాఠశాలలు ఉండాలని కోరుకున్నారు. ఆ ప్రయత్నం నెహ్రూ, అంబేద్కర్ చేసారు.

కాని ఈనాడు ఆ విధంగా లేదు. అందుకే అలహాబాద్ హైకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. ఆ అలహాబాద్ హైకోర్టు విప్లవాత్మక మయిన తీర్పు ను ఉదహరిస్తూ

హై కోర్టులలో, సుప్రీం కోర్ట్ లో పిల్ వేస్తె ఎంతో ఉన్నతమయిన తీర్పులు వస్తాయా. BJP, TDP , TRS , YSRCP ఇంకా ఇతర పార్టీలు చేయవు.

వామ పక్ష పార్టీలు, కాని లోక్ సత్తా, అమ్ ఆద్మీ పార్టీలు వేయగలవని ఆశించాము. కాని వేయలేదు. ఆ పార్టీలు ప్రయోజనం ఏమిటో తెలియదు.

ఎవరయినా సామాజిక స్పృహ ఉన్నవాళ్ళు లాయర్లు ఎవరయినా ముందుకు వస్తే నావంతుగా ఒక వెయ్యి రూపాయలు ఇవ్వగలను. ఇంకా అవసరమయితే మంచి మిత్రులవద్ద తీసుకొని ఇవ్వగలను.

విప్లవాత్మకమైన అలహాబాదు తీర్పు ననుసరించి PIL వేసి విద్యార్థులను విద్యను, పాఠశాలలను కాపాడాలి.

దయచేసి ఆలోచించడి.

మనం ఏమి చేయగలం. FB రాయగలం.. అవి చేయ గలుగుతున్నాం కాని పని కావాలంటే PIL వేయాల్సిందే. అందరు ఆలోచించి సలహాలు ఇవ్వండి. ప్రయత్నిద్దాం.

మన గ్రూప్ లో లాయర్లు ఉంటె ముందుకు రండి. విద్యను పూర్తిగా వ్యాపారం చేసిన దుర్మార్గుల నుండి కాపాడుకుందాం.

అలహాబాదు హైకోర్ట్ న్యాయమూర్తులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాం.

Kamu’s readings, views and comments

---

# ఐలయ్య గారికి సంఘీభావంగా

నా కలం నా బొందలో కూడా రాస్తానే
ఉంటది, ఈ దేశం మారే వరకు.
– కంచె ఐలయ్య

----

ఐలయ్య గారికి నమస్సులు.

వారి మీద పరకాలలో ఆర్య వైశ్యులు చెప్పులు వేసారు. ఇపుడు జైల్లో ఉన్నారు.

ఓ మేధావుల్లరా డబ్బు మందు బహుమతులు పంచె నాయకుల మీద బ్రతికే మేధావుల్లరా. ఐలయ్య గారు నా కలం నా బొందలో కూడా రాస్తానే ఉంటది, ఈ దేశం మారే వరకు. అని రాసారు. మీరు అలా రాయగలరా. చెప్ప గలరా.

ఆధిపత్య కుల మేధావుల్లరా, గీత, మనుధర్మం, రామయణ, మహాభారతం లో శూద్రులను, పంచములను చండాలంగా తిట్టిన తిట్లు, శూద్రులను, పంచములను చదువుకోనియకుండా తిట్టిన రాతలు కనిపిచడం లేదా.

మీరే గనక మేధావులయితే, రచయితలే అయితే శూద్రులను, పంచములను చండాలంగా తిట్టిన తిట్లు, శూద్రులను, పంచములను చదువుకోనియకుండా తిట్టినా రాతలు ఉన్న గీత, మనుధర్మం, రామయణ, మహాభారతం తగలపెట్టి ఐలయ్య గారి పుస్తకం మీద, ఐలయ్య గారి మీద విమర్శలు రాయండి.

ఏమయినా శూద్రులు, పంచములు చదువుకున్నారంటే అది రాజ్యాంగం వలనే జరిగింది. అంతే కాని ఓ మేధావుల్లారా మీ గీత, మనుధర్మం, రామయణ, మహాభారతల వలన కాదు. అధికారంలో హంతకులు, వారి బానిసలు 3 దశాబ్దాలుగా ఉండటం వలన దేశం సంపూర్ణ అక్షరాస్యత సాధించలేకపోవడం జరిగింది.

మహాత్మా గాంధినే చంపిన గాడ్సేలు ఉన్నారు. ఉక్కు మనిషి సర్దార్ వల్లబాయ్ పటేల్ హెూం మంత్రి గా వున్నా గాంధిని కాపాడ లేక పోయారు. అందువలన వచ్చిన మానసిక వత్తిడి తో సర్దార్ వల్లబాయ్ పటేల్ అనారోగ్యానికి గురి అయ్యారు.

ఈ నెలలో మహిళా అనే చూడకుండా గౌరీ లంకేష్ ను చంపేశారు. ఎంతో మంది హేతువాదులను మానవతావాదులను చంపేశారు.

సర్దార్ వల్లబాయ్ పటేల్ హోం మంత్రి గా వుండి తన గురువు గారు గాంధి గారిని కాపాడు కోలేక పోయారు. ఆబాధతో మానసికంగా క్రుంగి పోయారు. విసుగు చెంది నెహ్రూ 1950 లోనే పి. ఎం. గా చేయలేక పోతున్నాను రాజీనామా చేస్తానని అంటే వద్దని కొనసాగేటట్లు చేసారు. బాబా సాహెబ్ అంబేద్కర్ బుద్దిజం లోకి వెల్లి పోయారు.

ఐలయ్య గారు మీరు నా కలం నా బొందలో కూడా రాస్తానే ఉంటది, ఈ దేశం మారే వరకు. అని గొప్ప ప్రకటన చేసారు.

డబ్బు మందు బహుమతులు పంచే నాయకుల మీద, గీత, మనుధర్మం, రామయణ, మహాభారతంలో శూద్రులను, పంచములను చండాలంగా తిట్టిన తిట్లు, శూద్రులను, పంచములను చదువుకోనియకుండా తిట్టిన రాతలు పై ఏ మాత్రం రాయలేని మేధావులున్న దేశంలో హత్యలు జరుగుతూనే వుంటాయి.

ఇదొక విషాద భారతం.

శూద్రులు, పంచములు పూర్తిగా చదువుకొనే వరకు వీళ్ళ హత్యలు కొనసాగుతూనే వుంటాయి. జాగ్రత్తలు తీసుకోవాలి.

రాజ్యాంగం బ్రతికే హక్కు నిచ్చింది.

మీరు బ్రతకాలనుకుంటే జైల్లో ఉండటమే సరి అయినది.

గౌరీ లంకేష్ కూడా జైల్లో ఉంటే బ్రతికి ఉండేది అనిపిస్తోంది. వారి అతి విశ్వాసం వారి హత్యకు దారి తీసింది. వారు చనిపోయిన తరువాత హిందూ మేధావులు చాలా రాస్తారు. విశ్లేషణలు చేస్తారు.

రాజ్యాంగం బ్రతికే హక్కు నిచ్చింది.

మీరు బ్రతకాలనుకుంటే జైల్లో ఉండటమే సరి అయినదని పిస్తోంది. మమ్మల్ని కూడా జైల్లో పెడతామంటే మేము జైల్లోనే ఉంటాము.

ఇపుడు నాకు
శివసాగర్ గారి కవిత్వం గుర్తుకొస్తుంది.
“తెగిపడిన శంభూకుని
శిరస్సు సింహ గర్జన
చేస్తున్న యుగమిది.
తెగి పడిన ఏకలవ్యుని

బొటన వ్రేలు చరిత్ర తిరగ
రాస్తున్న యుగమిది."
నేను జోగిని బిడ్డల కన్నీళ్ళు చూసి రాసిన కవిత కూడా నాకు జ్ఞాపకం వస్తుంది.
"మావి కన్నీళ్లు కావు తుపాకులు.
అందుకే అడుగుతున్నాం,
మాకు తుపాకులు కావాలని ."
ఐలయ్య గారు
మీరు బ్రతకాలనుకుంటే జైల్లో ఉండటమే సరి అయినదని పిస్తోంది. మమ్మల్ని కూడా జైల్లో పెడతామంటే మేము జైల్లోనే ఉంటాము.
రాజ్యాంగం వర్ధిల్లాలి.
రాజ్యాంగ వ్యతిరేకులు నశించాలి.
డబ్బు, మందు, బహుమతులు పంచే నాయకులు, వారి బానిసలు నశించాలి.
ఆధిపత్య కులస్తులు వారి బానిసలు నశించాలి.
మను ధర్మం నశించాలి.
విప్లవం వర్ధిల్లాలి.
జోహార్ అమర వీరులకు. జహార్.
Kamu's readings, views and comments

---

# ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడాలి

కృష్ణ, గుంటూరు జిల్లలలో దాదాపుగా 90 శాతం భూమి అగ్ర కులస్తుల చేతిలోనే ఉంటుంది. ముఖ్యంగా కమ్మ భూస్వాముల చేతిలోనే ఉంటుంది. పట్ట కాగితాలు వాళ్ళ చేతిలో వుంటాయి. పశ్చిమబెంగాల్ ప్రభుత్వం అమలుచేసిన కౌల్దార్ చట్టాలుకాని, భూ పరిమితి చట్టాలు కాని ఆంధ్రప్రదేశ్‌లో అమలుకాలేదు. అమలుకావు కూడా. ఎందుకంటే అన్నిపార్టీల నాయకులు టిడిపి , వై.ఎస్.ఆర్ సి పి, బిజెపి , కాంగ్రెస్, లోకసత్తా, ఆప్ , చివరికి కమ్యునిష్టు పార్టీల నాయకులతోసహా వారే కాబట్టి అమలు చేయరు. అమలు కోసం విజయ వంతం అయేవరకు పోరాటాలు చేయరు

కమ్మ భూస్వాముల కుటుంబాలు 3దశాబ్దాలుగా అభివృద్ధి అవడానికి ఆ భూములు ఉపయోగ పడినాయి. వారిపిల్లలు ఎక్కువమంది ఇతరదేశాలలో స్థిరపడటం, వ్యయసాయేతర రంగాలలో అభివృద్ధి అవడం జరిగింది. భూములు కౌలుకు ఇవ్వడం చేస్తూ వచ్చిన సొమ్మును తీసుకోవడమ జరిగింది. అసలు వారికి ఆ కౌలు కూడా అవసరం కూడాలేదు. ఎందుకంటే బాగానే అభివృద్ధి అవడం జరిగింది. ఏవో కొన్ని కుటుంబాలు వ్యయసాయం చేస్తూ జీవిస్తున్నారు. అందువలన ఎక్కువమంది ఇపుడు ఆ పట్టా కాగితాలు ప్రభుత్వం చేతిలో పెట్టి డబ్బులు తీసుకోవడం ఇచ్చిన పాకేజి తీసుకోవడం జరిగింది. అన్ని పార్టీల నాయకులు కూడా తీసుకున్నారు ఇంకా పార్టీల ఆఫీసులకు కూడా స్థలాలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడం జరిగింది.

ఇది వాస్తవం. వ్యయసాయన్ని వద్దను కోవడం సరి కాదు. ముఖ్యంగా ప్రభుత్వం ఆ విధంగా ఆలోచించడం సరి కాదు. అలా అయితే తిండి ఎట్లా?

ఇంకా ప్రభుత్వం ఆ భూములమీద పని చేసిన జీతగాండ్లు, వృత్తి దారులు, కౌలు దారులు, వ్యయసాయ కూలీలు నిమ్న కులస్తులు వారి పని గురించి వారి ఆత్మ గౌరవం గురించి పట్టించుకోవడం జరగలేదు. యు.పి.ఎ ప్రభుత్వం లో ఉన్న కొంత సామజిక స్పృహ కలిగిన వాళ్ళు 2013 లో మంచి చట్టం చేసారు. దానిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పట్టించుకోలేదు . అంతే కాదు కేంద్ర ప్రభుత్వం నియమించిన శివరామ కృష్ణన్ కమిటీ ఇచ్చిన రిపోర్ట్‌ను అసలు పట్టించుకోలేదు. ఒక ప్రభుత్వం ఇలా చేయడం సరి కాదు.

ఏదో ఒక వ్యాపార వేత్త, ఏదో కులపోళ్ళు చేసారంటే సరే కాని ప్రభుత్వమే ఈ విధంగా చేయడం సరి కాదు. వాళ్ళ సామాజిక వర్గం అధికారంలో ఉంది కౌల్

దారు చట్టం అమలు చేయకుండా, అమలు కానీయకుండా, పట్టా కాగితాలు చేతిలో పెట్టుకొని ఇతర సామజిక వర్గాల ప్రజలకు ఆత్మగౌరవం లేకుండా చేయడం వారికి ఉపాధి లేకుండా చేయడం, దుర్మార్గం. దీనికి కారణం అన్ని పార్టీల నాయకులు ఆ సామజిక వర్గానికే చెందిన వారు కావడం వలన సామాజిక కోణం అర్ధం కావడం లేదు. అందుకే 2013 చట్టాన్ని, శివరామ కృష్ణన్ రిపోర్ట్ ను ప్రక్కన పెట్టిన పెద్దగా పట్టించు కోలేదు. అందువలన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి భూ సేకరణ సులభం అయిపోయింది .

కాని ఇది సరి కాదు.

బెంగాల్‌లో కౌలుదారు చట్టం అమలు చేయడం వలన భూమి అందరి చేతిలో ఉంది. వారి జీవనాధారం భూమి. అందువలన ప్రతిఘటన వచ్చింది.

తెలంగాణాలో  జరుగుతున్న భూ సేకరణ కూడా ప్రజల నుంచి వ్యతిరేక తకు కారణం వారి జీవనాధారం భూమి.

అందుకనే ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వం చేసిన 2013 చట్టం ప్రకారం భూసేకరణ చేయడం సరి అయినది. అంతే కాని వ్యాపారవేత్తలాగా చేయడం సరి కాదు.

ప్రజలకు ఇతర సామాజిక వర్గ ప్రజలకు, గ్రామీణ పేదలకు, వృత్తి దారులకు విచారాన్ని మిగల్చడం సరి కాదు. మన ప్రియమయిన రాజ్యంగ స్ఫూర్తికి వ్యతిరేకం.

దీనిని నిజమైన దేశభక్తులు, ప్రజాతంత్ర వాదులు, దళితులు, బీసిలు, కూలీలు, గ్రామీణ పేదలు, కార్మిక వర్గం ప్రజలు అధ్యయనం చేసి 2013 భూ సేకరణ చట్టం ప్రకారమే భూసేకరణ జరుపుటకు ఆందోళనలు చేయాలి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కౌల్ దారు చట్టం అమలు చేయలేదు కాబట్టి, చంద్రబాబు నాయుడు ప్రబుత్వం చేసిన భూసేకరణ కౌల్ దారు చట్ట వ్యతిరేక మయినది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శివరామ కృష్ణన్ రిపోర్ట్ ప్రకారమే రాజధానిని నిర్మించాలి. అంతే కాని వ్యాపారం, టెండర్ల ఓపెనింగ్ చేయడం కాదు ప్రభుత్వాలు చేయాల్సింది. ప్రజలకు ఆత్మా గౌరవ జీవితాల్ని అందించాలి.

దీనిపై చర్చిస్తారని ఆశిస్తున్నాను.

Kamu's readings, views and comments

# చైతన్యమూర్తి

నేను
నా బొటన వ్రేలును కోల్పోయిన ఏకలవ్యుడిని,
తలకాయ తీయబడిన శంభూకుడ్ని,
దొంగ దెబ్బతో చంప బడిన వాలిని,
ముక్కు చెవులు కోల్పోయిన శూర్పణఖను,
చదువుకు దూరంగా నెట్టబడిన బహుజనుడ్ని,
కారంచేడు చుండూరు, లక్షింపేట... మృత వీరుడ్ని,
దోపిడీ కులస్తుల దాడికి బలి అయిన పూలన్ దేవిని,
స్కాలర్ షిప్ కోసం పోరాడి హైదరాబాద్ యూనివర్సిటీలో
కుమిలి కుమిలి ఆత్మహత్య చేసుకున్న వేముల రోహిత్ ను
మూక దాడిలో చంపబడిన బహుజనుడ్ని,
ప్రభుత్వ అప్రజాస్వామిక చర్యలతో మాసికంగా చచ్చి పోతున్న కశ్మీర్డ్ని,
దోపిడీ కులాల వాళ్ళ చేత దోపిడీకి గురికాబడి
ఏడుస్తూ బ్రతుకుతున్న బహుజనుడ్ని,
చివరికి పోరాటం చేస్తామని చేస్తుంటే
మీ ఆధిపత్య కళ్లకు
నేనొక ఉగ్రవాదిని
అవును నేనొక ఉగ్రవాదిని.
గౌతమ బుద్ధుడు
సద్గురు పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి,
మహాత్మా జ్యోతి బా పూలే,
భగత్సింగ్, రాజగురు, సుఖదేవ్
సావిత్రి బాయ్ పూలే,
బాబా సాహెబ్ అంబేద్కర్
కోరుకున్న
సమసమాజ స్థాపనకై, సామాజిక న్యాయ స్థాపనకై,
రాజ్యాధికారం సాధనకై,

నడుం బిగించిన
పిడికిలి బిగించిన
చైతన్య మూర్తిని.

మీ  దృష్టిలో
ఉగ్రవాదిని
కానీ నేనొక మార్పును.
మావి కన్నీళ్ళు కావు
తుపాకీ గుండ్లు
మావి ఆవేదనలు కావు
అణుబాంబులు
Kamu’s readings, views and comments

తేది. 15. 08. 2019

---

# మానవాభ్యుదయ రచనా శిల్పి శ్రీ వేల్పూరి

సాహిత్యబ్రహ్మ డా॥ వాసిలి వెంకట లక్ష్మీ నరసింహారావు, రిటైర్డ్ డైరెక్టర్, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ

జిజ్ఞాస తరంగాలు వివిధ వ్యాసముల సంపుటి. ఒకటి, రెండు, మూడు నానీ పద్ధతిలో వ్రాసిన కవితలు కూడా ఉన్నాయి. రచయిత శ్రీ వేల్పూరి కామేశ్వరరావు రైల్వేశాఖలో 1976 నుంచి ఉద్యోగం చేస్తున్న బాధ్యత తెలిసిన వ్యక్తి. అఖిలభారత రైల్వే ఉద్యోగుల సంఘాలకు జోనల్ కార్యదర్శిగా బాధ్యత నిర్వహిస్తూ ఆయా సందర్భాలలో బాధితుల సమస్యా పరిష్కారానికి అవసరమైన రచనలు చేసి పత్రికలలో ప్రచురింపచేస్తున్న ఆదర్శజీవి. విశాలాంధ్ర, వార్త, ఉదయం, ఆంధ్రజ్యోతి, ఆంధ్రభూమి, సూర్య మొ॥లైన ప్రసిద్ధ పత్రికలలోనే కాక ఉపాధ్యాయ, వీక్షణం, జనపదం, విశ్వభారతి వంటి విశిష్ట సంచికల్లో కూడా వేల్పూరి వ్యాసాలు ప్రచురితమైనాయి.

అన్నట్లు సౌజన్య సంచికలో 1978 జూన్ మాసంలో ప్రచురితమైన నేటి కళారూపము వ్యాసం చలనచిత్ర వ్యవస్థలో రావలసినన మార్పులను చూసిస్తుంది సౌజన్య పత్రిక సంపాదకులు బుద్దిరాజు రాజభూషణరావు, ప్రచురణకర్త శ్రీ దుర్గారాజు రంగారావు వేల్పూరి వ్యాసాన్ని జిజ్ఞాసతరంగాలు అనేశీర్షిక తో ప్రచురించారు. ఆ శీర్షిక వేల్పూరి వారికిఎంతో సమంజమనిపించిందట. అందువలనే ఈ గ్రంథంలోని వ్యాసాలన్నిటికి కలిపి జిజ్ఞాస తరంగాలు అనే శీర్షిక పెట్టి ప్రచురించటం జరిగింది. ఈ విషయాన్ని తన ముందుమాటలో కూడా వ్రాశారట. ఈ వ్యాస సంపుటకి ఇది రెండవ ముద్రణ. ప్రథమ ముద్రణ జనవరి2007లో జరిగింది. ఒక మూడేళ్ళలో గ్రంథం పునర్ముద్రణకు వచ్చిందంటే పాఠకులను ఇదిఎంతగా ఆకర్షించిందో తెలుస్తుంది.

ఇంతకు జిజ్ఞాస అంటే తెలుసుకొనవలెననే కోరిక. ఈ కోరిక ఉంటేనే కొత్త విషయాలు తెలుస్తాయి. అందులో ఈ పుస్తకంలోని వ్యాసాలన్ని సమస్యలతో సతమతమైపోతున్న బడుగు జీవులను ఉద్ధరించి, పురోగమింప చేసేందుకే ఉద్దేశించబడినవి. శ్రీ వేల్పూరి కామేశ్వర రావు కు 25 ఏళ్ళ వయస్సులోనే ఈ ఉ ద్యమ స్ఫూర్తి కలగడం, సమస్యల పరిష్కారముతో పురోగిమించాలనే కఠోర దీక్ష రచనలన్నింటిలోనూ కనిపిస్తుంది. గ్రంథానికి ముందు మాటలో ఈయన పలికిన రెండు వాక్యాలు గుర్తుంచుకోవాలి. అందులోనే వీరి స్వభావం, కార్యదీక్ష స్పష్టమౌతాయి.

“నేను రచయితను కాను. కాని వ్రాయకపోతే కడుపుమండుతుంది. మెదడు

చిట్లుతుంది."

"కొనసాగుతున్న అన్యాయాలపై మౌనంగా ఉండలేక వ్రాసినవే నా యీ వ్యాసాలు."

కేవలం రచయితగానే కాక పత్రికా సంపాదకుడుగా కూడా "రైల్‌శక్తి" అనే పత్రిక నిర్వహించారు శ్రీ వేల్పూరి. అందులో ప్రచురితమైన వ్యాసాలు దాదాపు పది, ఈ సంపుటిలో ప్రచురితమైనాయి.

మానవ హక్కులను కాపాడాలి. అమరవీరుల ఆశయం కావాలి, కార్మికులకు స్ఫూర్తి, సమ్మె హక్కు లేదంటే మిగిలేది బానిసతనమే. రైల్వే రక్షణకు సమైక్యంగా పోరాడాలి. శ్రామికుల దీక్షా దినం మేడే. మేడే సందేశం విప్లవ దీక్ష.

ఇక స్త్రీల పట్ల కొనసాగుతున్న వివక్షను తొలగించడానికి తీసుకోవలసిన చర్యలను గూర్చి సమాజంలో స్త్రీ అనే వ్యాసంలో స్పష్టం చేశారు వేల్పూరివారు. దక్షిణ మధ్య రైల్వే మహిళా సంక్షేమ వ్యవస్థ గుంటూరు విభాగపు సావనీర్‌లో ఈ వ్యాసం ప్రచురింపబడింది. (ప్రస్తుత గ్రంథం 18,19 పుటలు.)

భారత విప్లవోద్యమంలో విలీనమైన స్మెడ్లీ(పుట 47-49) అమెరికన్ మహిళ, గొప్ప స్త్రీ స్వేచ్ఛావాది.

"మమ్మల్ని కాపాడండి" అనే వ్యాసం దళితులొస్తున్నారు జాగ్రత్త అని హెచ్చరిస్తుంది.

శ్రీ వేల్పూరి గారు ప్రజాకవి జాషువా పద్యం కూడా గుర్తు చేశారు.

ఈ అభాగ్యుని రక్తంబు నా హరించి
ఇనుప గజ్జెల తల్లి, జీవనము చేయు
కొసరి బుస గొట్టు నా తని గాలి సోక
నాల్గు పడగల హైందర నాగరాజు

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసిన దుర్ఘటన గుర్తుకు తెచ్చి సంఘ సంస్కరణ ప్రబోధం చేశారు శ్రీ వేల్పూరి. విద్యార్థులపట్ల మన కనీస బాధ్యత, అమలుకాని విద్యహక్కు దేశానికి ముందడుగు కాదు. చదువులు త్యాగం చేసి విద్యార్థులు ఓట్ల కోసం లంచాలిచ్చే పెద్ద మనుషులు ఆదరించకూడదు. ఈ మొదలైన అనేక విషయాలను వేల్పూరి వారు ఉద్యమస్ఫూర్తితో ప్రస్తావించారు. తల్లిదండ్రులారా జాగ్రత్త అని హెచ్చరిస్తూ బాలబాలికల భవిష్యత్ క్షేమాన్ని కాపాడే ప్రయత్నం చేశారు.

సద్గురు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామిని కమ్యూనిజం దార్శనికుడుగా ప్రస్తావించటం, శ్రీఇంద్రవెల్లి రమేష్ వంటి అనుభవజ్ఞులైన పాత్రికేయుల దృష్టికి

విలక్షణంగా కనిపించినా బ్రహ్మేంద్రుని సూక్తులను – బీద ధనవంతులను ఒకటిగా అయ్యే యోగంకూడా వస్తుందనే భావన 17వ శతాబ్దం నాటికి విశిషమైంది. 19,20 శతాబ్దాలనాటి కమ్యూనిస్టు సిద్ధాంతాల్లో ఈ భావం సుప్రసిద్ధమైందే. కుల మతాలకతీతమైన విశ్వమానవ సౌభ్రాత్రం వీరబ్రహ్మేంద్రుని సిద్ధాంతంలో ప్రధానంశమే. హరిజనుడైన కక్కయ్య, మహమ్మదీయుడైన సిద్దయ్య ఆయన మారు శిష్యులు కావటం ఆ సిద్ధాంతాచరణ ఫలమేకదా.

ఇటువంటి విశాల దృక్పదంతోనే శ్రీ వేల్పూరి ఈ వ్యాసాలు వ్రాయడం జరిగింది. వీరన్నట్లు వీరి జ్ఞానం భవిష్యత్తును సృష్టిస్తుంది సూచిస్తుంది.

జోగినులు, మాతంగులు, దేవదాసీలు కన్న బిడ్డల బ్రతుకు తెరువు గుర్తుకు వస్తే వేల్పూరి వంటి సంస్కర్తల కన్నీళ్ళాగవు. ఆవేశం కట్టలు తెగుతుంది. అందుకే అంటాడు 'మావి కన్నీళ్ళు కావు తుపాకులు'.

ఈ విశిష్ట గ్రంథాన్ని తన పసి వయస్సులోనే కన్నుమూసిన కన్నతల్లి శ్రీమతి సుబ్బమ్మ గారికి, సమత, మమత, ప్రగతికాంక్షులైన అమర జీవులకు, నిరంతర శ్రమజీవులైన శ్రామికులకు అంకితం చేయడం ఎంతో సముచితంగా ఉన్నది.

గ్రంథాన్ని పరిచయం చేసిన మేధావులు డా॥ దార్ల వెంకటేశ్వరరావు, శ్రీ కొత్తపల్లి రవిబాబు, శ్రీ మంచెళ్ళ సోమశేఖర రావు, శ్రీ నగ్నముని, శ్రీ మాణిక్యం గారలు అవశ్యం, అభినందనీయులు. గ్రంథం సృజన ప్రచురణ కావడం కూడా సార్థకమే.

గ్రంథం చివరి అట్టపైని శిలాశిల్పి స్వయంగా తన రూపుతోనే ఉలితో మలుచుకోవడం గ్రంథ రచనా శిల్పి శ్రీ వేల్పూరి కామేశ్వర రావు గారిని స్ఫురింపచేస్తుంది. ప్రతి ఒక్కరు చదువవలసిన పుస్తకం జిజ్ఞాస తరంగాలు.
(నోట్. 23.1.2011న హైదరాబాదులో సెంట్రల్ లైబ్రరీలో జిజ్ఞాసతరంగాలు పుస్తకావిష్కరణ సభలో పుస్తకాన్ని ఆవిష్కరిస్తూ వారు వ్రాసి చదివిన వ్యాసం ఇది)
Kamu's readings, views and comments

---

# భారం మోయాల్సిందే....

బ్యాంకు అప్పులు ఎవరు ఎగగొడతారు- అగ్రకులస్తులు. అగ్రకుల నాయకులు

డబ్బు, మందు, బహుమతులు ఎవరు పంచుతారు. అగ్రకులస్తులు, అగ్రకుల నాయకులు వాగ్దానాలు, చేస్తూ మోసం చేసేది ఎవరు- అగ్ర కులస్తులు, అగ్రకుల నాయకులు. గ్రామాలు విద్యావంతంకాకుండా ఎవరు చేస్తారు- అగ్రకులస్తులు. అగ్రకులనాయకులు.

వైద్యం అందరికిలేకుండా చేస్తున్నది- అగ్రకుల నాయకులు.

ప్రభుత్వపరిశ్రమలు మూత వేస్తున్నది- అగ్రకులనాయకులు.

మందు షాపులు ఎవరు నిర్వహిస్తారు- అగ్రకుల నాయకులు.

ప్రశ్న పత్రాలు ఎవరు లీకు చేస్తారు- అగ్రకులస్తులు, అగ్రకుల నాయకులు

చెత్త సినిమాలు ఎవరు తీస్తారు- అగ్ర కులస్తులు, అగ్రకుల నాయకులు.

వైద్యాన్నీ వ్యాపారం చేసింది ఎవరు- అగ్ర కులస్తులు, అగ్ర కుల నాయకులు.

మరి ప్రజాస్వామిక, వామపక్ష, అగ్రకుల నాయకులు ఏమి చేస్తున్నారు. వీరు వాళ్ళదగ్గరకు వెళ్లి పుస్తకాల షాపులు, పేపర్లు, టివి, పార్టీఆఫీసులు, పార్టీలకార్యకర్తలకు పోషించుకోవాడానికి, మీటింగులకు, మహాసభలకు, ఊరేగింపులకు, సంతాపసభలకు, సంస్మరణసభలకు, చందాలు తెచ్చుకొంటూ, వాటిని నిర్వహిస్తూ, అసెంబ్లీలో పార్లమెంట్లో పార్టీసభ్యులులేకుండా చేసుకొంటూ విప్లవం వర్ధిల్లాలి, సోషలిజం కావలి అంటూ జీవితాలని గడు పుతుంటారు. వీళ్ళ వద్ద నిమ్నకులస్టులు ఆత్మాగౌరవం చంపుకొంటూ ప్రశ్నలు చంపుకొంటూ జీవిస్తుంటారు

ఇందువలన నిజమయిన వామపక్షవాదుల పైన, అంబేడ్కరిష్టులపైన మోయాలేని భారం పడింది. అంబేద్కర్ చేసినకృషికన్నా ఎక్కువ చేయాల్సిఉంది.

బోధించు..... పోరాడు..... నిర్మించు అన్న బాబాసాహెబ్అంబేద్కర్ బోధనలు తీసుకొని ప్రజాస్వామ్యాన్నీ కాపాడుకోవడానికి కృషిచేయాలి. సమసమాజాన్నీ, నిర్మిచుకోవాడానికి కృషి చేయాలి. దుర్మార్గామయిన అగ్రకులస్తులయిన పోరాటం చేయాలి. తప్పదు. భారం మోయల్సిందే.

Kamu’s readings, views and comments

# సారా వ్యతిరేక ఉద్యమకారిణి దూబగుంట రోశమ్మ

సారా వ్యతిరేక ఉద్యమకారిణి దూబగుంట రోశమ్మ గారు 7.8.2016న నెల్లూరు జిల్లా కనిగిరి మండలం తూర్పు దూబగుంటలో కన్నుమూశారు. ఆమె వయసు 93 సంవత్సరాలు. కిడ్నీ వ్యాధితో, ఆర్థిక స్తోమత లేని పరిస్థితుల్లో వైద్యానికి దూరమయి చనిపోయారు. మనదేశం లో ఇదొక విషాదం.

1990ల్లో సారా వ్యతిరేక ఉద్యమం ఉప్పెనగా మారడానికి రోశమ్మ గారే కారణం. నెల్లూరు జిల్లాలోని దూబగుంట నుంచి ఆమె 1992లో పూరించిన సారా వ్యతిరేక ఉద్యమ శంఖం తరువాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అంతటా విస్తరించింది. ఈ క్రమంలో ఆమెకెన్నో అడ్డంకులు ఎదురయ్యాయి. సారా మాఫియా ఆగడాలు, పోలీసు కేసులు, పెద్దల బెదిరింపులెన్నింటినో తట్టుకుని ఉద్యమంలో ముందుకుసాగారు. జిల్లాలోనేగాక రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి మహిళల్లో చైతన్యం తీసుకొచ్చారు. 1994నాటి ఎన్నికల సందర్భంగా టీడీపీ అధికారంలోకొస్తే సంపూర్ణ మద్యనిషేధం అమలు చేస్తానని ఆనాటి టీడీపీ అధినేత ఎన్టీఆర్ ప్రకటించడానికి రోశమ్మ ఉద్యమమే ప్రధాన కారణం. ఇచ్చినమాట ప్రకారం 1995 జూన్ 1నుంచి సంపూర్ణ మద్యనిషేధం అమలుచేస్తున్నట్లుగా ప్రకటిస్తూ ఎన్టీఆర్ తొలి సంతకం చేశారు. ఈ నిషేధం 1997 మార్చి వరకు కొనసాగింది. చంద్రబాబు అధికారపగ్గాలు చేపట్టాక మద్యనిషేధాన్ని ఎత్తివేశారు.

ఇది చంద్రబాబు నాయుడు చేసిన దుర్మార్గమయిన చర్య.
ఈనాడు తెలుగు రాష్ట్రాలలో మద్యం ఏరులయి పారుతుంది.
బడులు ఎక్కువ లేవుగాని మద్యం షాపులు ఎక్కువ వున్నాయి.
మద్యపాన వ్యతిరేక ఉద్యమాలు జరుగుతున్నాయి. ఇంకా జరగాలి.
మద్యం బందు కావాలి.
సంపూర్ణ అక్షరాస్యత సాధించాలి.
జోహార్ సార వ్యతిరేక ఉద్యమకారిణి రోశమ్మ జోహార్.
మద్యపాన వ్యతిరేక ఉద్యమాలు వర్ధిల్లాలి.
ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి
కామేశ్వరరావు, అధికార ప్రతినిది, ఇండియన్ లేబర్ పార్టీ (అంబేద్కర్, పులే)

---

# రిజర్వేషన్లు ఎందుకు?

**ఇలా వ్రాయవలసి వస్తున్నందుకు క్షమాపణలతో**

ఒరే మీరందరూ కల్సి,

ఓట్ల కోసం అధికారం కోసం,

డబ్బు, మందు, బహుమతులు పంచుతూ .

ప్రజాస్వామ్యన్నీ, చంపేస్తున్న,

రాజ్యాంగాన్నీ చెత్త బుట్టలో పారేస్తున్న

దొంగ వెధవల్ని నరకండిరా.

వారి తలకాయల్ని

పార్లమెంట్ అసెంబ్లీల గుమ్మాలకి

గుమ్మడి కాయలు కట్టినట్లు కట్టండిరా.

ఆ పని మేము చేయం.

మీరే చేయండి.

మీరే చేయాలి.

మీ దొంగ వెధవలె

ఓట్ల కోసం, అధికారం కోసం

డబ్బు, మందు, బహుమతులు పంచుతున్నారు.

మా ప్రియమైన అంబేద్కర్ రాసిన రాజ్యంగాన్నీ చెత్త బుట్టలో వేస్తున్నారు.

రిజర్వేషన్లు సమీక్ష జరపాలని

ఒరే దొంగ వెధవల్లారా

ముందు మీరు ఆ పని ఎపుడు చేస్తారో చెప్పండిరా.

ఒరే దొంగ వెధవల్లారా

నేను రిజర్వేషన్ ద్వారా ఉద్యోగం సంపాయించలేదు.

నేను రిజర్వేషన్ ద్వారా ప్రొమోషన్ పొందలేదు.

అయిన రిజర్వేషన్ ఉండాల్సిన అవసరం ఉందనే అంటాను

దానికి కారణం

ఆ దొంగ వెధవల వల్లనే

అందుకే .

వారి తలకాయల్ని పార్లమెంట్ అసెంబ్లీల గుమ్మాలకి

గుమ్మడి కాయలు కట్టినట్లు కట్టండిరా.

అపుడు ఒప్పుకొంటాము మీ నిజాయతీని.

ఒరే!

శూద్రుడు బ్రాహ్మణున్ని పేరుపెట్టి పిలిస్తే

అతని నోట్లో మండుతున్న 10 అంగుళాల యినుపకద్రును దోపాలి(మనుధర్మశాస్త్రం 8:27)

విలువిద్య నేర్చుకొంటే

నా వేలు కోస్తారురా.

ధ్యానం చేస్తుంటే నా తలకాయి తీస్తారురా.

వేదం వింటే చెవిలో సీసం పోస్తారురా.

చదువుకొంటే చంపేస్తారు రా.

ఒరే దొంగ వెధవల్లారా

మీ దుర్మార్గమయిన చరిత్రను

మరచి పోవాలిరా.

ఎపుడయిన

తప్పు అయింది క్షమించండి

అన్నారురా.

దుర్మర్గుల్లారా.

వర్తమానంలో ఏమి చేస్తున్నారురా.

ప్రజాస్వామ్యాన్నీ చంపేస్తూ

మా ప్రియమయిన బాబా సాహెబ్ అంబేద్కర్

రాసిన రాజ్యంగాన్నీ

మీరే రాయించుకొని

ఇపుడు

తగల బెడుతున్న

దొంగ వెధవల్లారా

మీరు మాకు

ఈ దేశానికీ పట్టిన చీడ పురుగులు.

భ్రష్టాచారులు.

ఒరే దొంగ వెధవల్లారా

రిజర్వేషన్లకు కారణం మీ మను ధర్మ శాస్త్రం

దానిని తగలపెట్టండి రా.

డబ్బు, మందు, బహుమతులు పంచుతూ .

ప్రజా స్వామ్యన్నీ, చంపేస్తున్న,

రాజ్యంగాన్ని చెత్త బుట్టలో పారేస్తున్న

దొంగ వెధవలను నరకండిరా.

వారి తలకాయల్ని

పార్లమెంట్ అసెంబ్లీల గుమ్మాలకి

గుమ్మడి కాయలు కట్టినట్లు కట్టండిరా.

అపుడు ఒప్పుకొంటాము మీ నిజాయతీని, మీ ధైర్యాన్నీ.

చేస్తారా. చేయండి.

చేసి చూపించండి.

అపుడు రిజర్వేషన్లు

అడిగిన వారి తలకాయిలు తీసివేయండి.

ఓకే

కాము. భారతీయుడు.

Workers Party-For Change June 8,2015

---

# అమరవీరుల ఆశయాన్ని

నేను

తెగిపడిన ఏకలవ్యుని బొటన వేలును,

వర్ణాశ్రమ ధర్మాలపై పోరు సల్పిన గౌతమ బుద్ధుడిని నేను

సామాజిక న్యాయం, సోషలిజం వస్తుందని ప్రకటించిన

సద్గురు పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామిని నేను

అందరికి చదువు ఉండాలని పాఠశాలలను నెలకొల్పి విద్యనందించిన

మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిబాయ్ పూలేను నేను

సోషలిజం కోసం ప్రజాస్వామ్యం కోసం అమరులైన

భగత్ సింగ్ రాజగురు సుఖదేవ్ లను నేను

సామాజిక న్యాయం కోసం, సోషలిజం కోసం ప్రజాస్వామ్యం కోసం కృషి చేస్తూ దేశానికి

గొప్ప రాజ్యాంగాన్ని అందించిన బాబా సాహెబ్ అంబెద్కర్‌ను నేను

కారంచేడు, చుండూరు, పదిరి కుప్పం లక్షింపేట.. మృతవీరుల రక్తాన్ని నేను

శ్రమజీవుల చెమట చుక్కను నేను

శ్రామిక వర్గాన్ని  సోషలిజం కోసం నడిపిన శంకర్ గుహ నియోగిని నేను

కళలు ప్రజాలకోసమే నని జీవిస్తూ మరణించిన ప్రజకళాకారుడు సఫ్దర్ హష్మీని నేను

సమత కోసం మమత కోసం న్యాయంకోసం

కృషి చేస్తూ అమరులయిన వారి ఆశయాన్ని నేను

---

# అమరవీరుల స్ఫూర్తితో ముందుకు నడవాలి

ధరల పెరుగుదల కనుగుణంగా మూలవేతనములో డి.ఎను కలపాలని, అవసరాల ప్రాతిపదికపై కనీస వేతనం ఇవ్వాలనే, ప్రతిపాదనను తిరస్కరించడమే కాకుండా, కనీసం మధ్యవర్తి తీర్పుకు నివేదించడానికి కూడా అంగీకరించని ఫలితంగా, మొత్తం ప్రభుత్వ రంగ కార్మికులు 1968, సెప్టెంబర్ 19న ఒక రోజు నిరవధిక సమ్మె చేయవలసి వచ్చింది. ఆ సమ్మెలో 9 మంది కామ్రేడ్స్ తన ప్రాణాలను సైతం త్యాగం చేశారు. ఆ రోజునే మనం అమరవీరుల దినోత్సవంగా జరుపుకుంటున్నాం. చరిత్రను మరిచితే తల్లిని మరిచినట్లే అవుతుంది. ఇంకా అంతకు ముందు కూడా అనేక పోరాటాల చేసారు. రెండవ వేతన సంఘం, వీలైనంత కాలయాపన చేసి, సమర్పించిన నివేదిక కార్మికులకు తీరని ఆశాభంగాన్ని, అసంతృప్తిని కలిగించడంవలన ప్రధాన మంత్రితో కార్మిక నాయకులు చర్చించడానికి చేసిన ప్రయత్నాలు వమ్ముకావడంతో 1960 జులై 11 నుండి అన్ని రంగాల కేంద్ర ప్రభుత్వోద్యోగులు సమ్మె చేసారు. ఆ సమ్మెలో 5గురు కామ్రేడ్స్ అమరులైనారు.

తరువాత 1974 మే 8న సమ్మె చాలా మందికి గుర్తుండి వుంటుంది. ఆ నాటి డిమాండ్ అయిన అవసరాల ప్రాతిపదికపై కనీస వేతన డిమాండును ప్రక్కన పెట్టి, ప్రభుత్వ రంగ పరిశ్రమల కార్మికుల వేతనంతో సమాన వేతనం ఇవ్వాలని ఇంకా 5 డిమాండ్లతో ఎన్.సి.సి.ఆర్.ఎస్. ఆధ్వర్యాన జరిగిన సమ్మెలో 4గురు కామ్రేడ్స్ అమరులైనారు. 1960 సమ్మెలో అమరులైనవారు 1. కామ్రేడ్ రంజిత్ దాహెూద్, 2. కామ్రేడ్ సుఖరామ్, 3. కామ్రేడ్ గిరిధర్, 4. కామ్రేడ్ కిల్వాశంకర్ 5. కామ్రేడ్ కడేరావ్. 1968 సెప్టెంబర్ 19 సమ్మెలో అమరులైనవారు 1. కామ్రేడ్ పరేష్ సన్యాల్, 2. కామ్రేడ్ రామ్ ఆచార్జి, 3. కామ్రేడ్ కిషన్ గోపాల్, 4. కామ్రేడ్ లక్ష్మన్‌షా, 5. కామ్రేడ్ రాజబహుదూర్, 6.కామ్రేడ్ కుమార్ దేబ్‌రాజ్, 7. కామ్రేడ్ కులదీప్‌సింగ్, 8. చిరంజీవి గామా (రైల్వే కార్మికుని కుమారుడు) 9. కామ్రేడ్ అర్జున్ సింగ్, న్యూఢిల్లీ సి.పి.డబ్ల్యూల డి. 1974 మే 8 సమ్మెలో అమరులైనవారు కామ్రేడ్స్ 1. వి. ఆర్. మాల్గి, 2.పాల్ ద్వివేది కాన్పూర్, 3.భావరియా వెస్టన్ రైల్వే, 4. రామస్వామి, సిరొలి, నార్తన్ రైల్వే.

ఈ అమరవీరుల దినోత్సవం నాడు, మనం చరిత్రను మరచిపోకుండా, మనం ఈ నాడు ఈ వేతనాలు పొందటానికి కారణమయిన పోరాటాలను గుర్తుచేసుకుంటూ, కార్మికవర్గం చైతన్యంతో ముందుకు నడవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ అమరవీరుల దినోత్సవం నాడు, వారి స్ఫూర్తిని తీసుకొని ఈనాడు రైల్వే కార్మికులు రైల్వేను, దేశాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆనాటి కార్మిక సమస్యలు ఈనాడు ఉ ండవు. కార్మికుల సంఖ్యను కుదించకుండా రైల్వేలను, ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ జరగకుండా కాపాడు కోవాల్సిన బాధ్యత కార్మిక సంస్థలపైన ఉంది. అమర వీరులు ఆశించింది, అవినీతి, బానిసత్వం లేని పరిస్థితి. సమత, మమత, ప్రగతిలతో కూడిన సమాజం. అదే మనం ఇచ్చే అమరవీరులకు నివాళి.

# అప్రజాస్వామిక పార్టీలకు, శక్తులకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 72 సం॥లు దాటింది. స్వాతంత్ర్య ఉద్యమంలో అనేక మంది ప్రాణ త్యాగాలు చేశారు. జైలు జీవితం గడిపారు. భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్ వంటి మహా వీరులు 1931 మార్చి 23న విప్లవం వర్ధిల్లాలి, సామ్రాజ్యవాదం నశించాలి అంటూ ఉరి కంబాన్ని ముదుపెట్టుకుని తమ ప్రాణాలు దేశం కోసం, అంటే మనకోసం త్యాగం చేశారు. 1947 అగస్టు 15న బ్రిటిష్ వారి నుండి స్వాతంత్ర్యం పొందడం జరిగింది. 1950 నుండి ప్రతిసంవత్సరం జనవరి 26న రిపబ్లిక్ దినోత్సవం జరుపుకుంటున్నాం. మొదట్లో కాంగ్రెస్ పార్టీ, కమ్యూనిస్టు పార్టి, సోషలిస్టు పార్టి, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా మొదలైన పార్టీలు తమ విధానాలలో, సిద్ధాంతాలలో తేడాలున్నా దేశ ప్రగతి కోసం అవినీతి లేకుండా కృషి చేశారు. తరువాత కాలంలో రాజకీయ పార్టీలే అవినీతిపరులకు దుర్మార్గులకు, రౌడీలకు అవకాశమిస్తూ వత్తాసు పలుకుతుండటం వలన దేశం అధోగతి పాలౌతున్నది. స్కాముల రాజ్యం ఏర్పడి రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుంది. రాజకీయాలంటే డబ్బులు, బహుమతులు, మద్యం పంచడం చేస్తూ రాజకీయాలను దిగజార్చారు. అవే రాజకీయాలంటున్నారు. ఆ విధంగా చేస్తూ, శ్రమజీవులను అవమానిస్తున్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేస్తున్నారు. డబ్బు, మద్యం, బహుమతులు పంచేవారు, ప్రోత్సహించేవారు ఎన్నికల నిబంధనావళి ప్రకారం, రాజ్యాంగం ప్రకారం నేరస్తులు. వారిని కఠినంగా శిక్షించాలి. ప్రజాస్వామ్యాన్ని దేశాన్ని కాపాడాలి. అందుకొరకు దేశభక్తులు, ప్రజాతంత్రవాదులు, శ్రామిక వర్గం కృషి చేయాలి.

డా॥బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశించింది, రాజ్యాంగ రచన చేసింది, అనేక మంది దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగాలు చేసింది ఇందుకోసమేనా అనే ప్రశ్నలు వస్తున్నాయి. మాజీ ఎన్నికల కమీషనర్ జె.యం. లింగ్డో రాజకీయ నాయకులే దేశానికి పట్టిన క్యాన్సర్లని ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. ఇంకా మాజీ సుప్రీంకోర్టు జడ్జి కట్జు రాజకీయ నాయకులు గుండాలని, అవినీతిపరులని మరి ఇంకా పరిష్కార మార్గం విప్లవమే కన్పిస్తుందని అన్నారు. సమాజం, పార్లమెంటు వ్యవస్థ గుండా రాజకీయాలకు బలైపోయాయని స్వయాన మాజీ రాష్ట్రపతి కె.ఆర్.నారాయణ్ విచారం వెలిబుచ్చారు. ఎన్నికల నిర్వహణకు లక్షలమంది పోలీసులు పారా మిలటరీ సిబ్బంది అవసరమా? ప్రజల పన్నుల ద్వారా వచ్చిన సొమ్మును ఇలాంటి రాజకీయ నాయకులను ఎన్నుకోవడానికి ప్రజాధనం వృధా చేయాలా? వీటికి వ్యతిరేకంగా దేశభక్తులు, ప్రజాతంత్రవాదులు, శ్రామిక వర్గం కృషి చేయాలి.

ఇలాంటి దుర్మార్గమైన రాజకీయ పరిస్థితుల్లో శ్రమజీవులు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ శ్రమ జీవులను కాంట్రాక్టర్లకు, దోపిడీ శక్తులకు బలిచేస్తున్నారు. రాజ్యాంగంలోని ప్రజాస్వామిక హక్కులు, ఆదేశిక సూత్రాలను, కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ బ్రతకడం అంటే బానిసత్వమే అనే స్థితికి తీసుకొచ్చారు. శ్రమజీవులకు గౌరవజీవితం అంటే తెలియని స్థితికి తీసుకొచ్చారు. శ్రామికవర్గం గౌరవ జీవితం కోసం ఉద్యమిస్తూనే తమకు రాజ్యాధికారం రావటం వల్లనే సమస్యల పరిష్కారం జరుగుతుందని తెలుసుకోవాలి. అందుకోసం శ్రామికవర్గం కృషి చేయాలి. స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాలి. రాజ్యాంగం అమలు కొరకు కృషి చేయాలి.

# ప్రశ్ననే చంపుతున్నప్పుడు మానవ హక్కులు ఎక్కడ?

దోపిడి కాంక్ష, జాత్యహంకారాలతో, ఆక్రమణలకు, దురాక్రమణలకు సాగిన భయంకరమైన రెండు ప్రపంచ యుద్ధాలను చవిచూసిన ప్రజల మధ్య సోదరత్వాన్ని, స్నేహ, సుహృద్భావాలను కాంక్షిస్తూ ఐక్యరాజ్య సమితి 1948 డిసెంబర్ 10 మానవ హక్కుల తీర్మానాన్ని చేసింది. ఆనాటి నుండి డిసెంబరు 10న మానవ హక్కుల దినంగా ప్రజాతంత్రవాదులు, మానవతావాదులు పాటిస్తున్నారు.

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 217 ఎ మానవ హక్కుల తీర్మానానికి 48 దేశాలు అనుకూలంగా ఓటు వేశాయి. వ్యతిరేకంగా ఎవరూ ఓటు వేయలేదు. ఈ తీర్మానంలో మొత్తం 30 అంశాలున్నాయి. అన్ని ముఖ్యమైన అంశాలే. వాటిలో మానవ హక్కులకు, స్వేచ్ఛకు ఏ రకమైన జాతి, వర్ణ, లింగ, భాష, మత, రాజకీయ ఏ ఇతర భేధాలు లేకుండా ఏ దేశానికైనా, ఏ ప్రాంతానికైనా ఎటువంటి ప్రభుత్వం కింద ఉన్నా మానవ హక్కులుంటాయి. ప్రతి వ్యక్తికి జీవించడానికి, స్వేచ్ఛకు, ఆత్మరక్షణకు హక్కు ఉన్నది. ఎవరూ బానిస కాదు. బానిస భావం, బానిసత్వం ఎటువంటి రూపంలో ఉన్నా నిషేధించాలి. చిత్రహింసలకు, అమానుషమైన, అవమానకరమైన, క్రూరమైన శిక్షలకు గాని, ప్రవర్తనకు గాని ఎవరినీ గురిచేయరాదు. ప్రతి వ్యక్తి చట్టం ముందు మనిషిగా గుర్తించబడాలి. చట్టం ముందు ఎటువంటి విచక్షణ లేకుండా ప్రతి వ్యక్తి చట్టంచే రక్షించబడాలి. కారణం చెప్పకుండా ఎవరినీ అరెస్ట్ చేయకూడదు. అభిప్రాయం వెల్లడిచేసే హక్కు ప్రతి ఒక్కరికి ఉన్నది. ప్రతి వారికి విద్యాభ్యాసం చేసే హక్కు ఉన్నది. పిన్న వయస్సులో ఉచిత విద్యనందించాలి. ప్రాథమిక విద్య నిర్బంధంగానే నేర్పించాలి.

అన్ని దేశాలకు, అన్ని జాతులకు వర్గ, వర్ణ, లింగ, జాతి భేధాలకతీతంగా సకల స్వేచ్ఛలను ప్రసాదిస్తూ కార్మికులు, కర్షకులు, వృద్ధులు, పిల్లలు, స్త్రీలు, రంగులు, జాతులు ఎలాంటి భయ, సందేహాలకు లోనుకాకుండా జీవితాన్ని వికసింప చేసుకోవాలన్న ఆకాంక్షలకు ప్రతిరూపమే ఈ ఐక్యరాజ్య సమితి మానవహక్కు తీర్మానము.

ఒక మనిషి మరొక మనిషిని దోచుకోవడం లేని సమాజం, సమత, మమత, ప్రగతులతో కూడిన సమాజం ఏర్పడగలిగినపుడే మానవ హక్కులు పరిరక్షింపబడతాయి. బానిసత్వానికి తావులేకుండా సాధ్యపడుతుంది. ఎవరు ఎవరికంటే అధికం కాదు తక్కువ కాదు అనే భావన ఏర్పడుతుంది. అలాంటి సమాజం కోసం ప్రతి దేశంలో నిరంతర పోరాటాలు జరుగుతున్నాయి. ఇది అనివార్యం అంతరాలుండే కొలది ఘర్షణలు అనివార్యం. ఈ నాటికీ సంపూర్ణ అక్షరాస్యత సాధించలేకపోయాం. వైద్యం ప్రజలకు అందుబాటులో లేదు. విద్య, వైద్యం వ్యాపారాలు అయిపోయాయి. మానవ హక్కులను హరించివేస్తున్న ప్రపంచీకరణ, పెట్టుబడిదారీ విధానం, భూస్వామ్య విధానము, జాత్యహంకారం, మతోన్మాదం, ఆధిపత్యకులతత్వం, పురుషాధిపత్యం, ఇంకా అనేక రకాల ఆధిపత్య ధోరణులకు వ్యతిరేకంగా ప్రజలు నిరంతరం ప్రశ్నిస్తున్నారు. పోరాడుతున్నారు.

# ఎన్నికల కమీషన్ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి

మనది ప్రజాస్వామ్య దేశమని ప్రకటించుకున్నాం. ఇంకా రాజ్యాంగ పీఠికలో సార్వభౌమ, సమ సమాజ లౌకిక ప్రజాస్వామ్య రిపబ్లిక్ అని ప్రకటించుకున్నాం. అందరికి ఓటు హక్కు రాజ్యాంగ నిర్మాతలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వాలు ఎన్నికల ప్రక్రియ ద్వారా ఏర్పడుతున్నాయి. కానీ మన రాజకీయ పార్టీలు ఎన్నికలను, ఎన్నికల సంఘాన్ని, రాజ్యాంగాన్ని గౌరవిస్తున్నాయా అనే ప్రశ్న దేశ భక్తులకు ప్రజాతంత్ర వాదులకు వస్తోంది.

ఎన్నికల సంఘం, పోలీసులు, ఎన్నికల్లో చేయవలసిన పని ఉన్నది. కాని, మరి రాజకీయ పార్టీలు ఏమి చేస్తున్నాయా. డబ్బు, బహుమతులు, మందు పంచుతూ, గుండాగిరి చేస్తూ ప్రజాసామ్య ప్రక్రియను అపహాస్యం చేస్తున్నాయి. చివరికి రాజకీయాలంటే ఇవే అని అనుకునే స్థాయికి తీసుకు వచ్చాయి. ప్రజలను విజ్ఞానవంతులుగా చేయకుండా ఈ పనులు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాయి.

నేషనల్ ఎలక్షన్ వాచ్ అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫామ్స్ అనే స్వచ్ఛంద సంస్థల అధ్యయనం మేరకు 30% ఎంపి. ఎం.ఎల్.ఎ లపై క్రిమినల్ కేసులున్నాయని తెలుస్తుంది. ఇలాంటి రాజకీయ నాయకుల కోసమేనా భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్ ఉరికంబానికి ఎక్కింది. ఇంకా ఎంతో మంది ప్రాణ త్యాగం చేసింది, జైలుకెళ్ళింది, స్వాతంత్ర్యం తెచ్చింది వీరి కోసమేనా. బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రాసింది వీరికోసమేనా? అని తలచుకుంటే విచారం వస్తుంది.

భారత రాజ్యాంగం రాసేటప్పుడు బాబా సాహెబ్ అంబేద్కర్, మన రాజ్యాంగ నిర్మాతలు, రాజకీయ ప్రముఖులు నెహ్రూ, సర్దార్ వల్లభాయిపటేల్, రాజగోపాలాచారి, రామ మనోహర్ లోహియా మొదలయిన వారు రాజకీయ నాయకులు డబ్బు, మందు, బహుమతులు పంచుతారని ఊహించలేదు. ముందు తరం వాళ్ళు తమకన్నా ప్రజాస్వామ్యం కోసం సోషలిజం కోసం, లౌకికతత్వం కోసం, సార్వభౌమత్వం కోసం పనిచేస్తారని ఆశించారు. కాని వారి ఆశలు ఆశయాలను తుంగలో తొక్కి, ఓట్ల కోసం ఫోటోలకు దండలు వేయడం చేస్తూ ప్రజాస్వామ్యాన్ని మంటగలుపుతున్నారు. చట్ట సభల్లో బి.సి.లకు, మహిళలకు సరియైన ప్రాతినిథ్యం లేకుండా పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని అర్థం లేకుండా చేస్తున్నారు.

ఈనాడు మార్పు కోసం ఒక చట్టం తీసుకు రావాలి. ఎన్నికల ప్రక్రియలో రాజకీయ పార్టీలు ముఖ్యపాత్ర వహిస్తాయి. కావున వాళ్ళే బాధ్యత తీసుకోవాలి. అదే సరిఅయినది. రాజకీయ పార్టీల అధ్యక్షులను ప్రధాన కార్యదర్శులను బాధ్యులుగా చేయాలి. ఎన్నికల్లో నిలబడే అభ్యర్థులు తాము ఎన్నికల్లో డబ్బు, మద్యం, బహుమతులు పంచమని ఎన్నికల్లో ప్రలోభాలకు ఎవరయినా తమ కార్యకర్తలు గురిచేస్తే తనను అరెస్టు చేయవచ్చునని ఎన్నికల్లో నిలబడనియ్యకుండా ఆర్డర్లు ఇవ్వవచ్చునని వ్యక్తిగత డిక్లరేషన్ తీసుకోవాలి. అంతే కాకుండా బి.ఫాం ఇచ్చే పార్టి అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు కూడా తమ పార్టీ అభ్యర్థి మరియు ఎవరైనా పార్టి కార్యకర్తలు చట్ట వ్యతిరేక రాజ్యాంగ వ్యతిరేక చర్యలు చేయరని అలా వారు చేస్తే తమను జైలులో పెట్టవచ్చునని పార్టి రిజిస్ట్రేషన్ రద్దు చేయవచ్చునని డిక్లరేషన్ తీసుకోవాలి. దీని కొరకు కొంతమంది మేధావులు ఎలక్షన్ కమీషన్‌కు, గౌరవ సుప్రీంకోర్టుకు కూడా విజ్ఞప్తి చేయడం జరిగింది. ఇంకా చేయాల్సింది చాలా వుంది. అవసరమైతే ఒక చట్టం, రాజ్యాంగ సవరణ తీసుకు రావాలి. ఆ విధంగా చేయుటవలన మన దేశంలో కొంతవరకైనా ప్రజాస్వామ్యం నిలబడుతుంది.

# ప్రపంచ శ్రామికుల ఆశాజ్యోతి ఫిడెల్ క్యాస్ట్రో

ప్రపంచ పీడిత ప్రజలకు సమసమాజ వెలుగును చూపించి క్యూబాలో ఒక నూతన మానవుడి ఆవిష్కరణకు కృషి సల్పిన శ్రామికుల నేత ఫిడేల్ క్యాస్ట్రో 2016 నవంబర్ 25న చనిపోయారు. వారి మృతికి ప్రపంచ శ్రామిక వర్గం, సమసమాజాన్ని కాంక్షించే ప్రతి ఒక్కరు కన్నీరు కార్చారు. ప్రపంచ విప్లవానికి ప్రతీకయైన చెగువీరాకు ఆప్తమిత్రుడిగా కలిసి క్యూబాలో ఉద్యమాన్ని విజయవంతం చేశారు. 1959 నుండి క్యూబాను అమెరికా ఎన్ని కష్టాలు పెట్టినా మొక్కవోని దీక్షతో అభివృద్ధిపై నడిపి సమసమాజాన్ని నెలకొల్పి ప్రపంచ శ్రామిక వర్గానికి ప్రజలకు చూపించాడు. అమెరికా సామ్రాజ్యవాద దోపిడీని చుట్టివేతను ధిక్కరించి సమూల భూ సంస్కరణలు, భూములతో సహా విదేశీ పెట్టుబడుల జాతీయకరణ, విద్య, వైద్య సౌకర్యాలతో కూడిన నూతన సమాజ నిర్మాణాన్ని సాకారం చేయడంలో క్యూబా ప్రజలను ముందుకు నడిపించటానికి నాయకత్వం వహించాడు. క్యూబా ప్రజలు సాధించిన విజయాలలో ఆదర్శవైద్యం, విద్య నమూనాలుగా నిలుస్తాయి. అమెరికా ప్రపంచానికి ఆయుధాలను అందిస్తే క్యూబా డాక్టర్లను అందించి అంతర్జాతీయ సౌభ్రాతృత్వాన్ని చాటారు.

విప్లవం అందించిన గొప్ప ప్రయోజనాలలో ఒకటి ఏమిటంటే మా వేశ్యలు ఆ పని మాని పట్టభద్రులయ్యారని బహిరంగంగా ప్రకటించిన సమసమాజ నిర్మాత. ఆ విధంగా క్యూబాలో ప్రజలను ఒక నూతన మానవులుగా మార్చిన గొప్ప నాయకుడు ఫిడేల్ క్యాస్ట్రో. నాయకత్వం అంటే అది అని చూపిన మహా మనిషి. పెట్టుబడిదారి దేశాలలో ఎవరైనా అలా ప్రకటించగలరా అని ఒకసారి మీరు ప్రశ్నించుకోండి. సమాధానం దొరకదు ఎవరికి. అదే సమసమాజ నిర్మాణము అంటే.

అమెరికా చేసిన 638 హత్యాప్రయత్నాల నుంచి క్యూబా ప్రజలు ఆయన్ని కాపాడుకుంటే, కష్టమొచ్చిన ప్రతిసారి క్యూబా ప్రజలను ప్రపంచ శ్రామికవర్గం కాపాడుకున్నది. "నా ఒక్కడి వల్ల దేశం మారిపోతుందా' అనుకునే ఏ ఒక్కరివల్లా దేశానికి ప్రయోజనం లేదు. అని ప్రకటించి ప్రతి ఒక్కరు దేశానికి కావాలి అనే ఆత్మవిశ్వాసాన్ని రగిలించిన విప్లవయోధుడు ఫిడేల్ క్యాస్ట్రో. ఆయన చనిపోయినపుడు ప్రపంచ శ్రామికవర్గం క్యూబా ప్రజలతో పాటు తమ నాయకుడు చనిపోయాడని కన్నీరు కార్చారు. తన చివరి రోజుల్లో వెనుజులా లో విద్యార్థులను ఉద్దేశిస్తూ "ఈ రోజు విముక్తి చెందాల్సినవారు ఒక దేశం వారో ఒక ప్రాంతం వారో కాదు, ప్రపంచ మానవాళి అంతా ఒక బలమైన శక్తి ఆధిపత్యం క్రింద ఉంది. ఈ రోజు ప్రపంచం మొత్తం మానవాళి విముక్తి చెందాల్సి వుంది" అని స్పష్టం చేసిన మహానేత. ఆ స్ఫూర్తిని నింపుకొని వారి ఆశయం కోసం పనిచేయటమే క్యాస్ట్రోకు మనమిచ్చే నివాళి.

కన్నీటి చుక్కలకు కర్తవ్యబోధ చేసిన వాడు. కన్నీళ్ళు కార్చకండి, సాయుధులు కండి, సమసమాజ నిర్మాతలు కండి అని పిలుపిచ్చిన క్యాస్ట్రోకు విప్లవ జోహార్లు.

# ప్రముఖ ప్రజాతంత్రవాది బొజ్జాతారకం

ప్రముఖ ప్రజాతంత్రవాది బొజ్జాతారకం(78 సం.లు) 16.09.2016న హైదరాబాదులో మృతిచెందారు. వారి మృతికి రైల్‌శక్తి తీవ్ర విచారం వ్యక్తంచేస్తూ వారికి జోహార్లు అర్పిస్తోంది.

వారు పౌరహక్కుల ఉద్యమంలో క్రియాశీల పాత్రను నిర్వహించారు. వారు రచించిన పోలీసులు అరెస్టు చేస్తే పుస్తకం పౌరహక్కుల ఉద్యమాలకు ప్రజాతంత్రవాదులకు ఎంతగానో ఉపయోగపడింది. రాజ్యహింసకు వ్యతిరేకంగా న్యాయస్థానాలను వేదికగా పోరాటం చేశారు. కాకినాడ సెజ్ బాధితుల పక్షాన నిలచారు. రైల్వే కార్మికులు, మొత్తం కార్మికవర్గం పక్షాన ఎప్పుడూ స్నేహపూర్వకంగా ఉన్నారు. కోస్తా కారిడార్ కు వ్యతిరేకంగా బలవంతపు భూసేకరణవను వ్యతిరేకిస్తూ విస్తృత ఐక్య కార్యాచరణను కొనసాగించారు.

కార్మికుల కోసం అణగారిన వర్గాల కోసం, దళిత, గిరిజన, అణచివేతకు గురైన నిస్సహాయపు ప్రజల ఆశా జ్యోతిగా కొండంత అండగా నిలచి వారి హక్కుల కొరకు నిరంతరం పోరాడిన ధీశాలి. వారి మరణం సామాజిక ఉద్యమాలకు తీరని లోటు. సమాజంలో తాడిత, పీడిత ప్రజల బతుకుల గురించి రచనలు సల్పిన కవి. చట్టపరంగా ఉన్న హక్కులు కూడా నిరాకరించబడినపుడు, నిస్సహాయులకు తానున్నానని న్యాయం అందించటంలో అగ్రభాగాన నిలచారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో వచ్చిన అనేక ఆటుపోట్లను ప్రభుత్వ నిర్బంధ కాండలను ఎమర్జెన్సి లాంటి చర్యలను వ్యతిరేకించి చట్టపరంగా కోర్టులలో ప్రశ్నించి విజయం సాధించుటకు కృషి చేసారు. పౌరహక్కుల సంఘాలు చేయు ఉద్యమాలకు బాసటగా నిలవడంతో పాటు అంబేడ్కర్ సిద్ధాంత భావజాలాన్ని కూడ అంతే స్థాయిలో అట్టడుగు వర్గాలకు చేరువ చేయుటలో తన వంతు పాత్రను నిర్వర్తించారు. సామాజిక మార్పు కోసం 'నలుపు' పత్రికకు సంపాదకత్వ వహించి నిర్వహించారు.

మార్క్సిజం, అంబేట్కరిజం బోధించేది, నినదించేది, పీడిత, తాడిత, అణగారిన వర్గాల ప్రజల హక్కుల కోసం ఆత్మ గౌరవం కోసం జీవన ప్రమాణాల మెరుగుదల కోసం అని నమ్మి కృషిచేసిన మహామనిషి బొజ్జా తారకం. కారంచేడు, చుండూరు, లక్ష్మీపేట ఊచకోతలకు సంబంధించిన కేసులన్నీ ఆయనే వాదించారు. 1985 కారంచేడు దళితుల హత్యాకాండ జరిగినపుడు ఆయన ప్రభుత్వ న్యాయవాదిగా ఉండేవారు. ఆ దారుణ ఘటనకు నిరసనగా రాజీనామా చేసి ఉద్యమానికి నాయకత్వం వహించారు. ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ ఏర్పాటు చేసి ఉద్యమాన్ని నిర్వహించారు. వారు ప్రభుత్వ న్యాయవాదిగా కొనసాగి ఉంటే హైకోర్టులో న్యాయమూర్తిగా నియమితులయి ఉండేవారని చాలామంది అభిప్రాయం. అలా కొనసాగివుంటే సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదవీ విరమణ చేసి ఉండేవారని చాలామంది అభిప్రాయం. వారు ప్రముఖ న్యాయవాదిగా, హక్కుల నేతగా, బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతిగా ప్రజల మదిలో ఎప్పుడూ నిలిచి వుంటారు.

# అమలుకు నోచుకోని భారత రాజ్యాంగం

రాజ్యాంగ సభను ఉద్దేశించి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ తన ప్రసంగంలో "మన రాజ్యాంగం యొక్క లక్ష్యం ఈ దేశంలోని ఆకలితో అలమటిస్తున్న ప్రజలకు ఆహారాన్ని ఇవ్వడం, తగినన్ని గుడ్డలు లేనివారికి గుడ్డలు ఇవ్వడం, ప్రతి పౌరుడు అన్ని విధాల అభివృద్ధి చెందే అవకాశాలు కల్పించడమని" పేర్కొన్నారు. ఆ ఉన్నత లక్ష్యం ఇంకా నెరవేరలేదు.

భారత రాజ్యాంగానికి సమసమాజ స్ఫూర్తి ఉన్నది. డా॥ బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ రచనకు కృషి ఆ స్ఫూర్తి తోనే జరిగింది. అందుకే 46వ అధికరణలో స్పష్టంగా బలహీన వర్గాల ప్రజలకు విద్యా అవకాశాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆ విధంగా దోపిడీకి గురి కాకుండా వారిని కాపాడాలని వారికి సామాజిక అన్యాయం జరగకుండా చూడాలని పేర్కొన్నారు. 1950 జనవరి నుండి మన భారత రాజ్యాంగం అమలులో ఉంది. మన రాజ్యాంగం ప్రపంచంలో అత్యున్నత రాజ్యాంగం. ఒక నూతన మనిషిని సృష్టించే రాజ్యాంగం. కాని అది దుర్మార్గుల చేతుల్లోపడి అమలు కాకుండా పోతుంది. మొదట్లో ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ అమలుకు ప్రయత్నించాయి. ఆ విధంగా దేశంలో ప్రజలు బలహీన వర్గాలు కొంత అభివృద్ధికి నోచుకున్నారు. తరువాత ప్రభుత్వాలు రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ తమ స్వార్థం కోసం అధికారంలోకి వచ్చి రాజ్యాంగ రచన చేసినవారి ఆశయాలను, లక్ష్యాలను తుంగలో తొక్కి దేశాన్ని అధోగతిపాలు చేస్తూ తమ ఆస్తులను ఆధిపత్యాన్ని పెంచుకుంటూ పోతున్నారు. అందుకనే మాజీ ప్రధాని ఎన్నికల అధికారి జె.ఎం. లింగ్డోగారు దేశంలోని రాజకీయ నాయకులు దేశానికి పట్టిన క్యాన్సర్లన్నారు.

రాజ్యాంగాన్ని అమలు పరచాలి. రాజ్యాంగ లక్ష్యాలు సాధించాలు. ఇంతవరకు సంపూర్ణ అక్షరాస్యత సాధించలేదు. ప్రజలకు సరియైన వైద్యం అందించడం లేదు. లక్షలాదిమంది యువకులు పనిలేక భార్యాపిల్లల్ని విడిచి ఏళ్ళతరబడి గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్నారు. ఇంకో పక్క దాదాపుగా 75 లక్షల కోట్ల నల్లధనం విదేశీ బ్యాంకుల్లో మూలుగుతుంది. రాజ్యాంగాన్ని ప్రభుత్వాలు చిత్తశుద్ధితో అమలు చేస్తే మన దేశానికి ఇలాంటి పరిస్థితి ఏర్పడుతుందా?

అంబేద్కర్ రాజ్యాంగ రచనా సంఘ అధ్యక్షుడిగా చేసిన కృషి అంతా నిర్వీర్యమై పోతుంది. వారికి 1789 ఫ్రెంచి ప్రకటన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అంటే ఎంతో ఇష్టం. ఆ స్ఫూర్తే మన రాజ్యాంగంలో కనిపిస్తుంది. రాజ్యాంగ పీఠిక కూడా మన పాలకులు చదివి ఉండరనిపిస్తుంది. పీఠికలో స్పష్టంగా సారభౌమత్వము, సమసమాజము, ప్రజాస్వామ్యము, లౌకికతత్వము పేర్కొనబడినవి. పరిశీలిస్తే మనం ఈ నాటికి ఆ లక్ష్యాలను చేరలేదు. పాలకులు ప్రజల్లో ఆ భావన కూడా రాకుండా చేస్తున్నారు. వాటికి వ్యతిరేకంగా దేశాన్ని నడిపిస్తున్నారు.

ఇలాంటి పరిస్థితుల్లో శ్రామికవర్గం, మేధావులు, ప్రజాతంత్రవాదులు, దేశభక్తులు, ఉద్యమకారులు, రాజ్యాంగాన్ని అమలు చేయుటకు కృషి చేయాలి. అధికారాన్ని కూడా చేపట్టి భారత రాజ్యాంగాన్ని అమలు చేయుటకు ముందుకు రావాలి. ఒక నూతన మనిషిని సృష్టించాలి.

# CINEMAS- PRESENT AND PREVIOUS

| Cinemas | Present | Previous |
|---|---|---|
| C | Improve Criminality | Improve Culture |
| I | improve Irresponsibility | Improve Ideals |
| N | Improve Notorious | Improve Nobility |
| E | Improve Enemies | Improve Energies |
| M | Improve Madness | Improve Morality |
| A | Improve Anger | Improve Aims |
| S | Improve Scandals | Improve Service |

గోడమీద ప్రపంచపటం

చూసినప్పుడల్లా

నాకు శ్రమజీవుల కన్నీళ్ళే

మహాసముద్రాలుగా కనిపిస్తాయి

- కాము